**మూలము : ఎడ్గర్‌కేసీ**

# కర్మసిద్ధాంతము

వివరణ : డా॥ మారెళ్ళ. శ్రీశ్రీరామకృష్ణసమర్థసద్గురుదేవులు

ఎమ్మెస్సి., పిహెచ్.డి.

# కర్మసిద్ధాంతము - వివరణ

డా॥ మారెళ్ళ, శ్రీశ్రీరామకృష్ణసమర్థసద్గురుదేవులు ఎమ్మెస్సి, పిహెచ్.డి.

ప్రథమ ముద్రణ ః సర్వజిత్‌నామ సంవత్సర జేష్ఠపూర్ణిమ(గురుపూర్ణిమ) కానుకగా

మూల్యం ః రూపాయిలు

ప్రతులకు ః అపూర్వా పబ్లికేషన్స్, ఒంగోలు
గాయత్రిహిమగిరిపీఠము, ఒంగోలు

డి.టి.పి. మఱియు ఎడిటింగ్ ః శ్రీమతి లక్కరాజు. లక్ష్మీగోపాల్
(గాయత్రి హిమగిరి పీఠము)
ఫోన్ నం. 9908251841
శ్రీమతి లక్కరాజు. రాజ్యలక్ష్మి
ఫోన్ నం. 08592/284580

# పరిచయము

ఆధ్యాత్మికజగత్తులోకి ప్రవేశించిన ప్రతిమనిషి వశము చేసుకోవల్సినది మనోబుద్ధిచిత్తాహంకారములను. వాటిలో మనకు మనస్సు, బుద్ధి అంటే కొంత అవగాహన వున్నది. కనుక చిత్తము, అహంకారమునుగురించి కొంచెము తెలుసుకుందాము.

చిత్తము అంటే ఒక పనికి అలవాటుపడిపోవడము.

ఉదా॥ మీకు కార్ నడపము నేర్చుకోవాలనుంది. అయితే అనేక లాభనష్టాలను అంచనావేయడములో నేర్చుకుందామా, వద్దా అనే సంశయములో పడతారు. నేర్చుకోవాలనే కోరిక **'మనస్సు'**కు కలిగింది. నేర్చుకుని తీరుతాను అనే నిర్ణయము తీసుకుంటే అది **'బుద్ధి'**. సరే నేర్చుకోవాలనే నిర్ణయము తీసుకున్నారు. నేర్చుకుంటున్నారు. కాని నేర్చుకుంటున్నప్పుడుమాత్రము ప్రక్కవాడు మాట్లాడుతుంటే లేదా మిమ్మల్లి మాట్లాడిస్తే' ఏయ్! మాట్లాడకు, నువ్వు మాట్లాడితే నేరు కార్ తోలలేను' అని అంటారు. అయితే తోలడము వచ్చాక ప్రక్కవాడు మాట్లాడుతుంటే నువ్వుకూడ మాట్లాడతావు. ఒకవేళ ప్రక్కనున్న వ్యక్తి మాట్లాడకపోతే నువ్వే మాట్లాడిస్తావు. అంటే కార్ తోలడము బాగ వచ్చేసింది. అంటే కార్ తోలడము అనేది **'చిత్తము'**(హేబిట్)లోకి వెళ్లిపోయిందన్నమాట.

కానీ యిదంతా దేనితో నియంత్రింపబడుతోంది? మీ శ్వాసతో. శ్వాసే లేదనుకోండి? ఇవేమి జరుగవు. కనుక లోగోలో సూచించబడిన గుర్తులు మీరు ప్రతిరోజు ధ్యానము చేస్తే మీకు ప్రతిరోజు శక్తివస్తుంది అని సూచిస్తున్నాయి. ఆ శక్తి మీకు యెక్కడినుండి వస్తుంది అంటే వెన్నుముకనుండి. లోగోలో చూపించిన మురళి అనేది మీ వెన్నుముకను సూచిస్తుంది. మురళిలోని 7 రంధ్రములు శరీరంలోని యేడు చక్రములను సూచిస్తాము. అలాగే లోగోలో వుపయోగించిన రంగులను మీరు మీ జీవితములో వుపయోగించుకోగలిగితే మీ ధనము వృధా కాదు, పైగా మీరు ధనమును, శక్తిని పొందుతారు. అందులో నెమలిపింఛము రంగును వుపయోగించిన ఒక గదిలో కూర్చుంటే మీరు శక్తిని పొందుతారు. అథర్వవేదములో ఒక మంత్రమున్నది. ఆ మంత్రార్థము యేమిటంటే -

\ **'గుండెకి సంబంధించిన సమస్యలున్నవారు రామచిలుకకి రోజుకి ఒక పచ్చిమిరపకాయ పెడితే అది తగ్గుతుంది'**

అని. గుండెకు సంబంధించిన సమస్యలున్నవారు ఆ పనిచేయడములో కష్టమేముంది? కనుక దాన్ని పాటించండి. ఆమాత్రము మనకు మనము చేసుకోలేమా!!

మనము మామూలుగానే భాగవతము, రామాయణము, భారతము మొదలగునవి చదవాలంటే యెంతో కష్టముకదా!! అయితే వాటిలో అనేకానేక రహస్యములైన, నిత్యజీవితములో వుపయోగకరమైన విషయములను పొందుపరచారు. కనుక కష్టమైనా; వాటిని చదవండి. అనేకసార్లు చదవండి. చదివితేనేగా వాటిలో చెప్పబడిన విషయములు తెలిసేది. వాటిలో చెప్పబడినదంతాకూడ విజ్ఞానశాస్త్రపరముగా చెప్పారు. ముఖ్యంగ భాగవతము. భాగవతంలో ఒక

చక్కని విషయమును చెప్పారు. ఇక్కడ లోగోద్వారా సంకేతాత్మకంగ చెప్పబడిన విషయములన్నీ అందులో చెప్పబడ్డాయి. భాగవతములోని ఒక శ్లోకములో యేమి చెబుతాడంటే యే ఆహారము తినడమువలన మీకు జబ్బు వచ్చిందో, అదే ఆహారము మీకు మందుగా వుపయోగడుతుంది అని. ఒక శ్లోకములో అలా చెప్పబడివున్నది. హోమియోపతిగూడ లైక్ యెట్ర్యాక్స్ లైక్ అని హానిమన్‌గారు చెప్పారు. మన దగ్గఱ యింత జ్ఞానము వుంచుకుని కూడ మనము దాన్ని వుపయోగించుకోలేకపోతున్నాము. ఇది ప్రతి భారతీయుడు ఆవేదన చెందాల్సిన విషయము.

లోగోలో సూచించిన ఒక్కొక్క గీత ఒక్కొక్క గురువు మార్గమును సూచిస్తుంది. ఉదా॥ అరవిందో.

అరవిందో కారాగారములో కూర్చుని **'వాసుదేవ స్సర్వమితి స్సమహాత్మా సుదుర్లభః'** - అనే సాధన చేస్తున్నాడు. ఆయన యెందుకు అక్కడున్నాడంటే బ్రిటీష్ ప్రభుత్వముమీద బాంబుని ప్రయోగించాడనే ఆరోపణమీద కారాగారములో బంధించారు. అందుకు ప్రతిగా ఆయనకు వురిశిక్ష వేశారు. ఆ సమయములో ఆయన యీ సాధన చేసుకుంటున్నాడు. ఆ సాధనకూడ యిందులో వున్నది.

అలాగే లాహిరీమహాశయ చెప్పిన క్రియాయోగసాధనకూడ యిందులో వున్నది.

స్పర్శాన్కృత్వా బహిర్బాహ్యాంశ్చక్షుశ్చైవాన్తరే భ్రువోః ।
ప్రాణాపానౌ సమౌకృత్వా నాసాభ్యన్తరచారిణౌ ॥ (గీ అ॥3, శ్లో॥27)

**<u>తాత్పర్యము</u> ః అర్జునా! బాహ్యములయిన విషయభోగములపై మనసుంచక బయటకే నెట్టివేసి, కనుబొమ్మల మధ్య దృష్టిని నిలిపి, నాసిక యందు సంచరించు, ప్రాణాపాన వాయువులను సమముగావించాలి.**

అంటే గీతలో చెప్పబడిన ఒక్కొక్క వాక్యము ఒక్కొక్క సంస్థగా ఆవిర్భవించింది అని మీకు అర్థమైందిగా!! మఱి ఆ గీతను 'చదువవద్దు' అనే వారిని యేమనాలి? అందులో భారతీయులే ఆ మాట అంటే వారిని యేమనాలి? ముందు గీతలో చెప్పిన విషయములమీద నమ్మకము వుండాలి. నమ్మకమున్న తర్వాత అందులో యేమి వున్నదో తెలుసుకోవాలిగా! తర్వాత ఆచరించాలి. అందులో చెప్పిన ఫలితాలు రాకపోతే అప్పుడు, ఆతర్వాత విమర్శించాలి. సాధనలో వచ్చే అనేక స్థాయిలగూర్చి మామూలుగ విడిగా చెబితే కొన్ని విషయములు అర్థము కావు. అదే గీతను చదివితే సాధనలో వచ్చే అనేక స్థాయిలు, తలములగురించి స్పష్టముగ తెల్సిపోతుంది.

శ్రీరామశర్మఆచార్యగారి దగ్గఱకు వచ్చాక నా అనుమానాలన్నీ నివృత్తైపోయాయి. ఆయన యుగశిల్పులతో 'గాయత్రీ మఱియు యజ్ఞము యీ రెంటిని మనము ప్రపంచమునకు అందజేయగలిగితే క్రొత్త యుగము వచ్చేస్తుంది. కనుక గాయత్రీ మంత్రమును ముందు ప్రపంచానికి అందజేద్దాము' అన్నారు.

ఆ గాయత్రిమంత్రమును, యజ్ఞమును వుపయోగించడము మనము నేర్చుకోవాలి. ఉపయోగించుకోవడములోనే రహస్యమంతా దాగి వున్నది. ఆంగ్లం నేర్చుకోవాలంటే ఎ,బి,సి,డిలు రావాలి. అవి రాకుండా మీకు ఆంగ్లం రాదు. అలాగే గాయత్రీమంత్రమును వుచ్చరించడము వస్తే తర్వాత దాన్ని వుపయోగించుకోవడము అదే వస్తుంది. ఆంగ్లము చదవడము వస్తే భూత, భవిష్య, వర్తమానములలో యే పుస్తకము అచ్చయినా మీరు దాన్ని చదవగలరు. అందులో వుండే అక్షరములు మాత్రము 26 యే వుంటాయితప్ప మారవు. అయినా మీరు అనేక పుస్తకములను చదువగలరు. అలాగే గాయత్రీ మంత్రములోకూడ(శరీరములోని అక్షరన్యాసము)24 అక్షరములే వుంటాయి. అయితే శరీరములో ఆ అక్షరములను న్యాసము చేసుకోవడము తెలియాలి. అదీ అందులోని మర్మము. అది తెలియకుండా వుత్తినే గాయత్రీ మంత్రమును వుచ్చరించినంతమాత్రమున అంతగా వుపయోగములేదు. కేవలము వుచ్చారణా ఫలితమునుమాత్రము పొందగలము. అయితే దీన్ని కొన్ని సంవత్సరాలపాటు సాధన చేస్తే విశ్వామిత్రుడు, వశిష్ఠుడు మొదలగువారి స్థాయికి యెదుగవచ్చు.

మీరు కేవలము గాయత్రీమంత్రమును రోజుకు కొంతసేపు వుచ్చరించి మాకేమి లాభము వచ్చిందండీ! అని అడుగుతారు. ఆంగ్లములోని అక్షరములు చదవడము నేర్చుకుంటే భూత, భవిష్య, వర్తమానములలోని అనేక పుస్తకములు చదవవచ్చని చెప్పారుకదా! మఱి యిక్కడ అలాంటి ఫలితాలు యెందుకు రావడం లేదండి అంటారు. కేవలము ఆంగ్లము చదవడము వస్తే చాలదు. ఆ ఫలానా పుస్తకములో చెప్పబడిన విషయము మీకు అవగాహనకు రావాలి. అలాగే గాయత్రీమంత్రమును కేవలము జపము చేస్తే సరిపోదు. దాని తర్వాత యేదో రహస్యము వున్నది. అది తెలియాలి. అలాగే యజ్ఞవిద్యలోని రహస్యములుకూడ అర్థము కావాలి. కేవలము కర్మకాండ చేస్తే లాభమేమున్నది? మనము గాయత్రీమంత్రము మఱియు యజ్ఞవిద్య రెండిటిని ప్రపంచమునకు అందజేయగలగాలి అని చెప్పారు గురుదేవులు.

**సహయజ్ఞాః ప్రజాః సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః ।**

**అనేక ప్రసవిష్యధ్వమేషవో స్త్విష్టకామధుక్ ॥ (గీ అ॥3, శ్లో॥10)**

***తాత్పర్యము :*** **ఈ కల్పారంభములో ప్రజాపతి బ్రహ్మ ప్రజలను యజ్ఞసహితముగ సృష్టించి వారలతో, ' మీరు యీ యజ్ఞముద్వారా పురోభివృద్ధిని పొందండి. ఇది మీరు కోరిన కోరికలు ప్రదానము చేయును' అని పలికెను.**

యజ్ఞవిజ్ఞానము తెల్సినవానికి కోరికలు తీరకపోవడ మనేది వుండదు. శ్రీకృష్ణుడు గీతలో ఆ ఆశ్వాసన యిస్తున్నాడు. మఱి మేముకూడ యజ్ఞములు చేస్తున్నాముకదండి, మఱి మాకు అంతలాగ ఫలితములు రావడము లేదండి అని అంటారు చాలామంది.

ఒక వైద్యు డున్నాడు. ఆయన స్టెతస్కోప్ పెట్టి రోగిని పరీక్షిస్తున్నాడు. అదే సమయంలో ఆయన కొడుకుకూడ అక్క డున్నాడు. ఆ పిల్లవాడుకూడ స్టెత్ పెట్టి రోగిని పరీక్షిస్తున్నాడు. తండ్రికొడుకులు చేసే కర్మ ఒక్కలాగే వున్నది. కానీ ఫలితంలో తేడా వున్నదని మీకు తెలుసుగా! అలాగే యజ్ఞవిద్యలో కర్మకాండని అందఱూ చేస్తున్నా, ఫలితాల్లో తేడా యీవిధంగా వస్తుంది.

The study of two of these afflictions now seem possible of eradication.

1. A sick man 2. An old man 3. A dead man

ఎడ్గర్‌కేసీ అనే ఆయన్ని కొంతమంది ఒక ప్రశ్నను అడిగారు.

*ప్రశ్న :* **ఏమండి! భగవంతుడున్నాడు. ఆయన అనుగ్రహము మనకు వున్నది అని చెబుతున్నారు. భగవంతుని అనుగ్రహము వున్నదని మాకు యెలా తెలుస్తుంది?**

***కేసీ జవాబు :*** **ఎక్కువ కాలము జీవించడమే దానికి నిదర్శనము. ఎంత యెక్కువ కాలము జీవిస్తే అంత భగవంతుని అనుగ్రహము వున్నట్లు!!**

రోగి, ముసలివాడు, మరణించినవాడు బుద్ధుడి మనస్సుని మార్చాయి. బుద్ధుడు మొదటిసారిగా ఒక రథంమీద కూర్చుని బయటి ప్రపంచంలోకి అడుగుపెడతాడు. ఆయనకు ఒకచోట ఒక రోగి కనపడతాడు. వెంటనే రథికుడిని అతనెవరు? అని అడుగుతాడు. రోగి అని జవాబు చెబుతాడు అతను. అయితే అందఱికి రోగము వస్తుందా? అని అడుగుతాడు బుద్ధుడు. కచ్చితముగా జీవితములో ఒక్కసారైనా రోగము వస్తుంది అని జవాబిచ్చాడు సారథి. తర్వాత ఒక ముసలివ్యక్తిని చూశాడు. అందఱికి ముసలితనము వస్తుందా? అని ప్రశ్నించాడు. వస్తుంది అని జవాబిస్తాడు రథము నడుపువాడు. తర్వాత మరణించిన ఒక వ్యక్తిని చూశాడు. అందఱికి మరణము వస్తుందా? అని తన రథికుడిని అడుగుతాడు. వస్తుంది అని జవాబిచ్చాడు అతను. వెంటనే ఒక నిర్ణయము తీసుకుని యిల్లు విడిచివెళ్లిపోయి అనేక కష్టముల కోర్చి రకరకాల సాధనలు చేస్తాడు. తపస్సు చేస్తాడు. ఆ తపస్సు ఫలితముగా ఆయన పొందిన జ్ఞానమును కొన్ని సూత్రముల ద్వారా ప్రపంచానికి అందజేశాడు. అందులో ముఖ్యమైనది.

1. 'అనపానసతియోగము'. అనగా అది ప్రాణాయామమునకు సంబంధించినది.

2. విపాసన అనగా ధ్యానము. ఈ సాధన చేయడమువలన మనిషి అమరత్వమును పొందుతాడు.

మఱి ఆ ధ్యానసాధన మేము ప్రతిదినము చేస్తున్నాము. అయిన మాకు అమరత్వము రాలేదండి అని అంటారు కొంతమంది సాధకులు!! తెలిసి సాధన చేస్తే ఫలితము తప్పకుండా వస్తుంది. అంతేకాకుండ అమరత్వమును పొందాలంటే బుద్ధుడు చెప్పిన మొత్తము థియరీ తెలియాలి. ఆ థియరీప్రకారము సాధన చేస్తే తప్పకుండ ఫలితములు వచ్చితీరుతాయి.

ఈనాడు ప్రభుత్వము అందఱిని చదువుకోమంటోంది. ఆ పని చేయడము అనేకమందికి కష్టమైనా అలా చేయమని బలవంతపెడుతోంది. ఇది కేవలము భౌతికవిద్యమాత్రమే. కానీ గురువులు లేక యోగులు యేమి చెబుతున్నారంటే; మీరు యీ భౌతికవిద్య నేర్చుకునేకంటే, కేవలము మీ శ్వాసను గమనించి, దానిని నియంత్రణలోకి తెచ్చుకోండి చాలు, అనేక అద్భుతాలు జరుగుతాయి. అంతేకాదు మీకున్న అనేక రోగాలు పోతాయి అని. అందులో ముఖ్యంగా డయాబెటిస్, గుండెజబ్బులున్నవారు గురువులు చెప్పిన సాధనలు చేస్తే తప్పక చక్కని ఫలితాలు పొందుతారు. అయితే చేసే సాధనను క్రమము తప్పకుండా చెయ్యాలి. అంతేగాని మాకు ఆ సాధనలు అవీ చెయ్యడానికి సమయము లేదండి అంటే దానికి యెవ్వఱూ యేమీ చెయ్యలేరు. గురువులు చెప్పిన అనేక సాధనలలో ప్రాణాయామ సాధన చాల ముఖ్యమైనది. అది యిటు ఆరోగ్యమును, అటు ఆముష్మికలాభమునుకూడ యిస్తుంది. కనుక మీరు చేస్తూ మీ పిల్లలచేతకూడ ప్రాణాయామము చేయించండి. దానికి మీరు మొహము కడుక్కున్నారా లేదా; పలహారము తిన్నారా లేదా అని చూసుకోనవసరములేదు. మీ పిల్లలకు మంచి భవిష్యత్తు మఱియు వారు ఆరోగ్యముగా వుండాలనే కోరిక మీకు లేదా? ఉంటే యివి చేయించండి. మీ పిల్లలకు ఆరోగ్యము కావాలి; కానీ మీరు వారిచేత యివిమాత్రము చేయించరు. ఇప్పటినుండైన మీరు చేయండి, మీ పిల్లలచేతకూడ చేతకూడ చేయించండి.

అమరత్వము మన జన్మహక్కు అని చాటిచెప్పిన అనేకమంది గురువు లున్నారు. వారిలో ముఖ్యంగా మనము లాహిరీమహాశయ, యోగానంద, మిత్రా, అరవిందో మొదలగు 7 మంది గురువులను యెన్నుకున్నాము. వీరందఱు తమ జీవితములో అమరత్వమును సాధించినవారే. వారు దాన్ని తమ జీవితము ద్వారా మనిషి సశరీరంగ అమరత్వమును సాధించవచ్చు అని నిరూపించారు. అంతేకాక అమరత్వము ప్రతిమనిషి సాధించవచ్చునని నొక్కి వక్కాణించారు.

1. What in the name of sanity, is the meaning and purpose of life, over and beyond the obvious, material one of sheer survival? వారికి నాతో వున్న సంబంధబాంధవ్యములు యేమిటి? అనేవి చాల ముఖ్యమైన ప్రశ్నలు. వారికి నాతో వున్న సంబంధబాంధవ్యములు యేమిటి? అనేవి చాల ముఖ్యమైన ప్రశ్నలు.

2. Who am I ? నేనెవరిని?

3. Why am I here? నేనిక్కడ యెందుకున్నాను?

4. Where am i going? నేనెక్కడికి వెడుతున్నాను?

5. Why do I suffer? నేనెందుకు బాధపడుతున్నాను?

6. What is my true relationship with others and their to me? నాకు యితఱులతో వున్న సంబంధబాంధవ్యాలు యేమిటి?

7. What is our relationship to the vast interplay of forces? వారికి నాతో వున్న సంబంధబాంధవ్యములు యేమిటి?

Hart, a hypnotist gave hypnotic and post hypnotic suggestions. The cure was temporary.

మీకు యెప్పుడూ కాకపోయినా అప్పుడప్పుడైనా అసలీ గందరగోళమంతా యేమిటి? నేను యెందుకు పుట్టాను? ఎందుకు మరణిస్తున్నాను? అనే సందేహము రావచ్చు. పుట్టాము. పుట్టాముగనుక జీవిద్దాము. జీవించాలిగనుక యేదో ఒకలాగ జీవిద్దాము అని జీవించేస్తూంటాము సాధారణముగ.

అసలు మీకు యెప్పుడైనా మీ జీవిత వుద్దేశ్య మేమిటి? అనే ప్రశ్న వచ్చిందా? మీరసలు దీన్ని ఒక ప్రశ్న లాగ భావించడంలేదు. అసలిది ఒక ప్రశ్న అనికూడ మీకు అనిపించడము లేదు. నేను యెందుకు పుట్టాను? ఎందుకు జీవిస్తున్నాను? జీవిత వుద్దేశ్య మేమిటి? అని మిమ్మల్ని మీరు ఒక్కసారైన ప్రశ్నించు కోండి.

Religion give answers to these questions. ఈ ప్రశ్నలకు మీకు ఆధ్యాత్మికధర్మము జవాబిస్తుంది.

ONE RELIGION ONE LANGUAGE ONE WORLD

రసాయనశాస్త్రములో నైపుణ్యము రావాలంటే భౌతిక మఱియు రసాయన ధర్మములు, రాకుండా ర॥శా॥ము రాదు. ఆధ్యాత్మికతలోకి అడుగుపెట్టిన మనకు ధర్మమునకు, మతమునకు మధ్యగల తేడా యేమిటి? అని ఒక సందేహ మొస్తుంది. శాస్త్రము అనగా జ్ఞానేంద్రియాలు మఱియు కర్మేంద్రియాలనుండి జ్ఞానాన్ని గ్రహించి వాటిని మనస్సు ద్వారా వుపయోగించుకోవడము. మన యింద్రియాల ద్వారా గ్రహించిన జనాన్ని మనస్సుద్వారా వుపయోగించుకుంటాము. ఉదా॥ కళ్లద్వారా చూడగలము. ఆ చూచిన దాన్ని మనస్సు గ్రహిస్తుంది. గ్రహించినప్పుడే యేమి చూశాము అనేది అర్థమౌతుంది. లేకపోతే కళ్లు చూస్తున్నా, మనస్సు దాన్ని గ్రహించకపోతే యేమి చూస్తున్నాము అన్నది తెలియదు. అలాగే మిగిలిన యింద్రియములుకూడ మనస్సు ద్వారానే పనిచేస్తాయి.

అయితే ఇంద్రియముల సామర్థ్యము కొంతవఱకే వుంటుంది. ఉదా॥ కళ్లద్వారా యెక్కువ దూరము చూడలేము. అప్పుడేమి చేస్తాము? మైక్రోస్కోప్, టెలిస్కోప్ మొదలగు పరికరాలు వుపయోగించి దగ్గఱగాను, దూరముగాను మఱియు పెద్దదిగాను, చిన్నదిగాను చూడగలుగుతున్నాము. అంటే యింద్రియముల సామర్థ్యమును యంత్రముల ద్వారా పెంచుకుంటున్నాము. అయితే యింద్రియములు అందించిన జ్ఞానమును మనస్సు తన స్థితినిబట్టి గ్రహిస్తువుంటుంది. మనకు ఆనందముగ వుంటే బయటి పరిస్థితులుకూడ ఆనందముగ అనిపిస్తాయి. మనకు కోపము వచ్చిందంటే బయటి పరిస్థితులు ఆనందముగ వున్నా మనస్సులో కోపము వుంటుంది. అంటే సర్వసాధారణముగ మానసికస్థితినిబట్టి పరిస్థితులు మారుతు వుంటాయి. మనస్సు సంతోషముగ వుంటే బయట విషాదముగ వున్నా మీరు సంతోషముగానే వుంటారు. అంటే మనస్సుయొక్క శక్తి అమోఘము అని అర్థమౌతోందిగదా!! ఈ మనస్సునుగురించి అనేకమంది మహానుభావులు విశ్లేషణ చేశారు.

ఉదా॥ ఐన్‌స్టీన్. "మీరు శాస్త్రప్రయోగములు చేస్తున్నప్పుడు మీ మానసికస్థితిని బట్టి ప్రయోగము చెయ్యడము మారుతుంది. దాని ఫలితాలు మారుతాయి. మీరు నిరుత్సాహంగానో లేదా కోపముగానో వుంటే అసలు మీరు చేస్తున్న ప్రయోగమే విజయవంతమవ్వదు". ఐన్‌స్టీన్ మనస్సుయొక్క శక్తినిగురించి స్వయముగా యీ విషయమును చెప్పాడు. దీనినిబట్టి మనస్సును సర్వకాల సర్వావస్థలయందు సంతోషముగ, వుత్సాహముగ వుంచుకుంటే బావుంటుంది అన్న విషయము అర్థమౌతోందిగదా!! అయితే మీ మనస్సును యెప్పుడు వుత్సాహముగా మఱియు ఆనందముగ యెలా వుంచుకుంటారు? దానికి యేదైన మార్గము వున్నదా అంటే; ధర్మము యీ ప్రశ్నకు జవాబు చెబుతుంది. ధర్మము నువ్వు యెప్పుడు ఆనందముగా వుండటము యెలాగో చెబుతుంది. **ఋషులు యీ విషయమును యేనాడో చెప్పారు.**

Now science substituting it's knowledge, is entering into this field.

ఇప్పుడు విజ్ఞానశాస్త్రముకూడ యీ విషయమునే స్పష్టముగ ప్రతిపాదిస్తోంది. అయితే ధార్మికవిద్య అనగ ప్రకృతిలోని శక్తులను మనకు అనుకూలముగా మార్చుకునే విద్య. ఋషులు ప్రకృతిమీద ఆధిపత్యమును సాధించారని; దాని ద్వారా అనేక అద్భుతములు, చమత్కారములు చేయగలరని మనందఱకు తెల్సు. దేనిద్వారా? ధర్మమును ఆచరించడము ద్వారా. సాంకేతికపరిజ్ఞానము ద్వార అద్భుతములు చేస్తున్నాను అని విఱ్ఱవీగుతున్న మనిషి నేడు యీ దిశ వైపే ప్రయాణిస్తున్నాడు. ధర్మము ముందు మనిషి తలవంచుతున్నాడు. వంచే పరిస్థితిలు ప్రకృతి మనిషికి కల్పించింది.

అమ్మాయికి పెళ్లి కావడములేదు, అబ్బాయికి వుద్యోగము రావడంలేదు..... మీరు వెంటనే యేదో ఒక గురువు దగ్గఱికి వెడతారు. ఎందుకు వెడతారు? వారు ఆ సమస్యలను పరిష్కరిస్తారుగనుక. అంటే యితఱులకు లేని శక్తి యేదో వారి దగ్గఱున్నదని మీకు అక్కడే అర్థమౌతోందిగదా! ఆధునిక వైద్యవిద్య దగ్గఱ లేని, అది నివారింపలేని రోగనివారణాశక్తి, గురువుల దగ్గఱున్నది. ఏ శక్తిద్వారా వారు ఆ పనిచేయగలుగుతున్నారు? వారు యెలా దాన్ని సాధించారు అన్నది తెలిసుకోండి. సాధకులుగ మీరు యీ విషయముమీద ప్రయోగము చెయ్యవచ్చు. లేదా శాస్త్రవేత్తలయినా కూడ ఆ శక్తిని వారు యెలా సాధించారు? అన్న విషయమును అర్థము చేసుకోండి.

ఉదా॥ వెంకయ్యస్వామి. ఆయన అనేక చమత్కారములు చేశాడు. విచిత్రపద్ధతులలో అనేక రోగములను నయము చేశాడు. అలానే శిర్డిసాయికూడ చేశాడు. ఆ విచిత్రపద్ధతులలో వారెలా రోగనివారణ చేశారు అన్న విషయంమీద ప్రయోగము చెయ్యవచ్చు.

రోగనివారణ చెయ్యడములో గురువులు అనేకసార్లు అద్భుతములు చేశారు, చెయ్యగలరు అని ప్రపంచములో చాలాసార్లు ఋజువయ్యిందికదా! ఇక్కడనే కాదు, ప్రపంచములో యెక్కడైనా అలానే జరిగింది. ఆ ఫలితములు అది శాస్త్రీయవిధానము అని ఋజువు చెయ్యలేదా!! మఱి యోగులకు, గురువులకు శరీరశాస్త్రము, విజ్ఞానశాస్త్రము తెలియదనా మీ వుద్దేశ్యము? తెలుసు. తెలుసుకాబట్టే చమత్కారములు చెయ్యగలిగారు. ఊరికనే నెత్తిమీద చెయ్యిపెడితే యేమీ అవ్వదు. అద్భుతములు, చమత్కారములు జరుగవు. ప్రకృతిలోని రహస్యములు తెలియాలి. యోగులకు, గురువులకు ప్రకృతి తన రహస్యములను విప్పి చెబుతుంది. ఆ విజ్ఞానము ద్వారానే వారు చమత్కారములు, ఆశ్చర్యపరచే సంఘటనలు చెయ్యగలుగుతున్నారు.

ఉదా॥ గురుచరిత్రలో దీపకుడుకి దివ్యజ్ఞానమును ప్రసాదిస్తాడు ఆయన గురువు. అయితే శిష్యుడిగ దీపకుడు నేను ఆత్మజ్ఞానము నేర్చుకోవాలి, పొందాలి అన్న కోరికతో గురువును సేవిస్తాడుగనుక గురువు అనుగ్రహమును పొందాడు. అంటే మన మనస్సు ఒప్పుకుంటేనే గురువైనా యేదైన చెయ్యగలడు. లేకపోతే చెయ్యలేడు. నువ్వు ''సాధకుడిగ నేను మారుతాను. ఆత్మజ్ఞానమును పొందేందుకు అనుగుణ్యముగ నా జీవితగమనమును మార్చుకుంటాను' అని నువ్వు అనకుండా నిన్ను యెవ్వఱూ మార్చలేరు.

విజ్ఞానశాస్త్రము పదార్థము అనేది ఘనీభవించిన శక్తి అనేవఱకు వచ్చేసింది. శక్తి అనగ భగవంతుడు.

ఒకే ధర్మము, ఒకే భాష, ఒకే ప్రపంచము -దీనికోసము గురువులు ఒక ప్రణాళిక ప్రకారము కొన్ని సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. మనము యిప్పటికే ఒకే ప్రపంచమును చాలావఱకు సాధించేశాము. ఎలా? దీనికి జబాబుగ మనము ఒక వుదాహరణను తీసుకోవచ్చు. కంప్యూటర్స్ ద్వారా, సెల్‌ఫోన్స్‌ద్వారా, దూరదర్శన్ ద్వారా, సినిమాల ద్వారా ఒకే ప్రపంచము అనే భావన వచ్చేసింది. ఇది యెవ్వఱూ కాదనలేని నిజము. రాజకీయనాయకులకు 'మనిషి ఒకే ప్రపంచము అనేది చాలవఱకు సాధించాడు' అని చెప్పాలి. ఎందుకంటే పరిపాలించే వ్యవస్థ వారిదిగనుక. వారికి విషయము అర్థమైతే ఒకే ప్రపంచమును పూర్తిగ సాధించడము చాల సులభము. అటు రాజకీయనాయకులు, యిటు

గురువుల శిష్యులు అందఱు కల్సి దానికొఱకు ప్రయత్నము చేస్తే తప్పక సాధిస్తాము. అయితే తెలిసి లక్ష్యము వైపు ప్రయాణిస్తే అనుకున్నది సాధించడము సులభము. అప్పుడు ఒకే ప్రపంచము వస్తుంది. ఒకే ప్రపంచము వస్తే మఱయితే దానిలో భాగము లుండవా? అంటే వుంటాయి. ఎందుకుంటాయి? పరిపాలనా సౌలభ్యము కోసముమాత్రమే వుంటాయితప్ప, యిది మా దేశము, యిది మా భూమి అని అనుకోవడానికి కాదు.

ఎప్పుడైతే ఒకే ప్రపంచము వచ్చిందో, ఒకే భాష అన్నది వచ్చి తీరుతుంది. ఎందుకంటే అది నియతి గనుక. ఒకే భాష అనగా 'దేహో దేవాలయ ప్రోక్తః జీవభూత స్సనాతనః'. అదీ యీనాడు చాలావఱకు వచ్చేసినట్లే. ఎందుకంటే యెవఱు దేవాలయమునకు వెడుతున్నారో, యెవఱు చర్చ్‌కు వెడుతున్నారో.......... యెవఱు పట్టించుకోవడములేదు. అయితే యిక్కడ ఒక విషయాను గమనించాలి. వారు మతమును, ధర్మమును, కులమునుగురించి పట్టించుకోవడము లేదుగాని, వారు అక్కడికి యెందుకు వెడుతున్నారు? ఏమి సాధించాలి? అన్న విషయముమాత్రము తెలియడములేదు. కనుక యీ విషయము తెలిసినవారు వారందఱికి "మనము దేహమునే దేవాలయంగా మార్చుకునేందుకు గుడికిగాని, చర్చ్‌కిగాని......... వెళ్లాలి" అని చెప్పాలి. కోరికలు తీర్చుకునేందుకో లేక బాధలు పోగొట్టుకునేందుకోమాత్రమేగాక అసలు వెళ్లవల్సినది దీనిగుఱించే అని తెలియజెయ్యాలి. వారిని అలా ఆలోచించమని చెప్పాలి. దేహమునే దేవాలయంగా మార్చుకుంటే యిన్ని మతాలు అక్కఱ్లేదు. మనిషికి తన 5 జ్ఞానేంద్రియములు, 5 కర్మేంద్రియములు, మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారమును వుపయోగించుకోవడము రావాలి. ఒకే భాషకు సంబంధించిన జ్ఞానములో కర్మసిద్ధాంతమును గురించి సాధకులందఱికి తెలియాలి. ఋషులు పునర్జన్మ, కర్మసిద్ధాంతముల గురించి చెప్పినది అనంతముగ వున్నది.

## ఎడ్గర్‌కేసీ క్లుప్తపరిచయం

అయితే యీనాటి కాలములో కర్మసిద్ధాంతమునుగురించి ఎడ్గర్‌కేసీ అనే మహానుభావుడు చాల స్పష్టముగా చెప్పాడు. కేసి 1877లో జన్మించాడు. ఆయన ఒక పెద్ద వుద్యోగిగా అవ్వాలనుకున్నాడు. కానీ డబ్బులు లేక ఒక సేల్స్‌మెన్‌గా జీవించాడు. అయితే ఆ వుద్యోగములో ఆయన చాలా నీరసించిపోయాడు. అప్పుడు ఆయన వుంటున్న వూరిలోనే వున్న లేన్ అనే హిప్నాటిస్ట్ దగ్గఱికి వెళ్లి తనకు యీ రోగము యెందుకొచ్చిందో తనను హిప్నటైజ్ చేయడము ద్వారా చెప్పమని అడుగుతాడు. అప్పుడు ఆ వైద్యుడు కేసీకి 'నేను నిన్ను హిప్నటైజ్ చెయ్యడముకాదు; నిన్ను నువ్వే హిప్నటైజ్ చేసుకో, అప్పుడు నీకు యీ రోగము యెందుకు వచ్చిందో, దానికి రోగనివారణ యేమిటో తెలుస్తుంది' అని సలహా చెప్పాడు. వెంటనే కేసీ ఆయన చెప్పినట్లే తనను తాను హిప్నటైజ్ చేసుకుని అంతర్ చేతనత్వములోకి ప్రవేశించాడు. కేసీ కళ్లు మూసుకునే వున్నాడు. లేన్ వెంటనే నీకు యీ బాధ యెందుకు వచ్చింది? అని అడిగాడు కేసీని. ఆయన వెంటనే తనకు ఆ బాధ రావడానికి కారణము 'నా మానసికస్థితి - నా భౌతిక జీవితమును ప్రభావితం చేస్తోంది. కనుక అనారోగ్య మొచ్చింది' అని జవాబిచ్చాడు. రెండు సంవత్సరాలపాటు ఆ వ్యాధితో బాధపడ్డాడు కేసి. వైద్యులెవ్వఱు ఆయనకు రోగనివారణ చెయ్యలేకపోయారు. చివఱకు యీవిధముగా తనకు రోగనివారణ వుపాయమును కనుగొన్నాడు. దానితో రోగమును నివారించుకున్నాడు. కనుక మీరందఱు ఒక సమూహముగా యేర్పడి యిలాంటి విషయములమీద ప్రయోగములు చెయ్యండి. సత్ఫలితములను పొందండి.

# ఎడ్గర్‌కేసీ చెప్పిన కర్మసిద్ధాంతము - దాని వివరణ

**ఒకసారి ఒక వ్యక్తి కేసీ దగ్గఱకు వచ్చి ఒక ప్రశ్న అడుగుతాడు.**

**ప్రశ్న : నాకు ఫలానా రోగము యెందకొచ్చింది**

**కేసీ జవాబు : ఒక వ్యక్తి 20 సంవత్సరముల క్రిందట నిన్ను మానసికముగా బాధించాడు. అప్పుడు నువ్వుకూడ మానసికముగా ఆ వ్యక్తిని బాధించాలనుకున్నావుకనుక యిప్పుడు నీకీ రోగమొచ్చింది' అని చెప్పాడు.**

ఇక్కడ గుర్తుంచుకోవల్సిన విషయము యేమిటి? 20 సంవత్సరముల మధ్య ఖాళీలో యిద్దఱు భిన్న వ్యక్తులు అతని దగ్గఱికి వచ్చారు. కేసి వారి పేరు తప్పు చెప్పలేదు, రోగము తప్పు చెప్పలేదు, ఆ రోగము రావడానికి కారణము తప్పు చెప్పలేదు. ఇది సర్వజ్ఞత్వానికి ఒక వుదాహరణ, నిదర్శనము. ఆయన సరియైన మానసిక విశ్లేషణ చేశాడు ఎడ్గర్‌కేసీ చెప్పిన వాటిలో యిలాంటివి 25,000 రీడింగ్స్ వున్నాయి. వాటినన్నింటిని ఒక పుస్తకంగా ముద్రించారు. దానిలో యివన్నీ వున్నాయి. కనుక ఆ పుస్తకమును కొనుక్కొని చదవండి.

ఒక వ్యక్తి 4 సంవత్సరముల వయస్సుగల ఒక బాలుని కేసీ దగ్గఱికి తీసికొచ్చి;

ప్రశ్న : ఇతని భవిష్య జీవితము ఎలా వుంటుంది?

**కేసీ జవాబు** : ఆ పిల్లవాడు భవిష్యత్తులో ఎలక్ట్రికల్ ఇంజనీర్ అవుతాడు.

కేసి ఆ విషయ మెలా చెప్పాడు? ఆ పిల్లవాని పూర్వజన్మల కర్మపరిభాషనుబట్టి అతను ఎలక్ట్రికల్ యింజనీర్ అవుతాడని చెప్పాడు. ఆ పిల్లవాడు తర్వాత అలాగే అయ్యాడు.

తర్వాత కేసీ చెప్పిన కర్మసిద్ధాంతము పరిభాషలో 'స్థలము' అనేది కర్మను యెలా ప్రభావితము చేస్తుంది అనేది ప్రముఖపాత్ర వహించింది.

ప్రశ్న : మేము ఫలానాచోట ఉద్యోగము చెయ్యవచ్చా?

**కేసీ జవాబు** : మీరు ఫలానా వూరిలో వుద్యోగము చెయ్యవద్దు, మీరు వేఱే వూరికి వెళ్లిపొండి. అంటే కర్మకు అనుకూలమైన స్థలమును సూచించాడు.

అలాగే వ్యక్తి యే వృత్తిని యెన్నుకోవాలి? అనేదికూడ కర్మమీద ఆధారపడి వుంటుంది. దాని కొక ఉదాహరణ

ప్రశ్న : ఒకసారి టెలిఫోన్ సంస్థలో పనిచేసే ఒకావిడ నాకు రీడింగ్ యివ్వండి అని అడిగింది.

**కేసీ జవాబు** : 'నువ్వు టెలిఫోన్ ఆపరేటర్‌గా నీ సమయాన్ని దుర్వినియోగము చేసికుంటున్నావు. నువ్వు ఒక డబ్బు సంపాదించే కళాకారిణివిగా మాఱు అని చెప్పాడు.

ఆవిడ అలానే చేసింది. కోట్ల రూపాయలు సంపాదించుకున్నది.

మనముకూడ మన జీవితములో యిలాగ అవ్వాల్సిన పిల్లలను యీనాడు డబ్బు సంపాదించే విద్యను నేర్పించి, వారు అవ్వాలనుకున్నది, అవ్వవల్సినది అవ్వకుండా మనమే అడ్డుతగులుతున్నామేమో!! ఆలోచించండి. అయితే కేసిలాగ యెవఱు చెబుతారండి, ఆయన లేడుగదండి! అని అంటే ఆయన భాష దాన్ని మనకు చెబుతుంది. ఆయన చెప్పిన కర్మసిద్ధాంత విధాన మున్నది. అన్నింటికంటే గొప్పదేమిటంటే ---

కర్మసిద్ధాంతమును ప్రతిపాదించేందుకు ఒక ఆలంబనగ ఋషులు అందించిన జ్యోతిశ్శాస్త్రమున్నది. దాన్ని అర్థము చేసికున్నా చాలు.

ఇంక యిప్పుడు కర్మసిద్ధాంతము, దాని లక్షణములనుగురించి స్పష్టముగా అర్థము చేసికుందాము.

Karma is based on three aspects. మన మే పని చేసినా ఆ పని మూడు విషయాల మీద ఆధారపడి వుంటుంది.

1. The power of desire 2. The power of action 3. The power of knowledge

ఆ పని కోరికమీదగాని, కర్మమీదగాని లేదా జ్ఞానముమీదగాని ఆధారముగా వుంటుంది. అయితే యీ కర్మసిద్ధాంతమును అర్థము చేసుకోవడానికి జ్యోతిశ్శాస్త్రము అనేది చాల అవసరము.

Generally one works in a particular direction in one life time. Then remedial correction is taken by the ego as reincarnation until poise is achieved.

సాధారణముగా యేమౌతుందంటే ఒక వ్యక్తి ఒక జీవితములో జ్ఞానమును యెక్కువగా సంపాదించుకోవచ్చు. మఱొక జీవితకాలంలో కోరిక యెక్కువ కావచ్చు. అంటే కోరికలే అతని జీవితమును అధికంగ ప్రభావితము చేస్తాయి. ఇంకో జన్మలో కర్మ యెక్కువగా వుండవచ్చు. ఏ జీవితములోనైనా మూడు వుంటాయి. అయితే ఒక్కొక్క జీవితములో అందులో ఒకటి యెక్కువ వుండి, మిగతా రెండు కాస్త తక్కువగా వుంటాయి. ఈ మూడింటినే మనము ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి అని అంటాము. అవి ప్రతిజన్మలోను సరిగా 'సమత్వస్థితి'లో వుండవు. అయితే అవి మూడు యెప్పుడు సమతాస్థితికి వస్తాయో అప్పుడు ఆ జన్మను 'సమత్వం యోగ ఉచ్యతే' అని అంటాము. అయితే అప్పుడు కర్మను సమత్వస్థితిలో వుంచుకోవాలి.

ఉదా॥ నువ్వు ఒకసారి ఒక రూ॥100 సంపాదించావు. నూఱురూపాయలను సంపాదించావు, అంతా ఖర్చు పెట్టేశావు. అంతే అయిపోయింది.

అయితే రూ॥100 సంపాదించి, రూ॥150 ఖర్చుపెట్టావు. అప్పుడు రూ॥50 బాకీ వున్నట్లే!

రూ॥100 సంపాదించి, రూ॥50 యే ఖర్చుపెట్టావు. అంటే నీ దగ్గఱ యింకా ధనమున్నదన్నమాట!

మన జీవితంలోకూడ కర్మ యిలాగే మాఱుతువుంటుంది. పైన చెప్పిన మూడింటికి నువ్వు ప్రకృతికి లెక్కచెప్పాలి. అంటే రూ॥ 100 కు మించి యెందుకు ఖర్చుపెట్టావు? లేదా 50రూ॥లు యెందుకు మిగిల్చావు? లేదా రూ॥ 100 యెందుకు ఖర్చుపెట్టావు? అయితే నువ్వు జీవితములోసరిగా పనిచేయగలిగావనుకో అంటే మూడింటిని సమత్వము చెయ్యగలిగితే! సమత్వం యోగ ఉచ్యతే స్థితికి వెళతావు. అదెలా వస్తుంది? యోగఃకర్మసుకౌశలమ్ - వలన. మీరు చేస్తున్న పనులలో కనుక మీరు నిపుణత్వమును సంపాదించుకుంటే; అప్పుడు కర్మ అనేది మిమ్మల్ని బాధించదు. కర్మలు మూడురకాలు.

## *1. సంచితకర్మ*

మనమందఱము అనేక జన్మలలో యెంతోకొంత సంచితకర్మను ఒక చోట ప్రోగుచేసికుని, యీ జన్మలో ఒక కచ్చితమైన పనిలో ఆ కర్మను శూన్యము చేసుకుంటాను అని నిర్ణయించుకుంటాము. కనుక సంచితకర్మలో మనము కొంత చెల్లించాల్సి వుంటుంది.

ఆ చెల్లించాల్సినది యేమిటి? ఎంతవఱకు చెల్లించాలి అనేది తెలియాలి. అంటే దీనికి కర్మసిద్ధాంతముయొక్క లోతులు సరిగా అర్థము కావాలి. ఈనాడు మనకు కర్మసిద్ధాంతమును గురించి తెల్సు! మనకు కర్మగురించి యెంత

తెలుసంటే - ఎలా కర్మచేయాలో, చేసిన కర్మకు యెలా స్పందించాలో మాత్రమే మనకు తెల్సు. అయితే యింకా లోతుగా తెల్సుకోవాలి.

## 2. ప్రారబ్ధకర్మ

మనము పుట్టిన దగ్గఱ్నుంచి, చనిపోయేలోపల యెవఱెవఱితో మనము యెలా ప్రవర్తించాలో, స్పందించాలో అలాగే ప్రవర్తించాలి. నిత్యజీవితములో మనతో స్పందించినవారి దగ్గఱ మనము కొంత తీసికోవాలి; కొంతమందికి మనమే యివ్వాలి. కానీ మనకు యీ విషయము తెలియదు.

మనము జీవితములో అనేకసార్లు చాలామందితో కలుస్తాము. అయితే వారినుండి మనము యేమి పొందాలో, వారికేమి యివ్వాలో మనకు తెలియదు. అసలు మనము వారికేమన్నా యివ్వాలా లేదా తీసికోవాలా లేదా వారు మనకేమన్నా యివ్వాలా లేదా తీసికోవాలా అన్నది మనకు తెలియదు. కొన్నిసార్లు యిచ్చిపుచ్చుకోవటాలు వుంటాయి. అది తెలియకపోవడమువల్లనే అనేక సమస్యలు మన జీవితములోకి ప్రవేశిస్తున్నాయి. క్యాన్సర్, గుండెజబ్బులు, ఎయిడ్స్ మొదలగునవి యీనాటి మానవులను యెందుకు బాధిస్తున్నాయంటే "ప్రారబ్ధకర్మ" తీరకపోవడమువలన.

మీరు మీ కుటుంబంలో యెందుకు అన్నదమ్ములుగా, అక్కచెల్లెళ్లుగా, బావలుగా, అత్తలుగా..... పుట్టారో తెలియదు. నువ్వు యేది నాటుకుంటే, అది కోసుకుంటావు. ఇది ఆధ్యాత్మికతకు మూలసూత్రము. ఈ సూత్రాన్నసరించి మనకు జీవితంలో సంబంధబాంధవ్యాలు యేర్పడతాయి. ఈ సూత్రాన్ననుసరించి నువ్వు యెక్కడున్నావో అక్కడ నువ్వు కొంత తీసికోవాలి లేదా కొంత యివ్వాలి. లేకపోతే నువ్వు అక్కడుండవు!! ఈ విషయం మీకు చాల స్పష్టంగా అర్థమవ్వాలి. మీరు యెంతలాగ మీ సంబంధబాంధవ్యాలను, సమయాన్ని వృధా చేసికుంటున్నారో గమనించుకోండి. ప్రకృతికి మీరు యివ్వవల్సినది చెల్లించి తీరవల్సినదే!! ఆ..... ఇదంతా మాకెందుకండి అన్నారనుకోండి. అప్పు డింకా యెక్కువ యివ్వాలి వస్తుంది. ఈ జనాన్ని మీరు పొందితీరవల్సినదే! నువ్వు యేది నాటుకుంటే, అది కోసుకుంటావు అన్న సూత్రము మనకు అర్థము కావాలి. ఆ జ్ఞానాన్ని సంపాదించుకోవాలి. ఆ జ్ఞానాన్ని సంపాదించుకునేందుకు యేకైక వుపాయము యేమిటంటే ధ్యానం చేయడం. అయితే దీనికికూడ కొంత పరిజ్ఞానం వుండితీరవల్సినదే! ఎందుకని అని ప్రశ్నించుకుంటే........

అసలు యే జ్ఞానము లేనివాడిని తీసికొచ్చి పరీక్షకు కూర్చోబెట్టామనుకోండి. ఆ వ్యక్తి యే ప్రశ్నకు జవాబు వ్రాయలేడు. అలాగే యే జ్ఞానము లేనివాడు కళ్లుమూసి ధ్యానానికి కూర్చుంటే ఆ వ్యక్తికి ప్రకృతి యే జవాబు చెప్పదు. కనుక ధ్యానము చెయ్యాలంటే నీకు కొంత జ్ఞానము వుండాలి. ఎలాంటి జ్ఞానము వుండాలి?

నువ్వు ఆ ఫలానారోజు యెక్కడున్నావో అక్కడ నీ కాలనిర్ణయపట్టిక నీకు తెలియాలి. అంటే నువ్వు యే సమయానికి యే పని చెయ్యాలో నీకు తెలియాలి. ఫలానా సమయానికి నేను కళాశాలకు వెళ్లాలి, సంతకెళ్లి కూరలు తేవాలి..... యివన్నీ తెలియాలి. ఇదంతా సాధరణ జీవితము. ఆ సాధారణ జీవితవీలో నువ్వు వుదయమే ధ్యానానికి కూర్చునప్పుడు "నువ్వు యీ పనులన్నీ చేస్తున్నప్పుడు యెదుటివాఱికి, అంటే నీ కుటుంబంలోనివాఱికి, సమాజంలోనివాఱికి యేమి యివ్వాలి; యేమి తీసికోవాలి' అనేది తెలియాలి. ఇలా యివన్నీ తెల్సుకుని ధ్యానము చేస్తే, దాన్ని ధ్యానము అంటారు. ఇది తెలియకుండా మీరు కేవలము కళ్లుమూసుకుని కూర్చుంటే అంత లాభము లేదు. ఆ ధ్యానంవలన కేవలము మీ అలసట మఱియు ఒత్తిడి నివారించబడతాయి. అదీ మంచిదే! కనుక అలసట, ఒత్తిడి నివారింపబడటానికైనా ధ్యానము చెయ్యండి. మీకు పైన చెప్పబడిన జ్ఞానము లేదుగనుక ధ్యానము మానకండి. కానీ ధ్యానములో మీరు ఆ రోజు యెవఱికి యేమి యియ్యబోతున్నారు? ఏమి తీసికోబోతున్నారు? అన్నది తెలుసుకోవడానికి చెయ్యండి.

ఉదా॥ కళాశాలలో వున్నది. అక్కడ వుపాధ్యాయులు, విద్యార్థులు ఆ రోజు యేమి చెయ్యబోతున్నారు? అన్నది చాల స్పష్టముగా వుంటుంది. కాలనిర్ణయపట్టికలో దాన్ని ముందే సూచిస్తారు. ఉపాధ్యాయుడి యేమి యివ్వాలో తెలుసు; విద్యార్థికి యేమి తీసికోవాలో తెల్సు. ఉపాధ్యాయుడికి యే పాఠము చెప్పాలో తెల్సు. విద్యార్థికి యేమి నేర్చుకోవాలో తెల్సు. కనుక ఫలితము సరిగ వుంటుంది. అలాగే కర్మాగారాల్లోను, కార్యాలయాల్లోను యేమి యివ్వవలెనో తెల్సు; యేమి తీసికోవాలో తెల్సు. అది అధికారిక మఱియు వ్యవస్థీకృత కర్మ.

మన కుటుంబాల్లో ఈవిధమైన అధికారిక మఱియు వ్యవస్థీకృత కర్మ వున్నదా? లేదు. మనం మన కుటుంబాల్లో యెందుకు ఆనందముగా జీవించలేకపోతున్నాము? ఎందుకు జీవితములో విజయమును సాధించలేకపోతున్నాము? అంటే కర్మలో వ్యవస్థ లేదుగనుక. అయితే ఆ వ్యవస్థకూడ ఒక పద్ధతిలో వుండాలి. ఎలా? ఒక తండ్రి/తల్లిగా....... నేను యివాళ మిగతావారికి యేమి యివ్వాలి? వారినుండి యేమి తీసికోవాలి? అనేది తెలియాలి.

ఇదంతా ప్రారబ్ధకర్మలో వస్తుంది. ఈ ప్రారబ్ధకర్మ నిత్యజీవితములో అలా కొనసాగుతూనేవుంటుంది. అయితే ప్రారబ్ధకర్మను సరిగా అనుష్ఠించాలి, అభ్యసించాలి. అప్పుడుమాత్రమే ఆ కర్మబంధమునుండి విముక్తిని పొందగలము.

## 3. ఆగామికర్మ

ప్రారబ్ధకర్మమారితే ఆగామికర్మ మారుతుంది. ఆగామికర్మ మారితే భగవద్గీతగిలో శ్రీకృష్ణుడు చెప్పినట్లు మీరే ఆత్మస్వరూపులు అని అర్థమౌతుంది. మీరు ఆత్మస్వరూపులు అని మీకు అర్థమైతే మీరుకూడ శ్రీకృష్ణుడిలాగ 'నేను అమరుడిని' అని గొప్పగా చెప్పుకోవచ్చు.

సంచితకర్మను అనుభవించవల్సినదే! దాన్ని మీరు మార్చలేరు.

ప్రారబ్ధకర్మను మీరు మార్చుకోగలరు! ప్రారబ్ధకర్మలో మీరు చెయ్యవల్సినది యేమిటంటే యెవఱినుండి నేను యేమి తీసుకోవాలి? నేను యెవఱికి యేమి యివ్వాలి? అన్నది ఆలోచించుకోవాలి.

ఆగామికర్మను కూడ మీరు మార్చలేరు! కర్మలలో రకములగురించి జ్ఞానమును మీరు ఒక విజ్ఞానముగ భావించి అర్థము చేసుకొండి.

**1. సంచితకర్మ:** ఈ కర్మలో మీ జీవితా న్నెలా మార్చుకోవచ్చు? అనేది తెలుస్తుంది. అయితే యీ కర్మను మార్చకోలేము. ఇందుకుగాను మనము ఒక సూత్రమును పాటిస్తాము. అదేమిటంటే - మనము యేది నాటుకుంటామో; అదే కోసుకుంటాము.

**2. ప్రారబ్ధకర్మ** : మనము ప్రారబ్ధకర్మనుమాత్రమే మార్చుకోగలము. అయితే ప్రారబ్ధకర్మను యెలా మార్చుకోవచ్చు? అంటే -

అ) నువ్వు యెవఱికేది యివ్వాలో దానిని యివ్వడము

ఆ) నువ్వు వారినుండి యేది పొందాలో దానిని పొందటము అనేది తెలియాలి.

ఇవి రెండు చాల ముఖ్యము. ఇవ్వను అంటే కుదరదు. అప్పుడది సంచితకర్మలోకి వెళ్లిపోతుంది. కనుక నిద్రలేచిన తర్వాత నువ్వు యెవఱికి యేది యివ్వాలో అది వారికి యిచ్చెయ్యాల్సిందే. అదికూడ రకరకములుగ. వాటికి మీరు సెల్‌ఫోన్స్, ఇ-మెయిల్స్.....వుపయోగించుకోవచ్చు. ఆధునిక సాంకేతికపరిజ్ఞానముతో తయారయిన యీ వస్తువులు మనుష్యజాతి ప్రారబ్ధకర్మను ప్రపంచీకరించాయి. ఇదివఱకు మీరు యెవరితోనైనా యేదైనా మాట్లాడాలంటే; మీరు, ఆ వ్యక్తి యెదురెదురుగా వుంటేనే మాట్లాడగలిగేవారు. ఇప్పుడలాకాదు, ప్రపంచములో యెవఱు యెక్కడున్నా మీరు

మాట్లాడవచ్చు. పూర్వము యెవఱికన్నా యేదన్నా యివ్వాలంటే ఆ వ్యక్తి యెదురుగ వుంటేనే కొన్ని వస్తువులను యివ్వగలిగేవారు. అంటే పూర్వము యివ్వదలచుకున్నదికూడ యెదురుగా వుంటేనే యివ్వగలిగేవారు. ఇప్పుడు యిదీ మారింది. ప్రపంచములో యెక్కడున్నా మీరు యివ్వదలచుకున్నది వారికి అనేక రకముల పద్ధతులద్వారా అందజేయవచ్చు. వివేకానంద యోగానుగురించి చెప్తూ ఒక అద్భుతమైన నిర్వచనము చెప్పాడు.

Yoga is the means by which one can com press the evolution of a lifetime into a few years, few months and even few days ..

మీరు మీ ప్రారబ్ధకర్మను సులభముగా మార్చుకోవచ్చు. ఈనాడు దీనిని మార్చుకునేందుకు వున్న అద్భుతమైన సంభావత పూర్వము యోగులకుకూడ లేదు. ఒక బుద్ధుడు తనున్న పరిస్థితులలో యెదిగాడు. అలాగే ఆదిశంకరాచార్యకూడ తనున్న పరిస్థితులలోనే చక్కగ యెదిగాడు. వాళ్లు యెదిగారు. ఉన్నతతలములకు వెళ్లారు. అలా వున్నత తలములకు యెదిగినవాళ్లు చాల తక్కువమంది. కాని యిప్పుడైతేనో!! ఈనాడున్న ఆధునిక రవాణాసౌకర్యాలు, వార్తాసౌకర్యాలవలన మీరు యేమి చెయ్యవచ్చు అనే దానిని మీరు వూహించలేరుకూడ!! **ఎంత గొప్ప స్థితి కైన మీరు యెదుగవచ్చు అనే విషయము మీ వూహకుకూడ అందడము లేదు.**

***<u>Boomerang Karma</u>*** ః చిన్నపిల్లలు ఆడుకునే ఒక బొమ్మ వున్నది. అది 'వి' ఆకారములో వుంటుంది. దాన్ని యిలా విసిరితే అది తిరిగి మీ దగ్గఱికే వస్తుంది. ఆ యంత్రము పేరు బూమర్. ప్రతి చర్యకు ఒక ప్రతిచర్య వుంటుంది అన్నది న్యూటన్స్‌సూత్రము. ఆ సూత్రముమీద ఆధారపడి ఆ యంత్రము పనిచేస్తుంది. కర్మకూడ మన జీవితములో అలానే పనిచేస్తుంది.

ఒక బాలిక ఇన్‌ఫాన్‌టైల్ పెరాలసిస్‌తో ఒక సంవత్సరము బాధపడింది.

Manicurist now. In her Atlantean incarnation, she "made people weak in limb, unable to do other than follow". She is meeting in self what she gave ot others.

నేను చెప్పిన మార్గములోనే నడవాలి అని మీరు యెప్పుడైతే యితఱులమీద ఒత్తిడి తెస్తారో, అప్పుడు మీకు పక్షవాతము వస్తుంది.

అందుకే శ్రీకృష్ణుడు లాంటి మనీషికూడ అర్జునుడితో యేమంటాడు? బాబు! నేను చెప్పవల్సినది చెప్పాను. నువ్వు చెయ్యవల్సినది చెయ్యి. నువ్వు ఫలానా పనిచెయ్యి అని నేను చెప్పను అని అన్నాడు. శ్రీకృష్ణుడు యీ విషయమును చాల స్పష్టముగా చెబుతాడు. దానికి జవాబుగ అర్జునుడు 'కరిష్యే వచనం తవ' - నువ్వు చెప్పిందే నేను చేస్తానంటాడు. అయినా కృష్ణుడు యథేచ్ఛసి తథాకురు- నిర్ణయము నీదే అంటాడు అర్జునుడితో.

కనుక మీరు యెవఱిమీదనైన ఫలానాది చెయ్యమని యెక్కడ ఒత్తిడి తీసికొస్తే పక్షవాతము అనే సమస్య వస్తుంది. మీరు వారిమీద ఒత్తిడి తెచ్చారు అంటే అర్థము - మీరు వారి ఆలోచనలను మార్చికదా ఆచరణ చేయిస్తున్నది. అంటే యెదుటివారి ఆలోచనలమీద ఆధిపత్యము వహించారన్నమాట. ఎదుటివారి ఆలోచనలను బలవంతముగ మార్చే అధికారము ప్రపంచములో యెవఱికి లేదు. చాలామంది యేమంటారంటే 'గురువులు శక్తిమంతులుగదా! వారు బలంతముగా మాచేత గురువుల పనిచేయించకూడదా!' అని. గురువులు కచ్చితముగ అలా చేయించరు. చేయిస్తే యేమౌతుంది? పక్షవాతము వస్తుంది.

ఉదా॥ ఒకసారి వెంకయ్యస్వామికి పక్షవాతము వచ్చింది.

గురువులైనంతమాత్రాన ప్రకృతి నియమాలు మారవు. అలాఅని యీ విషయమును తెల్సుకుని భయపడ నవసరము లేదు. మీరు యితఋలకు యేదైనా చెప్పాలనుకుంటే వూరికనే సూచనగా చెప్పండితప్ప బలవంతపెట్టకండి. అందుచేతనే ఆధ్యాత్మికతలో యేమి చెబుతారంటే 16 సంవత్సరాలు దాటినతర్వాత పిల్లవాడిని స్నేహితుడిగానే చూడండి తప్ప బలవంతముగా వారిచేత యే పనీ చేయించకండి అని. మఱి వాడు మంచి దారిలోకి మారాలంటే యెలా? అలా వస్తాడు అని అనుకోవడము మూర్ఖత్వమే! అసలు మీరు వాడికి ఫలానాది చెయ్యమనిగాని లేదా యిది మంచిదని చెప్పడంవల్లనే వాడు చెడు దారిలోకి వెళుతున్నాడేమో! అన్నదిగమనించుకోండి. ఎందుకంటే మీకు ఆ పిల్లవాని భవిష్యత్తు తెలియదు. అయితే పైన చెప్పిన టెలిఫోన్ ఆపరేటర్‌లాగ మనకు సలహా యిచ్చేందుకు కేసీ లేడు. కనుక ప్రకృతి చెప్పినట్లే వినండి. అదే ఆ పిల్లవానికి మార్గదర్శనము వహిస్తుంది. ప్రకృతి చెప్పినట్లు వినే ధైర్యము వుండాలి.

పైన పక్షవాతము వచ్చిన పిల్ల యేమిచేసిందంటే మహాభారతకాలములో యితఋలకు బాధకలిగించే పౌడర్లు తయారుచేసి కావల్సినవారికి అందజేసేదిట.

అలాగే ఆహారమును దుర్వినియోగము చేయడమువలన కూడ అనేక రోగములు వస్తాయి. ఉదా॥ అలర్జీ. మీరు యే ఆహారము తింటే మీకు యెలర్జీ వస్తోందో గమనించుకోండి. మీకు ఆ ఎలర్జీ వచ్చిందంటే దానర్థము మీరు ఆ ఆహారపదార్థమును యేదో జన్మలో దురుపయోగము చేశారు అని. ఇప్పుడు ఆ ఆహారపదార్థమును దురుపయోగము చెయ్యడము ఆపేస్తే మీకు ఎలర్జీ పోతుంది. ఆ ఆహారము తినడము మానెయ్యనక్కర్లేదు. **కేవలము దాని దురుపయోగమును ఆపేస్తే చాలు.**

***Organismic Karma*** 1. Definition : Misuse of organs in one or more lives.

2. Indigestion since infancy : Was in the court of Louis xiii of France as an escort, protector and Wardrobe in-charge. Was very faithful, but had weakness of gluttony. In Persia the same weakness continued.

ఇవాళ ఱేపు ప్రపంచములో దాదాపు అందఱికి అఱిగకపోవడము అనే రోగము వున్నది. అందఱికి అది వున్నప్పుడు రాకుండ వుండటానికి మార్గమును .........

లూయిస్ ఫ్రాన్స్ అనే వ్యక్తి అఱిగకపోవడము అనే యీ రోగముతోనే కేసీ దగ్గఱకు వచ్చాడు.

*ప్రశ్న* : నాకు తిన్న ఆహారము యెందుకు అరగడంలేదు?

***కేసి జవాబు*** : 'నీకు విశ్వాసము అయితే వున్నది. అయితే నీలో సంపాదించినది దాచివుంచుకోవడము, దాన్ని తినడము అనే లోపము వున్నది. ఒక్క జన్మలోనేకాదు అనేక జన్మలోకూడ నువ్వు అదే తప్పు చేశావు. దానివల్లనే నీకీ రోగ మెచ్చింది'.

ప్రకృతి ప్రసాదించిన ఆహారమును దుర్వినియోగము చేస్తే అప్పుడు ప్రకృతి యేమి చేసింది? నువ్వు ఫలానా పదార్థము తినవద్దు అని చెప్తుంది. అంటే మీకు ఆ పదార్థము తింటే రోగము వస్తుందన్నమాట. ప్రకృతి చెప్పినమాట వినకుండా మీరు ఆ ఆహారమును తింటే కొంతకాలము తర్వాత మీరు ఆ పదార్థమును అస్సలు తినలేని పరిస్థితి కల్పిస్తుంది. అలాకాకుండా తినకుండా వుండినువ్వుగనుక సంయమనం పాటిస్తే కొంతవఱకు రోగనివారణ జరుగుతుంది. ఆహార సంయమనమును పాటిస్తే కడుపుమంట లాంటి అనేక రోగాలు పోతాయి. ఎవఱు యీ సూత్రమును పాటించినా యిదే నివారణోపాయంకనుక వారికి ఆ రోగము తగ్గుతుంది. భవిష్యత్తులో త్వరలో చాలామంది యీ కర్మకు ప్రభావితము కాబోతున్నారు.

***Symbolic Karma*** Definition : Suffering without an apparent organic defect.

మనము చాలాసార్లు యేదో తెలియని బాధపడుతూంటాము. వైద్యుడి దగ్గఱకు వెడితే నీకు వ్యాధి యేమీ లేదయ్యా! అని అంటాడు. కానీ బాధపడుతూంటాడు. చూడటానికి బానే వుంటారు. కానీ బాధ వుంటుంది. వైద్యుడి దగ్గఱకు వెళ్లినా నీకు యే రోగము లేదని చెబుతాడు. అతను బాగానే జీవిస్తూంటాడు. The Gurus say " Body is miniture world. Use it as a laboratory with Gita as a tool". దానిక్కారణము ఆధ్యాత్మిక గురువులు యేమి చెబుతారంటే - నువ్వు యే ఆహారము తింటే బాధపడుతున్నావో; దానిని దురుపయోగము చెయ్యడమువలన నీకు ఆ రోగము వచ్చింది. గనుక యిప్పుడు దానిని తినడము మానక్కఱ్లేదు కానీ దాన్ని దురుపయోగము చెయ్యకూడదు.

కొంతమంది వైద్యులు యేమి చెబుతున్నారంటే -

Psychosomatic organ language says - If a person cannot swallow and no organic defect found. There is something in the life situation which he cannot swallow.

శరీరములో లోపమేమి లేదు. కానీ ఆహారము తినలేకపోతున్నాడు. వైద్యుడు శారీరకలోపము లేదని చెబుతాడు. దానికి కారణము యేమి చెబుతాడంటే - నీ జీవితములో యేదో వున్నది. దాన్ని నువ్వు సరిచేసుకో! నీకు యేది మ్రింగుడుపడటము లేదో చూసుకో! అదే సరైపోతుంది అని.

మొదటి వుదాహరణ ః

choice of organ most appropriate. 1. Nauses - cannot stomach environmental factor.

2. Undernoushed - often emotionally starved. 3. Asthma -

1.Nauses - cannot stomach environmental factor.

పిల్లవాడు బడికి వెళ్లాలి. అదే సమయంలో కడుపునొప్పి వస్తుంది. బడి మానేసి యింట్లో వుంటాడు. మనము కార్యాలయానికి వెళ్లాలి. కడుపునొప్పి వస్తుంది. సెలవుపెట్టి యింట్లో కూర్చుంటాము.........ఇది కడుపుకి సంబంధించినది.

2. Undernoushed - often emotionally starved.

పిల్లలు మాట వినడము లేదండి! అని అంటూంటారు చాలామంది. దానికి కారణము మీరు మీ పిల్లలకు సరిపడినంత ప్రేమను పంచడము లేదు. అయితే మీరు మీ పిల్లలకు చాల ప్రేమను పంచిస్తున్నామని అనుకుంటున్నారు. ఇవ్వడం లేదు. మీరు చేసిన, చేస్తున్న తప్పును మీరు ఒప్పుకోగలగాలి. పిల్లవాడు ప్రేమరాహిత్యంతో బాధపడుతున్నాడు. మీరు వారు అడిగినవన్నీ సమకూరుస్తున్నారు. అయినా పిల్లలలో ప్రేమరాహిత్యము అనేది యేర్పడుతున్నది.

ఉదా॥ మీ పిల్లవాడిని మీ వూరిలోనే వుంచి చదివించకుండా వేఱొచోటుకి పంపించి హాస్టల్‌లో వుంచి చదివిస్తున్నారు. హాయిగా యింట్లో తల్లిదండ్రుల వద్ద వుండి చదువుకోవాల్సిన పిల్లవాడిని వేఱొ వూరికి పంపించి చదివిస్తున్నారు. మీరు అలా యెందుకు చేస్తున్నారంటే, దానికి కారణము యేమిటంటే నీకు ప్రేమయొక్క శక్తి తెలియదు గనుక. అందుకే పరిపూర్ణ ప్రేమను పంచే గురువులు కావల్సివస్తోంది. గురువు ప్రేమస్వరూపుడు. ఆయన దగ్గఱ ప్రేమ వుంటుందేతప్ప ప్రేమరాహిత్యము వుండదు. ఆయన మీకు తన ప్రేమభావనలను అందిస్తున్నాడు. కనుక గురువులను ఆశ్రయిస్తున్నారు. పైగ కొందఱు వ్యక్తులు చివఱకు గురువులకి లేదా దగ్గఱి వ్యక్తులకుకూడ తమ బాధలను చెప్పుకోవడానికి సిగ్గుపడతారు. అలా సిగ్గుపడవల్సిన అవసరము లేదు. అలా చెప్పడమువలన మీలోపల అణాగారివున్న భావసంవేదనలు బయటకు వస్తాయి. బాధ పోతుంది. అప్పుడు మీరు హాయిగ వుంటారు.

ప్రశ్న : అణగారివున్న భావసంవేదలను వెలికితీసి దానినుండి ముక్తి పొందడ మెలా?

**కేసి జవాబు :** 'నీకు యెవఱిమీద కోపమున్నదో వారి చిత్రపటమును నీ తలగడతొడుగు మీద పెట్టకో! అది మాస్తుందికదా! అప్పుడు ఆ తలగడతొడుగుని బాగ వుతికి, ఆరేయి. దానితో మీకు ఆ వ్యక్తి మీదున్న ఆ వ్యతిరేక భావపరంపర పోతుంది. నువ్వు బాగైపోతావు.

అలా అయినవారున్నారు. ఈ అణగారిన భావపరంపరకూడ ఆహారము పచనంకాకుండా వుండేందుకు కారణ మౌతుంది. మీ భావరాహిత్యలేమి రోగము రావడానికి కారణమౌతుంది. ఆ భావపరంపరను బయటకు పంపించాలి. పంపించాలంటే వాటిని యెవఱికో ఒకఱికి చెప్పాలి. పూర్వకాలము విద్యార్థి యే తప్పు చేసిన గురువు దగ్గఱకు వెళ్లి చెప్పేవాడు. గురువు యేదో పరిష్కారమార్గమును సూచించేవాడు. ఆ విద్యార్థి దాన్ని పాటించి ఆ బాధనుండి ముక్తి పొందేవాడు. ఆ గురువుకూడ ఆ రహస్యాలను యెవఱికి చెప్పేవాడుకాదు.

కనుక పిల్లలకు అనారోగ్యము రావడానికి, మీ మాట వినకపోవడానికి కారణము యేమిటంటే మీరు వారిని సరిగా ప్రేమించకపోవడము. మీరు వారితో యెందుకు ప్రేమగ వుండలేకపోతున్నారంటే దానికి కారణము మీ పిల్లలకు యేది మంచిదో మీకు తెలియదు. వారు యేమి కోరుకుంటున్నారో తెలియదు. వారి భవిష్యత్తు యేమిటో తెలియదు. వారి జన్మపరంపర మీకు తెలియదు. అది తెలిస్తేనేగదా మీరు వారికి మర్గదర్శనము చెయ్యగలిగేది.

***Asthma*** - You cannot press the life out of the others, without seeming at times to have it pressed out of oneself.

ఇతఱులకి వూపిరాకుండా చేస్తే నీకు వూపిరాడదు. ఈ జన్మలో నీకు ఆస్మా లాంటి రోగాలు వస్తాయి. దానికి నువ్వు పూర్వజన్మలలో యేమి చేసివుంటావో గమనించుకో!

Symbolic karma 1. Deaf - You had closed your ears to those who pleased.

2. T.B., Muscular atrophy - Result of what you built in your life and the life of others in other experiences.

1. Deaf - You had closed your ears to those who pleased.

చెవుడు రావడానికి కారణము యితరులు మీకు యేదన్నా చెప్పాలని వచ్చినప్పుడు మీరు వినకుండ నిర్లక్ష్యము చేయడము.

ఈనాటి తల్లిదండ్రులు యీ కోవకే చెందుతారు. ఎందుకంటే పిల్లలకున్న బాధలు తల్లిదండ్రులకంటే ముందు మిగతావారికి తెలుస్తాయి. లేదా ఒక్కోసారి అసలు వారికి తెలియకపోవచ్చు. మీరు అలాంటి తల్లిదండ్రులుగా తయారయ్యారు. వారి సమస్యలను తల్లిదండ్రులుగా మీరు వినరు. పట్టించుకోరు. ముసలితనంవలన చెవుడు రావడం లేదు. మీరు యితఱుల మాటలు వినకపోవడమువలన చెవుడు వస్తోంది. పూర్వకాలములో 90 సంవత్సరాలు వచ్చినా కళ్ల చూపు బావుండేది. చెవులు వినిపించేవి. కాళ్లు చేతులు పనిచేసేవి. ఎందుకంటే వారు పిల్లలు లేదా చుట్టుప్రక్కలవారి సమస్యలకు యెప్పుడు సరిగ స్పందించేవారు. ఎదుటివారి బాధను కళ్లతో చూసినప్పుడుగాని, లేదా చెవులతో విన్నప్పుడుగాని దానికి స్పందించేవారు. తమకు తోచిన బాధానివారణామార్గమును సూచించేవారు.

ఇదివఱకు కాలములో చలనచిత్రములో ఒక పాత్రను వదిలించుకోవాలంటే ఆ పాత్రకు క్షయరోగము వచ్చేది. దానితో అతను చనిపోయేవాడు. ఆ పాత్ర తొలగిపోయేది. కానీ యీనాడు క్షయరోగమును నివారించవచ్చు. చలనచిత్రములు అనేవి మన ప్రారబ్ధకర్మను సూచిస్తుంటాయి. కనుకనే అవి పిల్లలనేకాదు అందఱిని ఆకర్షిస్తాయి.

మనకు వచ్చిన ప్రేమరాహిత్యము లేదా అణగారిన భావసంవేదనలు లేదా రోగము చలనచిత్రము చూడటంవలన పోతుంది. చలనచిత్రములో క్షయరోగ మొచ్చిన పాత్రను తిరిగి బ్రతికించాలంటే ఆ వ్యక్తియొక్క రిపోర్ట్ తారుమారయ్యింది అని చూపించేవారు. దానితో ఆ పాత్ర తిరిగి బ్రతికేది. ఈ విషయము ద్వారా మనము యేమి అర్థము చేసుకోవచ్చునంటే - భౌతికజగత్తులోనుండి బయటపడటానికి అనగ మరణించడానికి కారణము ఒకానొక కర్మ. ఆ కర్మ చెయ్యకుండా వుంటే నీకు అసలు రోగమే రాదు. రోగము రాకుండ వుండటమేకాదు నువ్వు అమరుడివైపోతావు. కర్మసిద్ధాంతము యెప్పుడు చెప్పడానికి సులభముగానే వుంటుంది. కాని అభ్యాసములో పెట్టాలంటేమాత్రము కష్టము!!

***__Bed wetting__*** - Punished witches by ducking them in pool or something similar.

కొందఱు 14 సంవత్సరములు వచ్చిన ప్రక్క తడుపుతారు. దీనికి కారణము యేమిటంటే- పూర్వకాలములో రాజులు ఒకరకం తప్పుచేసినవారిని ఒక మంచానికి కట్టేసి వారిని నీటిలో ముంచడం తీయడం, ముంచడం తీయడం అనే శిక్ష వేసేవారు. ఒక పిల్లవాడు అలాంటి శిక్షను అమలు చేయడంవలన యీ జన్మలో 14 సంవత్సరాలొచ్చినా ప్రక్క తడుపుతూండేవాడు.

దీనికి నివారణోపాయముగా గురువులు యేమి చెప్పారంటే 'స్వస్తి ప్రజాభ్యః' అనే మహాకామనను భావనాత్మకముగ ప్రతిదినము మూడుసార్లు చేయమన్నారు.

మనకి న్యాయంగా పరిపాలించే ధర్మాత్ముడైన వ్యక్తి రాజుగా రావాలి. అయితే నిజంగా న్యాయబద్ధంగా పరిపాలించే రాజు వస్తే మనము బ్రతకలేము. ఎందుకంటే అన్ని పనులు సరిగ్గా చెయ్యాలి. లేకుంటే శిక్ష పడుతుంది. అన్ని పనులు సమయానికి సరిగ చెయ్యాలి. అంటే ఎమర్జెన్సీ అన్నమాట. నియమాల ప్రకారము జీవించడమే యెమర్జెన్సీ అంటే. ఆ నియమాల ప్రకారము మనము యెప్పుడైతే బ్రతకగలుగుతామో; అప్పుడు మనము యేది కోరుకుంటే అది వస్తుంది. స్వస్తి ప్రజాభ్య పరిపాలయన్తాం.... న్యాయముగ పరిపాలించే రాజు రావాలి అని నిజంగా కోరుకుంటే వస్తాడు. కర్మసిద్ధాంతం అదే చెబుతుంది. అందుకని మహాకామనను భావనాత్మకంగ చెయ్యమంటున్నది.

***__Anemia__*** - Seized con దీనికి కూడ నివారణోపాయముగా గురువులు యేమి చెప్పారంటే "స్వస్తి ప్రజాభ్యః " అనే మహాకామనను చేయమన్నారు. కర్మసిద్ధాంతము అదే విషయమును చెబుతుంది.

మనకి న్యాయంగా పరిపాలించే వ్యక్తి రాజుగా రావాలి. అయితే నిజముగా న్యాయబద్ధంగా పరిపాలించే రాజు వస్తే మనము బ్రతకలేము. ఎందుకంటే అన్ని పనులు సరిగ్గా చెయ్యాలి. సమయానికి చెయ్యాలి. న్యాయముగ పరిపాలించే రాజు రావాలి అని యెవఱు కోరుకోవాలి? నువ్వు నేను కోరుకుంటే సరిపోదు. ఒక సమూహము కోరుకోవాలి. సైనికులు సవ్యముగా యుద్ధము చేస్తే చాలు. గెలుస్తాము. అలాగే కర్మసిద్ధాంతము చదువుకుంటున్న మనమైనా యీ కోరికను ప్రతిదినము అనుకోవాలి. మహాకామనను భావనాత్మకంగా ప్రతిదినము కోరుకోవాలి.

కాలేవర్షతు పర్జన్యః పృథ్వీసస్యశాలిని - భావనాత్మకముగ అనుకుంటే తప్పకుండ పర్జన్యముతోకూడిన వర్షము కురుస్తుంది. మంత్రవిజ్ఞానముతో ప్రపంచమునుకూడ మార్చవచ్చు. భావనాత్మకంగ సవ్యమైన పదములను వుపయోగిస్తే ప్రపంచము తప్పక మారుతుంది. చేసినప్పుడు కేవలము వుచ్చారణ చేద్దాంలే అన్నట్లుకాకుండ భావనాత్మకంగా చేస్తే ఫలితము యింకా బావుంటుంది. మహాకామనను చేయడంవలన అది మీకున్న అనేక కర్మబంధాలను తొలగిస్తుంది. మీ జీవితము మొత్తము మారిపోతుంది. అయితే వ్యక్తిగతంగా చేసేకంటే సామూహికముగ చేస్తే వచ్చే ఫలితములు అద్భుతముగ వుంటాయి. కర్మసిద్ధాంతమునుకూడ తెల్సుకుని చేస్తే; మీ జీవితాలే కాకుండ; మన భూగ్రహము యొక్క జీవితముకూడ మారిపోతుంది. అప్పుడు యీ రోగాలు వుండవు. ఉదా॥ క్యాన్సర్, బి.పి. మొదలగునవి వుండవు.

***Bed Wetting :*** Punished witches by ducking them in pool or something similar.

***Anemia:*** Seized control ruthiessly and caused much blooashed

***Cases of polio*** : Scornful laughter at the weakness of those for a cause.

***Over weight :*** Rediculed those less nimble than herself.

***Cases of polio*** : Scornful laughter at the weakness of those for a cause.

***Bed Wetting :*** Punished witches by ducking them in pool or something similar.

పోలియో : ఇతఋల బలహీనతలను యెత్తిచూపిస్తే పోలియో వస్తుంది. ఇదివఋకు కళాశాలలో, బడులలో యెవ్వరైనా యేదైనా పని సరిగ్గా చెయ్యకపోతే వారిని వెక్కిరించేవారు. లేదా ఫలానా పని చెయ్యమని బలవంతపెట్టేవారు. దాన్నే ర్యాగింగ్ అంటారు. అలా చేయడమువలన పోలియో వస్తుంది. ఇప్పుడు ర్యాగింగ్ అనేది చాలావఋకు తగ్గుముఖము పట్టింది. దానితో పోలియోకూడ చాలావఋకు తగ్గుముఖము పట్టింది. ఆ మార్పుని గమనించుకోండి. కనుక పోలియోని నివారించడానికి వాక్సిన్స్ అవసరము లేదు. ఈ తప్పు చెయ్యకుండ వుంటే చాలు. పోలియో నివారింపబడుతుంది. దానికి - అపుత్రాః పుత్రిణస్సన్తు పుత్రిణఃస్సన్తు పౌత్రిణః నిర్ధనా సధనా జీవన్తు శరదామ్ శతమ్ -అనే కోరికను మీరు భావనాత్మకముగ నాటుకుంటే పోలియోవున్న పిల్లలు జన్మించరు. నాటుకున్నదేగదా కోసుకునేది! ఈ కోరికను కోరుకుంటే మిగతావారు యేమి కోసుకుంటారోగాని; మీరు మాత్రము చక్కని సంతానమును పొందుతారు అనుటలో సందేహములేదు. ఎందుకంటే మీరు అదే నాటుకున్నారుగనుక.

***Over weight :*** Rediculed those less nimble than herself.

నీకంటే చుఋకుగా లేనివారిని చూసి వెక్కిరిస్తే నీ శరీరపు బరువు పెరుగుతుంది.

Gloried in seeing the suffering of other faith.

ఒక ప్రమాదములో ఒక వ్యక్తికి స్పైనల్‌కార్డ్ దెబ్బతిని నాడులు, నరములన్నీ తెగిపోయాయి. మిగతావారు మాత్రము బాగానే వున్నారు. కేవలము యీ వ్యక్తిమాత్రమే అంతటి దుర్ఘటనకు లోనయ్యాడు. తర్వాత అతను వీల్‌ఛైర్‌కి అంకితమయ్యాడు. దీనికి కారణము యేమిటంటే - ఇతఋలు బాధపడుతుంటే చూడటమే!!

పూర్వకాలము రోమన్‌లో ఒక రకమైన తప్పు చేసినవారికి శిక్షగా వారికి మరణశిక్ష వేసేవారు. వారిని గ్రేడియేటర్స్ అనేవారు. అయితే వారిని కారాగారంలో బంధించకుండా ఒక సింహ మున్న గదిలోకి సింహమునకు ఆహారంగా పంపేవారు. అది ఆ వ్యక్తిని చంపేసి తినేసేది. ఆ శిక్షను అమలుపరుస్తుంటే చూడటానికి అందఋ వచ్చేవారు. అలా చూసి ఆనందించినవారు తర్వాతి జన్మలో అనేక శారీరిక లోపాలకు గురయ్యారు. అయితే యిది కొందఋకి మంచి దయ్యింది. ఎవఋకి? క్రైస్తవమత అనుయాయులకి. (దీనికి వివరణ తర్వాత వస్తుంది) అందుకని మీరు ఆనందించేటప్పుడు లేక నవ్వేటప్పుడు దేనికి నవ్వాలో, దేనికి ఆనందించాలో ఆలోచించుకోండి!! తస్మాత్ జాగ్రత్త!!!

Behind the veil of incidents THE LAW works. Mahakamana in karmic effect.

ప్రమాదము జరిగితే కొంతమంది చనిపోతారు, కొంతమంది గాయపడతారు...... కనుక ప్రమాదము అనేది కేవలము ఒక కర్మపరిపక్వతమాత్రమే! అది కర్మసిద్ధాంతము అనే మాలలో ఒక పూస లాగ సంఘటిల్లుతుంది.

ఈనాడు మనము ప్రపంచములో ఒకే ప్రపంచమునకు వచ్చేశాముకదా! అలాగే ఒకే ధర్మము - దేహమే దేవాలయము. ఇంక కావల్సినది యేమిటంటే ఒకే భాష! అదే కర్మభాష. .

దీనికి నివారణోపాయము యేమిటంటే 'నువ్వు కరుణతోను, దయతోను వుండు. నీ పరిధిలోకి వచ్చి, నీతో సంబంధము పెట్టుకోవాలనుకునేవారందఱు ఆనందముగా వుండాలని కోరుకో!!

ప్రమాదము జరిగి వీల్‌ఛైర్‌లో వున్నాడు కనుక అతను మంచివాడే. అయితే చెడ్డవాడుకూడ. ఎందుకు? ఇతఱుల బాధను చూసి నవ్వాడు. అతను యేదో జన్మలో ఆ తప్పు చేసివుండవచ్చు. కర్మసంబంధంలో యెవఱు నీ దగ్గఱకు వచ్చిన అతనికి నువ్వు యేదైనా యివ్వు లేదా అతని దగ్గఱ్నుండి యేదైనా తీసుకో! అయితే ఆ పనిని సంతోషముగ చెయ్యండి. ఇచ్చేదేదో సంతోషముగ యివ్వండి.

ఉదా॥ పిల్లవాడు నూటికి 80 మార్కులు తెచ్చుకుని తల్లిదండ్రులకు చూపిస్తే ఆ! వచ్చాయిలేరా 80 మార్కులు. 86 తెచ్చుకో! అంటారు. ఎంతమంది తల్లిదండ్రులు యీ మాటను అంటారో!! కర్మసిద్ధాంతం ప్రకారము మీకు యేమి జరుగబోతోందో తెలియదు. మీకు, మీ రుపయోగిస్తున్న ప్రతిపదంయొక్క శక్తి తెలియాలి. ఒక్క మానవజాతికి తప్ప మాట్లాడే శక్తి యింక యే యితఱ ప్రాణికి లేదు. మనిషికి ఆ విశేషశక్తి వున్నది. అయితే మనిషి దాన్ని దురుపయోగము చేసుకుంటున్నాడు. వాచ్ఛక్తి దురుపయోగ మనే యీ మహాపాపంనుండి బయటపడటానికి మహాకామనను మూడుపూటలో అనుకుంటూ వుంటే చక్కని ఫలితాలను పొందుతారు. ఎంత మంచిని మీరు నాటుకుంటున్నారో మీరసలు వూహించగలరా! ఒక్కసారి దానిలోని భావమును ఆలోచించండి. ఇంతకంటే మంచి కోరికను మీరేమి కోరుకుంటారు?

JUDGE NOT THAT YE BE JUDGED : ఎప్పుడు యెవఱిమీద వంకలు పెట్టకండి. మీరు సరదాకి అనే మాటలే మీకు చెడును చేస్తాయి. కర్మసిద్ధాంతము ఆ వంకలను, హాస్యపు మాటలను యెటు తీసుకువెడుతుందో! కర్మసిద్ధాంతము ప్రకారము మీకు యేమౌతుందో మఱి! కర్మసిద్ధాంతముయొక్క నియమము మీకు అర్థము కావాలి. అది అర్థమైతే మీరు చాల జాగ్రత్తగా జీవిస్తారు. అసలు అలా జీవించాల్సివస్తుందికూడ. విద్యుత్తునుగురించి తెలియనివాడు దాని దగ్గఱకు వెళతాడు. ముట్టకుంటాడు. షాక్ కొడుతుంది. అయితే దానిని గురించి తెల్సినవాడు దూఱముగా వుంటాడు. కర్మసిద్ధాంతము అర్థమైతే యెలా జీవించాలో తెలుస్తుంది. అదే చెబుతున్నాడు యిక్కడ.

Generalization Karma is a psychological law and acts primarily in psychological realm, the physical circumstances being the means whrerby the psychological purpose is fulfilled. Thorefore the reversal or reaction on the physical plane is not exact, but only approximate; Of a psychological plane, the recersal us more exact.

కర్మకు నిర్వచనం చెబుతూ - భావము అనేది మనస్సుకు సంబంధించినదేగాని భౌతికజగత్తుకు సంబంధించినది గాదు. తల్లి చాల ప్రేమతో వెధవా! అంటుంది. వేరువరో కోపంతో వెధవా అంటాడు. కోపంతో అన్నవాడిని చాచి లెంపకాయ కొట్టాలనిపిస్తుంది.అమ్మ అంటే? తల్లిని యింకా ప్రేమించాలనిపిస్తుంది. కనుక భాష లేక పదాలు అనేవి అంత ముఖ్యం కాదు. భావమే చాలావఱకు ముఖ్యము. భావ నేది మనస్సుకు సంబంధించినదేగాని భౌతికజగత్తులో యెలా పనిచేస్తుంది అన్నది ముఖ్యంకాదు. మానసికంగ యెలా పనిచేస్తుంది అన్నది ముఖ్యం. కర్మకి నిజమైన నిర్వచనము యిదే.

పక్షవాతము వచ్చింది. ఆరోగ్యము మనిషి శరీరంమీద భౌతికముగా కనిపిస్తుంది. అయితే ఆ రోగము రావడానికి కారణము యేమిటి? ఏ మానసిక వుద్దేశ్యపూర్తికొఱకు ప్రకృతి నీకు ఆ రోగమును ఆపాదించినది అంటే; పూర్వజన్మలలో యెప్పుడో యెదుటివారి లోపాలను యెత్తిచూపించారు. వారి స్వేచ్ఛను మీరు తీసేసేవారు. వారు బాధపడుతుంటే చూశారు. అప్పుడు ప్రకృతి యేమి చేసింది. రోగాన్ని నీ శరీరంమీద ఆపాదించినది. ఇప్పుడు రోగముతో బాధపడుతున్నారు. ఎదుటివారు యెంత బాధపడుతున్నారు అనే విషయము మీకు అర్థము కావడానికి, ఆ విషయమును మానసికముగా అర్థము చేసుకోవడానికి మీకు యీ జన్మలో పక్షవాతము వస్తుంది.

Generalization- 1. S - Social Environment 2. N - Natural Environment 3. B - Body

ఇక్కడ మూడురకాలైన కర్మ లున్నాయి.

***1. శరీర దురుపయోగము*** : శరీరమును దుర్వినియోగము చేస్తే యే భాగమును దుర్వినియోగము చేశావో ఆ భాగమునకు కచ్చితముగ రోగము వస్తుంది.

ఉదా॥ ఎక్కువగ తినడము : దీనివలన అఱగకపోవడము అనే వ్యాధి వస్తుంది.

చాలామంది బాగ తిన్నాకూడ బరువు పెరగరు. అలాంటివారు బరువు యెలా పెరుగుతాము? అని అడుగుతారు. వారికి బరువు పెరగడ మవసరం. ఈ బరువు పెరగకపోవడ మనేది శరీర దురుపయోగానికి సంబంధించిన రోగము. తర్వాత సహజప్రకృతి. ప్రకృతిలో మీరు దేనికి సంబంధించిన పనులు అభివృద్ధి చేశారో; ప్రకృతిలో మీకు దానికి సంబంధించిన ప్రతిఫలాలు వస్తాయి.

ఉదా॥ మొక్కలకు నీరుపోయడము. ప్రతిదినము క్రమముతప్పకుండా మొక్కలకు నీరుపోస్తున్నారు. అలా చేయడమువలన శరీరములోని కొన్ని నాడులు స్పందిస్తాయి. అలా కదిలిన, స్పందించిన ఆ నాడులకు సంబంధించిన దానిలో మీకు సంపద లభిస్తుంది.

కొంతమందికి మంచి ఱాళ్లు సేకరించే అలవాటుంది. వారికి శరీరములో ఖనిజాలకు సంబంధించిన అభివృద్ధి అనే ప్రతిఫలము ప్రకృతినుండి మంచిగా వుంటుంది. అందుకని మన పెద్దవారు యేమి చెప్పారు? మొక్కలకు నీరు పోయమన్నారు. ముఖ్యముగా తులసి మొక్కకి ప్రతిదినము నీరు పోయమన్నారు. ఈ దృష్టితోనే అలా చెప్పారు. ఈనాడు వాతావరణము యెలా వున్నదో మనకు తెలుసుకదా? తులసి వాతావరణమును బాగుచేయడానికి బాగ వుపయోగపడుతుంది. అందుకని మీరు ప్రతిదినము తులసిమొక్కలో నీరు పోయండి.

***2. సోషల్ ఎన్విరాన్‌మెంట్*** : దురదృష్టవశాత్తు పట్టణాలలో అసలు యిది లేదు. పట్టణాలలో వున్నవారికి చుట్టుప్రక్కల యేమి జరుగుతోందో యెవ్వఱికి తెలియదు. ప్రక్కింటివారి పేరే తెలియదు. అయితే పల్లెలలో సోషల్ ఎన్విరాన్‌మెంట్ వున్నది. పట్టణాలలో చాలామంది వుపాధ్యాయులకి వారి తోటి వుపాధ్యాయుల యిల్లు యెక్కడున్నదో కూడ తెలియదు. పల్లెటూళ్లలో అయితే వారు యెవఱి చిరునామా అడిగినా చెబుతారు. పట్టణాలలో యీ సోషల్ ఎన్విరాన్‌మెంట్ లేకపోవడమువలన యేమైంది? ఒంటరి జీవితమును యిష్టపడుతున్నారు. ఎవఱితోను యెవఱు కలిసి వుండాలనుకోవడము లేదు. మన కుటుంబాలలో యిది యీనాడు జరుగుతున్న ఒక గమనించదగిన విషయము.

చాలామంది యీ ఆధ్యాత్మిక తరగతులు అవన్నీ యెందుకండి? మీరు ఒక వృద్ధాశ్రమం పెట్టండి. మేము దానికి కావల్సిన నిధులను సమకూర్చిపెడతాము.అయితే ఒక షరతు-మా తల్లిదండ్రులను అక్కడ చేరుస్తా మని అంటారు గురువులతో. వృద్ధాశ్రమ ముంది అంటే అర్థ మేమిటో తెలుసా? నువ్వొక బాధ్యతారహితమైన సాంఘిక జీవివి అని. సోషల్ ఎన్విరాన్‌మెంట్ పట్ల నువ్వు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించావు. ఈ విషయం యెవఱికి అర్థము కావడం లేదు. నువ్వు నీ తల్లిదండ్రులు నీతో వుండాలని కోరుకోవడంలేదు. దానికి కారణ మేమిటో తెలుసా? ఆ తల్లిదండ్రులు తప్పుగ ప్రవర్తించారు. కర్మసిద్ధాంతంలో వారు నాటుకున్నదే కోసుకున్నారు. అయితే వారు తప్పు చేశారని నువ్వు యీనాడు వారిని వృద్ధాశ్రమాలకి పంపిస్తే ఱేపు నీకుకూడ అదే గతిపడుతుంది. కనుక వృద్ధాశ్రమమనేది సమాజంపట్ల మన కర్మను లేదా బాధ్యతను మనం సరిగా నిర్వర్తించడములేదు అని సూచిస్తోంది. సమాజములో యిలాగ తప్పు జరుగుతోంది.

ఇంతవఱకు మనిషి మాటలలో, చేతలలో, కర్మలలో- సమాజముపట్ల యెలా జాగ్రత్తగా వుండాలో చెప్పబడినది. ఇదంతా ఋణాత్మకమైన విషయము. అయితే కర్మలో కొన్ని ధనాత్మకమైన విషయములుకూడ వున్నవి.

Positive Karma A favorable environment, a healthy body are consequences of good karma. Personal beauty is likewise a positive karma consequence.

మీరు అందముగ వుండటానికి యే కర్మ చెయ్యాలో తెల్సుకుంటే అప్పుడు ఆ కర్మను చెయ్యడమువలన మీరు అందముగా తయారౌతారు.

Model with unusually beautiful hands performed menial and distasteful tasks with her hands in a previous incarnation as a recluse in a selfless dedication and sercvice.

అందగత్తెలకి అంత అందము యెలా వస్తుందంటే - వారు తమ చేతులతో యితఋలకి సహాయం చెయ్యడము, పరిసరములను శుభ్రము చెయ్యడము అనే పనిని చెయ్యడమువలన. ఈ సిద్ధాంతమును అనుసరించే యీనాడు రహదారులను శుభ్రము చేస్తున్నవారంతా భవిష్యత్తులో అందగత్తెలుగా తయారౌతారు. దీన్ని మీరు కర్మసిద్ధాంతముయొక్క ఒక తథ్యముగా గ్రహించవచ్చు. ఈనాడు కొంతమంది రచయితలు వ్రాస్తున్న నవలలు యీ కర్మసిద్ధాంతమును ప్రతిపాదిస్తున్నాయి. ఉదా॥ మల్లాది వెంకటకృష్ణమూర్తిగారు వ్రాసిన జయం నవల యీ కర్మసిద్ధాంతముమీద ఆధారపడి వ్రాసినదే! కనుక రచయితలు వ్రాసిన విషయములను ఆచరణలో పెడితే తప్పకుండా సత్ఫలితములను పొందగలరు.

ఒకసారి ఒకాయన కేసీ దగ్గఋకు వచ్చాడు. ఈ జన్మలో ఆయన ఒక దేశానికి ప్రధానమంత్రి. ఆయన చేతులను చూసిన కేసీ **'ఆయన యెంత రుచిగ వంటచేసి, అందఋికి ప్రేమతో వడ్డించాడు!!'** అన్నాడు. ఈ జన్మలో ప్రధానమంత్రిగ పుట్టిన వ్యక్తి గతజన్మలో ఒక పలహారశాలలో పనిచేశాడు. ఆహారమును రుచిగ వండి వచ్చినవారికి ఆ ఆహారమును యెంతో ప్రేమగా పెట్టేవాడు. దాని ఫలితముగ యీనాడు ఆయన చేతులు యెంతో అందముగ నిర్మించబడ్డాయి. అంతేగాక ఒక దేశమునకు రాజయ్యాడు.

నిత్యజీవితములో మీరు యెలా వడ్డిస్తున్నారో గమనించుకోండి. ఏంటి అన్నము వడ్డించి యెంతసేపయ్యింది? వెధవా! ఇంకా రావేంటి? అని తిడుతూ పెడుతుంటే మీరు చేస్తున్న ఆ తప్పును సవరించుకోండి. ఎందుకంటే మీరు అలా చేయడంవలన ఒక దేశమునకు రాజయ్యే అవకాశమును కోల్పోతున్నారు అన్న విషయము మీకు తెలియడము లేదు. కర్మసిద్ధాంతమునకు సంబంధించి చెప్పిన సూత్రము లన్నీ విజ్ఞానపరంగా అందించబడినవే. కనుక వాటిని ఆచరించి చూడండి. అయితే యివన్నీ ఒక్కరోజులో వచ్చేవా! రావు. ఎందుకంటే మీ సంచితకర్మ యెంతుందో తెలియదుగా! అయితే మనకు సంచితకర్మ చాలా తక్కువ వుండివుంటుంది. ఎందుకంటే గురువుగారి ప్రణాళికలో పాలుపంచు కుంటున్నాము కనుక. అయితే ప్రారబ్ధకర్మమాత్రము యెంతుందో తెలియదు.

సేవ చేస్తున్నప్పుడు, శుభ్రపరస్తున్నప్పుడు చేసే పనిపట్ల స్వార్థములేని సమర్పణ, సేవాభావము వుండాలి. అలా వున్నప్పుడు కర్మసిద్ధాంతము చెప్పిన ఫలితములు తప్పక వస్తాము. కనుక రహదారులను బాగుచేస్తున్నవారందఋ రాజులౌతారు అన్నది తప్పు. చేస్తున్న పనిపట్ల సేవాభావము, సమర్పణ ముఖ్యము. అది వుంటేనే వారు సత్ఫలితములను పొందగలరు. ఈనాడు యే గురువు ఆశ్రమానికి వెళ్ళండి. అన్నిచోట్ల సేవమీద బాగ ఒత్తిడినిస్తున్నారు. ఎంత సేవ చేస్తే నువ్వు అంత అందగాడివౌతావు/అందగత్తెవౌతావు అన్న విషయము గుర్తుంటే, బ్యూటీపార్లర్స్ అన్నీ మూసేసి అక్కడికి వెళ్లేవారందఋ సేవ చేస్తే చాలు!

THE REINCARNATION PRINCIPLE RESOLVES THE WILL OF GOD.

చాలామంది మాకు అనేక కష్టములొచ్చాయి. చూడు భగవంతుడు మమ్మల్ని యెంత బాధపెడుతున్నాడో అని అనుకుంటారు. భగవంతుడేమి బాధపెట్టడములేదు. నువ్వు చేసిన పనులవలన నిన్ను నువ్వు బాధపెట్టుకుంటున్నావు.

నీ జీవితములో ఆనందమును యెలా పొందవచ్చు? నువ్వు చేసే పనులవలన. నువ్వు యే పనులు చెయ్యాలి. సేవ చెయ్యాలి. మీరు యెంత సేవ చేస్తే అంత ఆనందముగా, సుఖముగా జీవించగలరు.

## ***Karma in Suspension***

1.Egos must wait for a time and place appropriate to its karma. (Atlanteans had more efficient techniques than mow. Will they misuse again or did they learn the lesson?

2. Rhythmic alterations of group of souls. Also explain different groups as political, mafia, scientists etc. 3. To develop needed strength and qualities to face karmic obligations.

4. Freedom to choose is always there.

Payment of debts and cancellation of debts.

సంచితకర్మ. ఇది జాగ్రత్తగా అర్థము చేసుకోవాలి. ఇవాళ మనము యేదో చేస్తున్నాము. ఱేపు అది ప్రారబ్ధకర్మగా మారుతుంది. దానివలన మఱ్నాడు మనకు యేమైనా అవ్వవచ్చు. ఎందుకంటే మనం చేసిన కర్మ పట్ల, దాని ఫలితముపట్ల మనకు అవగాహన లేదుగాబట్టి! ఇవాళ మీరు చేసిన ఋణాత్మకమైన కర్మవలన ఱేపు మీకు యేదో కీడు జరుగవచ్చు. చిన్నప్పుడు చాలా ఆనందంగా జీవించేవాడిని. అనుకోకుండా పెళ్లయ్యాకనో లేదా వుద్యోగ మొచ్చిన తర్వాతనో లేదా యింకోటేదో చేసిన తర్వాతనో మాకు యీ బాధలు మొదలయ్యాయండి అని చాలామంది వాపోతూంటారు. బాధలు ఆ ఫలానా పనిచేసినప్పటినుండే యెందుకు మొదలయ్యాయి? అన్న ప్రశ్న రావాలి. దీనికి సమాధాన మేమిటంటే నువ్వు యెంతో కొంత ప్రారబ్ధకర్మ నీ వెంట తెచ్చుకున్నావు. అది అలా వ్రేలాడుతున్నది. సరైన సమయ మొచ్చినప్పుడు బ్రద్దలయ్యింది. దానితో కష్టసుఖాలు మొదలయ్యాయి. ఎలా బ్రద్దలవుతోంది అన్నదానికి క్రింద సమాధానము న్నది.

1Egos must wait for a time and place appropriate to its karma. (Atlanteans had more efficient techniques than mow. Will they misuse again or did they learn the lesson?

1. అట్లాంటియన్ కాలములో పుట్టినవారు తిరిగి యీనాడు ప్రపంచములో జన్మతీసుకుంటున్నారు. అట్లాంటిక్ అనే ద్వీపము వుండేదిట. అక్కడ యీనాడున్న విజ్ఞానముకన్న అనేకరెట్లు అభివృద్ధి చెందిన విజ్ఞానము వున్నది. ఈనాడు భారతభూమిలో పుట్టిన ఆత్మలు, ఆ ద్వీపములో అప్పుడు మనుగడ సాగించిన ఆత్మలు. అయితే వారు చేసిన పిచ్చిపనుల వలన ఆ విజ్ఞానము నాశనమైపోంది అని అంటారు. అప్పుడు అక్కడ యీనాడున్న విద్యుశ్ఛక్తికన్నా, చాలా యెక్కువ స్థాయిలో వున్న విద్యుత్తు వుండేదిట!

2. పంచతత్త్వములను అట్లాంటియన్‌కాలములోనివారు చాలా బాగ వుపయోగించుకోగలిగేవారుట!

3. వారి దగ్గఱ ఒక స్ఫటికలాంటిది వుండేదిట. దాన్ని అలా అంతరిక్షములో యెక్కడో వ్రేలాడదీశారుట. దానివలన ఆ గ్రహమునకు 24 గంటలు విద్యుత్తు సరఫరా అయ్యేది.

ఈనాడు కొంతమంది రాజకీయనాయకులు వుచితముగా విద్యుత్తును యిస్తాను అన్న మాట దీని ఆధారముగా వచ్చిన ఆలోచనాతరంగమువల్లనే! ఈనాడు మంత్రులుగ పుట్టినవారు ఆ కాలములో పుట్టి, తిరిగి యిక్కడ జన్మించిన వారయ్యుంటారు. కనుక వుచితముగా విద్యుత్తును యిచ్చే అవకాశము వున్నది అని వారి ఆలోచనకు తట్టివుంటుంది. అయితే వారు దాన్ని సరిగా పట్టుకోలేకపోతున్నారు. ఎందుకంటే వారికి యీనాడు ఆ విషయము తెలియదుగనుక. అయితే ఆ కాలములో వున్న ఆ క్రిష్టల్‌ని భూమిలోపలికి యెంతలోతుగా అయినా త్రవ్వవచ్చుట. ఒకరోజు యేమయ్యిం

దంటే వారు క్రిష్టల్ వున్న స్థానంనుండి త్రవ్వడం మొదలెట్టారు. అలా చేస్తూ భూమి రెండవవైపుకు దానిని తీసుకురావాలని వారి కోరిక. వారు యెందుకు అలా చేశారో మనకు తెలియదు. పని ప్రారంభించారు. అయితే ఆ పనిచేస్తున్నప్పుడు అది పగిలిపోయింది. దానితో మొత్తము అట్లాంటియన్ సంస్కృతే తుడిచిపెట్టుకుపోయింది. అయితే ఆ పనిని వారు కావాలని చెయ్యలేదుగనుక ఋణాత్మకమైన కర్మ లేదు. మళ్లా యీనాడు అలాంటి పరిస్థితులే యేర్పడబోతున్నాయి. కనుక అందఱు యీ విషయంమీద దృష్టిపెడితే మంచిది, ముఖ్యంగ యింజనీర్లు, ఎలక్ట్రికల్ యింజనీర్స్ యీ విషయముమీద దృష్టిపెడితే బావుంటుంది. ఆనాడు వారు చెయ్యలేని పనిని యీనాడు మనము చెయ్యగలము. ఎందుకంటే అలా చెయ్యగలిగే సాంకేతికపరిజ్ఞానము మనకు వున్నదిగనుక. అయితే మనకు తెలియనిది యేమిటంటే అలాంటి క్రిష్టల్ వున్నదని దానిద్వారా మొత్తము గ్రహానికి సూర్యశక్తిని, విదుశ్చక్తిని పొందవచ్చునని. ఆనాడున్న ఆ క్రిష్టల్ అంత విద్యుచ్ఛక్తిని సరఫరా చేసేది. ఈనాడు మనముకూడ దాన్ని వుపయోగించుకుని అలా చేయవచ్చు. అయితే యీనాడున్న విద్యా విధానములో దానికి సంబంధించిన విషయములు చెప్పబడటములేదు. ఆ సాంకేతికకౌశల మున్న యే విద్యార్థిని మనము నొక్కిపారేశామో తెలియదు. అసలు అలాంటి క్రిష్టల్ వున్నదనే విషయమే యీనాడు యెవఱికి తెలియదు. ఒకవేళ ఆ విజ్ఞానమున్నవాడికి నేను చెప్పిన యీ విషయమును గురించి జ్ఞానము వుండదు. రెండు, రైలుపట్టాలు లాంటివి. కవలడములేదు.

ఐన్‌స్టీన్ చదువుకుంటున్నప్పుడు అప్పుడున్న లెక్కల వుపాధ్యాయుడు ఆయనకు చదువు చెప్పలేకపోయాడు నేను యీ పిల్లవాడికి లెక్కలు చెప్పలేను అని దణ్ణము పెట్టేశాడు. అతను మామూలుగ చదువుకుని తర్వాత పేటెంట్ హక్కులున్న విజ్ఞానమునుగురించి పరిశోధనలు చేసే విశ్వవిద్యాలయములో గుమస్తాగ చేరాడు. అక్కడ తగిన జ్ఞానమును సంపాదించుకుని $E=Mc^2$ అనే సూత్రమును కనిపెట్టగలిగాడు. అతను అక్కడ గుమస్తాగ చేరకుండ యింకోచోట వుద్యోగము సంపాందించుకునివుంటే యేమయ్యేవాడో!! బహుశ మనకు అణుబాంబు వచ్చేదిగాదేమో!!

ఈనాడున్న విద్యావిధానములో మనకు ఆ అవకాశమున్నప్పటికి, ఆ కౌశలము వున్న కుఱ్ఱవాడు యెక్కడున్నాడో తెలియదు. ఉన్నా ఆ పిల్లవాడికి యీ జ్ఞానము వుండదు.

2. Rhythmic alterations of group of souls. Also explain different groups as political, mafia, scientists etc.

ఇంకో తమాషాకూడ వున్నది యీనాటి సమాజములో. మాఫియా యీనాడు రాజకీయనాయకులను పరిపాలిస్తోంది. రాజకీయనాయకులతోపాటు వ్యాపారవేత్తలు, కళాకారులు, వుపాధ్యాయులు, రచయితలుకూడ వున్నారు. అయితే వీరందరి మధ్య పెద్దగ సంబంధము లేదు. అవసరార్థముమాత్రమే వున్నది. రాజకీయనాయకుల జీవితముతో సామాన్య మానవులమైన మనకేమీ సంబంధము లేదు. మాఫియావారి జీవితముతో మనకేమి సంబంధములేదు. అయితే వారిలోవారికి చాలా సంబంధాలున్నాయి. దీని అర్థమేమిటంటే కొన్ని సమూహాలు గ్రహాలమీదికి యెప్పుడు కల్సివస్తూంటారు. వారిలో వారికి సంబంధబాంధవ్యాలుంటాయి. సంచితకర్మ యెందుకు వస్తుందంటే ఆ సమూహాల మధ్య సంబంధబాంధవ్యాలు వున్నాయిగదా! అలాంటి సంబంధ మున్న వ్యక్తి ఆ సమూహంలో పుట్టలేదనుకొండి. అప్పుడేమౌతుంది? ఆ కర్మ జరుగదు, దానికి తగ్గ ప్రతిచర్య జరుగదు.

3. To develop needed strength and qualities to face karmic obligations.

పైన కేసీ చెప్పిన మూడవవిషయమును ప్రతిదినము తప్పక చదువుకోండి. ఈ కర్మసిద్ధాంతము మిమ్మల్ని పనికిరానివారిగ తయారుచెయ్యడానికి కాదు. మీకు యే బాధ్యతవున్నా దాన్ని సక్రమముగ నిర్వర్తించడానికి చెప్పబడింది. కనుక కర్మను సరిగ చెయ్యండి. చెయ్యమని కర్మసిద్ధాంతము చెబుతోంది. ‘‘ఆ నేను యేమి చేస్తాను? నేను నా

యింటివారి చేతిలో యిఱుక్కుపోయాను. నాకు స్వేచ్ఛ లేదు. కర్మ నా నెత్తిమీదికి యెక్కింది" అని అనకండి. అందుకుకాదు కర్మసిద్ధాంతములో సంచితకర్మగురించి చెబుతున్నది. మీరు పని చెయ్యడానికి, కర్మసిద్ధాంతములో యెదురయ్యే సమస్యలనుండి బయటపడటానికి; మీకు కావల్సిన బలమును మఱియు లక్షణములను అభివృద్ధి చేసికోవడానికి. నువ్వు యెప్పుడో యేదో తప్పు చేశావు. ఆ తప్పుకు నీకు చాల పెద్ద శిక్ష పడింది. కానీ ఆ శిక్షను నువ్వు భరించలేవు. అప్పుడు ఆ శిక్ష వేసి లాభము యేమిటి? అందుచేత ప్రకృతి యేమి చేస్తుంది? నీలో ఆ కర్మకు అనుగుణ్యమైన లక్షణాలను అభివృద్ధి చేస్తుంది. దానికి తగిన పరిస్థితులను కల్పిస్తుంది. ఆ పరిస్థితులు యిచ్చే ఫలితములను మనము బాధ అనుకుంటాము. ఉదా॥ ఒంటరిజీవితము, తల్లిదండ్రులనుండి ప్రేమ లేకపోవడము. అలాగే సమాజంనుండికూడ ప్రేమ లభించకపోవడము. దానివల్ల వారు, వారితో యెవరైనాకాస్త ప్రేమగా మాట్లాడేసరికి వారిపట్ల ఆకర్షితులౌతారు. పిల్లలు అలా ప్రవర్తించడానికి కారణము తల్లిదండ్రులు చేసిన యీ తప్పే కారణము. అయితే తల్లిదండ్రులు అలా వున్నారు గనుక పిల్లలు వేషాలు వెయ్యవచ్చు అన్నదికూడ తప్పే. దాన్ని ఒప్పుకోకూడదు. అందఱికి కర్మసిద్ధాంతము తెలియాలి. ఈనాడు జరుగుతున్న ప్రేమపెళ్లిళ్ల విఫలము అవ్వడానికి కారణము వారిమధ్య యేవిధమైన కర్మసంబంధము లేకపోవడమే! ఆ క్షణములో వారికి లభించవల్సిన ప్రేమ యితఱుల నుండి లభించకపోవడవీవలన యువతీయువకులు ఒకరిపట్ల మఱొకరు ఆకర్షితులై వివాహము చేసుకుంటారు. దాన్ని వారు ప్రేమ అనుకుంటారు. అది ప్రేమ. అయితే వారు దగ్గఱయిన మఱుక్షణమునుండి వారి మధ్య యిచ్చిపుచ్చుకోవడానికి యేమి లేదుగనుక మనస్పర్థలు వస్తాయి. దానితో కొట్టుకుంటారు. పోట్లాడుకుంటారు. విడిపోతారు.

4. Freedom to choose is always there.

భవిష్యత్తులో మీరు యేమి కావాలనుకుంటారు అన్నదానిని యెన్నుకునే అధికారము మీకు యెప్పుడూ వున్నది. మిమ్మల్ని మీరు మార్చుకోవాలనుకుంటే మార్చుకోగలరు.

మొత్తము కర్మనుగురించి ఒకే వాక్యములో చెప్పాలంటే Payment of debts and cancellation of debts.

దీనితర్వాత కర్మసిద్ధాంతము ద్వారా జీవించేవిధానముగురించి తెలుసుకోవాలి. ఇప్పటివఱకు చాలా హాయిగా సాగిపోతున్న జీవితములో యీ కర్మసిద్ధాంతము తెలిసిన దగ్గఱ్నుండి ప్రతి విషయములోను సందేహమే వస్తుంది! ఎందుకంటే యేమి యివ్వాలో తెలియదు, యేమి తీసుకోవాలో తెలియదుగనుక. అయితే దీనిగురించి చింతించవల్సిన అవసరము లేదు. మీరు యినాళ్లబట్టి యెలా జీవిస్తున్నారో అలాగే జీవించండి. అయితే జీవితముపట్ల జాగరూకత వహించండి. భయపడకండి. అందుకే దీన్ని sword of Damocles అన్నారు. దీనికి సంబంధించి ఒక కథ చెబుతారు. దాన్ని సరిగ అర్థము చేసుకుంటే మంచి లాభకారిగ వుంటుంది.

ఒక రాజుగారికి ప్రతిదినము క్షౌరము చేసేవాడు ఆయన దగ్గఱకు ప్రతిదినము వచ్చేవాడు. రాజుగారి మంచము, అక్కడున్న ఖరీదైన వస్తువులు అతడిని బాగా ఆకర్షించాయి. అందులో ముఖ్యంగ మంచము. నేను ఆ మంచము మీద పడుకుంటే యెంత బావుంటుంది! అని అనుకున్నాడు మనస్సులో. రాజుగారికి ఆ విషయము తెలిసింది. ఆయన క్షురకుడితో 'పోనీలే పాపము పడుకో' అన్నాడు. ఆ రోజురాత్రి ఆ మంచముమీద పడుకుందామని కావల్సిన వస్తువులు సర్దుకుని వచ్చాడు. అయితే రాజుగారు యేమి చేశారంటే ఆ క్షురకుడు పడుకుంటే వాడి మెడమీద పడేటట్లు ఒక కత్తి కట్టాడు. అదీ సన్నటి దారముతో కట్టాడు. అప్పుడు పడుకో! అన్నాడు. ఎలా పడుకుంటాడు. ఎందుకంటే ఆ కత్తి త్రాడు తెగి యే క్షణములోనైనా మెడమీద పడవచ్చు. క్షురకుడు రాజుగారిని యెందుకిలా చేశారు అని అడిగాడు. దానికి ఆ రాజుగారు నాయనా! నేను రాజును. నామీదకు నా శత్రువులు యెప్పుడొచ్చి మీదపడతారో తెలియదు. నేను ఆ భయముతోనే

పడుకుంటాను. మెత్తని పరుపులు వున్నా లాభములేదు. ఆ విషయము నీకు తెలియడానికే యిలా చేశాను అన్నాడు. అలాగే మీరు ఆనందముగ పడుకున్నవారల్లా సంచితకర్మగురించి తెలిశాక భయపడకండి. మీరు యమనియమాలను సరిగ ఆచరించండి. వానిలోని గుణములను అభివృద్ధి చేసుకోండి. సత్యము, అపరిగ్రహము, అయాచకవ్రతము మొదలగు గుణములను పెంచుకోండి. మనము కర్మేంద్రియములతో చేసే కర్మను యమములు అంటాము. అది కర్మను నాశనము చేస్తుంది. కర్మేంద్రియములతో చేసే అన్ని కర్మములను యమము తొలగిస్తుంది.

ఉదా॥ అహింస. నువ్వు సరిగ్గా అహింసను పాటిస్తే, నువ్వు అడవికి వెళ్లినా నీ దగ్గఱకు పెద్దపులి వచ్చినా అది నిన్నేమి చెయ్యదు. సింహము నీవెంట పడదు... గురువులు అడవులలోకి వెళ్లినా వారికి యేమి అవ్వలేదు. ఏ క్రూరజంతువు వారిని బాధించలేదు అని గురుచరిత్రలలో చదువుకుంటాము. వారికి యెందుకలా జరుగుతుందంటే వారిలో అహింస రూపుగట్టి వుంటుందిగనుక. అలాగే మీకు రోగమేమి రాదు. అలాగే జ్ఞానేంద్రియములతో నియమమును పాటించాలి. అవి - శౌచము, సంతోషము, తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వరప్రణిధానము. యమనియములను యెప్పుడైతే మనము పాటిస్తావో అప్పుడు వాటి ఫలితములు నీదగ్గఱకు వస్తాయి.

పైన మనము చెప్పుకున్న ముఖ్యవిషయములు ఆధ్యాత్మికజగత్తుకు చాలా ఆధారభూతమైనవి. అందులో ఒకటి - ఒకే ప్రపంచము. ఈనాడు అది దాదాపు వచ్చేసింది. మనము ఒకే ప్రపంచములో జీవిస్తున్నాము. ఒక దేశములో యిన్ని రాష్ట్రములు కాదు మనకు కావాల్సినది. ప్రపంచములో వున్న ఒక్కొక్క దేశము ఒకొక్క ప్రాంతములాగ మారాలి. ఆ ఒకే ప్రపంచమునకు భౌగోళిక యెల్లలు వుండవు. ఆ దేశానికి వున్న భౌగోళికతనుబట్టి, పరిపాలనా సౌలభ్యమునుబట్టి దేశముయొక్క నిర్ణయములు యేర్పడతాయి. హిట్లర్ ఆ ఒక్క విషయమును పట్టుకుని దాదాపు ప్రపంచమునంతటిని జయించాడు. దాన్ని జియోపాలిటిక్స్ అంటాము.

సాధారణముగ మనము యేమనుకుంటామంటే రాజకీయములు భౌగోళిక యెల్లలను యేర్పరుస్తాయి అని, అవి భౌగోళిక యెల్లలను నియంత్రిస్తాయని. కాని నిజానికి భౌగోళిక యెల్లలే రాజకీయములను ప్రభావితము చేస్తాయి. నియంత్రిస్తాయి. నువ్వున్న భౌగోళిక యెల్లల విభజనవలన రాజకీయాలు అభివృద్ధి చెందుతాయి. హిట్లర్ జియోపాలిటిక్స్‌తో ప్రపంచమును యెలా జయించవచ్చో నిరూపించాడు. అతని దగ్గఱ యే శక్తీ లేదు. అయినాకూడ యీ విషయమును ఆధారముగ చేసుకుని దాదాపు ప్రపంచమును జయించగలిగాడు.

ఈనాడు మనము ఒకే ప్రపంచమునకు చాల దగ్గఱగా వున్నాము. అది పూర్తిగ వస్తే భారతదేశము, రష్యా, జర్మని మొదలగునవి ఆ ఒకే ప్రపంచములోని ఒకే దేశముయొక్క భాగములుగ వుంటాయి. ఒకే ప్రపంచము రావడానికి తగిన వాతావరణము వచ్చేసింది. అయితే దానికి తగ్గట్టుగ మనిషియొక్క మనస్సు మారడములేదు. మారకపోతే? మనిషి ఆ గ్రహమునుండి వెళ్లిపోవాలి. గ్రహము దాని పని అది చేస్తుంది. భూగ్రహము మనిషికోసము లేదు. అది మనిషి గుర్తుంచుకోవల్సిన ముఖ్యవిషయము. మనిషికి ఒక విచిత్రమైన భావన యేమిటంటే - అతను యీ గ్రహమును పాలించడానికే పుట్టాడని! అది నిజముకాదు. అతను యీ భూమిమీద ఒకప్రాణిమాత్రుడుమాత్రమే. అతను ఒక అతిథిమాత్రమే. మనిషి వునికి వున్నది అంటే దానికి కారణము భూమాతయొక్క గొప్పతనము! పృథ్వి దయతలచి మనల్ని వుండనిస్తోందిగనుక మనము భూమ్మీద వున్నాము. ఎంతో అద్భుతముగ నిర్మించబడిన యీ వాతావరణమును మనము సర్వనాశనము చేస్తున్నాము. మొత్తము పృథ్వీగ్రహమును సర్వనాశనము చేసేస్తున్నాము. భూమాత దాన్ని యెక్కువసేపు భరించదు. ఇదికూడ మనిషి గ్రహించవల్సిన విషయమే. పృథ్వికి క్షమాగుణము వున్నదిగాని దానికిగాను యితఱ ప్రాణుల ప్రాణములను బలిపెట్టదు. శాస్త్రవేత్తలు యేమి చెప్పినప్పటికి మన ఋషులు యేమి చెప్పారంటే

భూమ్మీద 84,00,000 జీవరాశులు జీవిస్తున్నాయి, అందులో మనిషి ఒకడు అని. అంతేకాకుండ మనిషి జంతుజగత్తులో ఒక పనికిరాని అంశ. మనిషి సంఘజీవి. అతను ఒక జంతువే! ఎలాంటి జంతువు అంటే మాట్లాడము అనేది నేర్చుకున్న జంతువు. అయితే అతనికి యెలా వ్యవస్థీకృతముగ జీవించవచ్చో తెలుసు. 84,00,000 జీవురాశులలో ఒకడు అయిన మనిషి యీ మొత్తము గ్రహమును సర్వనాశనము చేసేస్తాను అంటే భూమాత క్షమించదు. ఇది ప్రతి మనిషికి అర్థమవ్వాలి. వైజ్ఞానికులు మనిషి గొప్పతనాన్నిగురించి యెంత చెప్పినా మనిషి వునికి అనేది భూమాత దృష్టిలో నగణ్యముమాత్రమే. అసలు అతని మనుగడకు అర్థమేలేదు. కోటానుకోట్ల గ్రహనక్షత్రాల్లో, పాలపుంతలలో యేదో ఒక భూగ్రహంమీద, భారతభూమిలో, ఫలానాచోట నేను వున్నాను అని మనిషి అహంకరించడమేతప్ప భూమికి మిగతా ప్రాణులు యెలాగో మనిషీ అంతే గనుక అతనిగురించి పెద్దగ పట్టదు. మనమేదో సాధించేశామని, చాలా గొప్పవాళ్లమని, తెలివిగలవారమని యిలా మనకు రకరకాల అహంకారా లున్నాయి. ఈ అహంకారంతో భూమిని వినాశకర పరిస్థితుల వైపు నెట్టుతున్నాము. అయితే భూగ్రహం మనుగడ రక్షింపబడుతుంది. అందులో మనిషి మనుగడ వుంటుందా, వుండదా అన్నది ప్రశ్నార్థకమే! ఎందుకంటే మనిషి పృథ్విని అంతలాగ పీడిస్తున్నాడుగనుక. మనిషి మనుగడ రక్షింపబడుతుంది అన్నది గమనికలోనికి తీసుకోకండి. పృథ్వీమీద భయంకర పరిస్థితులు యేర్పడటానికి కారణం మన మీ విషయాలను చర్చించుకోకపోవడమే.

అయితే గురువులు పృథ్వీతోపాటు మనిషి మనుగడనుకూడ రక్షించి, నేడు ఒకే ప్రపంచము అనే దాని నిర్మాణమునకు ప్రయత్నిస్తున్నారు. దానికోసము అనేక ఆధ్యాత్మిక తరగతులు నిర్వహిస్తున్నారు. అది గుర్తుంచుకోవల్సిన ముఖ్య విషయముగాని; నా కోరికలు తీరాయా లేదా అన్నది కాదు. భగవంతుని పనిలో భాగస్వాములైతే అవన్నీ అసంకల్పితముగానే తీరుతాయి, జరుగుతాయి. మీ కష్టములు తీరుతాయా, తీరవా అన్నది ముఖ్యము కాదు. మఱి ముఖ్యమైనది యేమిటి? ఇలాంటి అవకాశము వచ్చినప్పుడు ఒకే ప్రపంచమును మనము నిర్మించుకోగలమా! లేకపోతే వెఱ్ఱివాళ్లలాగ యెవఱి యింట్లో వాళ్లము కూర్చుని రోజులు గడుపుతామా? అన్నది ప్రశ్న.

ప్రస్తుత పరిస్థితులలో ఒకే ధర్మమునకు కావల్సిన పునాది పడిపోయింది. దానికి నాందిగ యీనాడు యెవఱూ మతము అనే దాన్ని దాదాపు పట్టించుకోవడములేదు. ఉద్యోగము వస్తుందంటేనో లేకపోతే యేదైనా లాభము వున్నదంటే మాత్రము మతము, కులము, ధర్మము గుర్తుకొస్తాయి. లేకపోతే రావు. ఒకే ధర్మములో మనకు తెలియవల్సిన విషయము యేమిటంటే - మనము సమముగ జీవిస్తే శరీరమే దేవాలయముగ మారుతుంది అని. దేహోదేవాలయ ప్రోక్తః - మన శరీరాలు దేవతా నిలయాలుగ మారాలి. ఈ రెండు విషయాలు యే తెలివైన మనిషైనా గ్రహించవచ్చు. 1. అతను/ఆమె - ప్రపంచపౌరుడగ/పౌరురాలిగ మారవచ్చు. 2 అతను/ఆమె- దేవుడు/దేవతగ మారవచ్చు. ఎవఱి ఆసక్తినిబట్టి వారికి తగిన ఫలితము లొస్తాయి. నేను ప్రపంచపౌరుడిగ మారుతాను అనే నిర్ణయము తీసుకుని దానికి అనుగుణ్యమైన జీవితవిధానాన్ని అవలంబిస్తే అలానే మారుతాడు. అలాగే అతని శరీరములో, ఆలోచనలలో దైవత్వము మూర్తీభవిస్తుంది. ఇదంతా జరగాలంటే ఒక భాష కావాలి. అదే కర్మసిద్ధాంత భాష. కర్మను ఆ భాషలో అర్థము చేసుకోవాలి.

చాలామందికి వచ్చే సమస్య యేమిటంటే - ఎదుటివాడు నన్ను తిడుతున్నాడు, కొడుతున్నాడు అప్పుడు నేనేమి చెయ్యాలి? దీనికి జవాబు చెప్పేముందు మహాత్ముల జీవితములో జరిగిన సంఘటనలను చెప్పుకోవాలి. శ్రీరామశర్మ ఆచార్య గురువుగారు ప్రజ్ఞాపురాణములో ఒక కథ వ్రాశారు.

కాశీలో ఒకసారి ఒక మహాత్ముడు గంగానదిలో స్నానము చేస్తున్నాడు. అదే సమయములో గట్టుమీదున్న చెట్టుమీదినుండి ఒక తేలు పట్టుతప్పి జాఱి నీటిలో పడింది. దాన్ని ఆ మహాత్ముడు పైకి తీసి రక్షించడానికి ప్రయత్నిస్తున్నాడు. అదేమో కుడుతోంది. ఇతను రక్షిస్తున్నాడు. తేలు కుడితే యెంత గొప్పవ్యక్తి కైనా మంటేగా! ఇలా విదిలించగానే మళ్లీ

నీటిలో పడింది తేలు. మళ్లీ పైకి తీశాడు. మళ్ళీ కుట్టింది తేలు. ఇలా చాలాసార్లు జరుగుతున్నది. దీన్ని ప్రక్కనే వున్న ఒక వ్యక్తి చూస్తున్నాడు. అతను ఆ మహాత్ముడితో "ఎందుకు మహాత్మా దాన్ని రక్షించడము. అది మిమ్మల్ని కుడుతోందిగదా. వదిలెయ్యండి " అన్నాడు. దానికి ఆ మహాత్ముడు ఒక తేలే తన సహజ స్వభావమైన కుట్టడము అనే గుణమును వదలనప్పుడు, మనిషినైన నేను రక్షించడము, ప్రేమించడము అనే నా స్వభావమును యెలా వదిలేస్తాను? అన్నాడు.

మనిషిలో ప్రాకృతికంగా వుండే క్షమాగుణము, ప్రేమించే గుణము అనే సహజగుణములు నేడు మనిషికి ఆశ్చర్యముగ కనిపిస్తున్నాయి. ఎంత దిగజారిపోయామో ఆలోచించుకోండి. ఇతఋలను ప్రేమించడము మనకు చేతగాదు. ఇంకోఋమీద కరుణ చూపించడము మనకు చేతగాదు. సహజమైన మానవీయ గుణములున్న అలాంటి వ్యక్తులను మనిషి యీనాడు -మహాత్ముడు- అని అంటున్నాడు. తమాషా అది. మనము అలాంటి జంతువులుగ తయారయ్యాము. దీనికి జవాబు యేమి చెబుతారంటే అందఋా అలానే వున్నారుగదా అని.

అదెలావుంటుందంటే ఆముదము చెట్టే మహావృక్షము. అలాంటి ఆముదము చెట్టు లాంటి మానవజాతి వున్నప్పుడు నువ్వు పుట్టావుగనుక అదృష్టవంతుడివి. లేకపోతే మహామహులైన విశ్వామిత్రుడు, వసిష్ఠుడు మొదలైనవారు జీవించినప్పుడు జీవిస్తే నీ వునికి కష్టమేగా!! విశ్వామిత్రుడు స్థాయి వున్నవారినిమాత్రమే గురువు అనేవారు ఒకప్పుడు. ఈనాడు రెండుమాటలు చక్కగ మాట్లాడితే గురువుగ అయిపోవచ్చు.

కనుక క్షమ, ప్రేమ అనేవి మనిషి సహజగుణములు. ఇవి మహాత్ముల, దేవతల లక్షణముల కావు. గొప్పవారి సంగతి వదిలెయ్యండి. మామూలు మనిషిని గురించి చెప్పుకుంటునప్పుడు; మనిషి యెలా జీవించాలి? ప్రేమగ జీవించాలి. దయతో, కరుణతో వుండాలి. నిన్ను ప్రేమించేవాడిని నువ్వు ప్రేమిస్తే నీ గొప్పేంటి? నిన్ను మర్యాదగా చూసేవాడిని నువ్వు మర్యాదగా చూస్తే నీ గొప్పేంటి? నిన్ను అసహ్యించుకునేవాడిని, నీకు నచ్చని పనులు చేస్తుంటేకూడ ప్రేమించ గలిగితే అది మానవత్వము.

అది యమములో అహింస క్రిందకు వస్తుంది. ఎట్టి పరిస్థితులలోనుకూడ మన మనస్సు, ఆలోచనలు, వాక్కు లతో అహింసను పాటించగలిగితే; - తత్సనిధౌ వైరత్యాగః - అతని సన్నిధిలో ప్రాఋలన్నీ వైరమును త్యాగము చేస్తాయి. అతని సన్నిధానములో వైరము వుండదు. ప్రక్కకు వెడితే మళ్లీ మామూలే. దీనికి యీనాడు మనము వుదాహరణగ చెప్పుకోగలిగిన ఒక మహాత్ముడు 'గాంధీ'. చౌరాచౌరీలో ఒకసారి హిందు-ముస్లిమ్‌ల యుద్ధాలు చెలరేగాయి. ఒకళ్ల నొకళ్లు చంపుకుంటున్నారు. మహాత్ముడు ఒక్కడే అక్కడికి వెళ్లాడు. గాంధీని కూడ చంపుదామని ఒక వ్యక్తి కత్తి తీస్తాడు. కానీ చంపకుండా ఆ కత్తిని ఆయన కాళ్లదగ్గఋ పడేసి 'నువ్వు వచ్చావుగనుక నేనేమి చెయ్యలేకపోతున్నాను' అని అంటాడు. అదే అహింసయొక్క గొప్పదనము. కనుక అహింసను పాటించడము సంభవమే అని యీ సంఘటన నిరూపిస్తోందిగదా! ఇది యీ మధ్యనే జరిగిన సంఘటన.

మనము నోఋ విప్పితేనే మఋొకరిని తిట్టడానికే విప్పుతామే! మెచ్చుకోవడానికి నోటిని వుపయోగించము. ఎందుకు తిడుతున్నారు అంటే తప్పు చేశాడండి, సరిదిద్దడానికి. మఋ తప్పుచేస్తే తిట్టకుండ యెలా బాగుపడతాడండి అంటారు. తిట్టడంవలన మనిషిలో మార్పు తీసుకురావచ్చు అనే భావన యింకా వుంటే అది తప్పే. మీరు మీ పిల్లలను తిట్టి బాగుచెయ్యగలమని యింకా నమ్ముతున్నారా? తిట్టడముకంటే ప్రేమగ చెబితేనే పనులు జరుగుతాయి.

మహావీరుడు నడుస్తుంటే నిటారుగ నుంచున్న ముల్లు ఆయనకు యెక్కడ గ్రుచ్చుకుంటానో అని ప్రక్కకు వంగేదిట!! మనము మెత్తని నేలమీదపడి దెబ్బలు తింటాము. ఎముకలు విఋగగొట్టుకుంటాము. మన ఆలోచనలు అలాగ వున్నాయి మఋ. కనుక మీ ప్రవృత్తిని మార్చుకోండి. అన్ని పరిస్థితులకు కారణము నీవే! నీకు నచ్చని పరిస్థితులు

నీవల్లనే వున్నాయితప్ప బయటివారు కేవలము కర్మచేతిలో ఒక కీలుబొమ్మమాత్రమే! వారికి యేమి తెలియదు. కర్మచేతిలో తాను బద్ధుడైపోయి అలా చేయవల్సివస్తోందనికూడ వారికి తెలియదు. యమనియమములుగురించి బాగ తెలియాలంటే పతంజలియోగసూత్రములు చదవాలి.

## ***Karma in Suspension***

Might becomes a Sword of Damocles over one's head in the first of reincarnationistic age.

Suggested treatment -

Affirmation of virtue - Yama

Conscious spiritual attunement - Niyama

Honest acknowledgement of past obligations

Express honest willingness of past obligations

obligation - మీకు బాధ్యత వున్నది. బాధ్యత వున్నప్పుడు ఆ బాధ్యత నాది అని ఒప్పుకోండి. ఒప్పుకున్నాక దాన్ని మీ సామర్థ్యానుసారము చెయ్యడానికి ప్రయత్నించాలి. దానికోసము నువ్వేమి ప్రాణములు యియ్యనక్కర్లేదు. కాళ్లుచేతులు విరగగొట్టుకోనక్కర్లేదు. కానీ నీకు నువ్వు నీ మనస్సులో నేను నాకున్న బాధ్యతను శాయశక్తుల నిర్వర్తించడానికి ప్రయత్నించానా లేదా అని బేరీజు వేసుకోవాలి. మీకు ఆత్మసాక్షి వుంటేచాలు, ప్రక్కవాడు చెప్పనక్కర్లేదు.

Effirm that particular strength, the absence of which led to particular karmic obligation. Astrology if correctly used will be of great help.

కర్మసంబంధబాధ్యతలలో వచ్చే సమస్యలను నేను ఒక డయాబెటిస్‌రోగ వుదాహరణతో చెబుతాను. డయాబెటిస్ రోగులు పంచదార తినకూడదు. కానీ వారు దొంగతనముగ తింటారు. దానితో రోగము ముదురుతుంది. డయాబెటిస్ రోగము రావడానికి గల కర్మసంబంధ బాధ్యత వ్యవహారము మీకు తెలియాలి. దీనికి కారణము ఆ ప్రత్యేక పాంక్రియాస్ అనే ఆర్గాన్‌యొక్క వుపయోగమును దురుపయోగం చెయ్యడమే! అసలు పాంక్రియాస్ బాధ్యత యేమిటి? ఆ బాధ్యతను అది యెందుకు సరిగ్గా చెయ్యలేకపోతోంది? అన్న ప్రశ్న వేసుకోవాలి. వైద్యులు యీనాడు దీనికి జవాబు యేమి చెబుతున్నారంటే నీ పాంక్రియాస్ సరిగా పనిచెయ్యడములేదు. దానికి కావల్సిన ఇన్సులిన్ రావడములేదు. కనుక నీకు డయాబెటిస్ వచ్చింది అని. సరే వైద్యులు చెప్పినది ఒప్పుకుందాము. కానీ ప్రశ్న యేమిటంటే ఆ పాంక్రియాస్ అసలు పనియేమిటి? దాని బాధ్యత యేమిటి? అని. దీనికి జవాబు వైద్యులకు తెలీదు. జ్యోతిష్యవేత్త దీనికి జవాబు చెప్పగలడు. అయితే దీనిలో అంత ప్రావీణ్యమున్నవారు యీనాడు లేరు. ఉన్న జ్యోతిష్యవేత్తలకు కేవలము కొంత జ్ఞానమే వున్నది. వారికి తెలియవల్సినది - గుండె యెందుకు సరిగ పనిచెయ్యడములేదు. దానికి సంబంధించిన రక్తప్రసరణ సమస్య యెందుకు వస్తోంది? పాంక్రియాస్ యెందుకు సరిగ పనిచెయ్యడములేదు? దానివలన డయాబెటిస్ యెందుకు వస్తోంది? కోశనిర్మికలో- క్యాన్సర్ యెందుకు వస్తోంది?అనేవి.

ఈ మూడింటిని యే కర్మవలన మనము తగ్గించుకోవచ్చు? దీనికి నివారణగా కేసీ యేమి చెబుతాడంటే సేవ చెయ్యి. సేవ చెయ్యడమువలన అన్ని రోగాలు పోతాయి. కానీ సేవ అనేది ప్రేమతో, నిష్ఠగా చెయ్యాలితప్ప; ఈ పని చెయ్యడము నా ఖర్మ అని నెత్తికొట్టుకుంటు చెయ్యడము గాదు. ఇలా అనుకున్నారంటే బూమరాంగ్‌కర్మకి లోనవుతారు. సేవ యెంత గొప్పదో చూడండి, ఒక ముఖ్యమంత్రి వున్నాడు. ఆయన ఆ పదవిలో యెందుకు వున్నాడు? చేసిన

వాగ్దానములు నిర్వర్తించడానికి. కానీ ఆయన తను చేసిన వాగ్దానముల వల్లనే ముఖ్యమంత్రి అయ్యాడు. మఱి మీరు చేసిన వాగ్దానములు మిమ్మల్ని యేమి చేస్తాయో మీరు వూహించలేరా? అఖిలాండకోటి బ్రహ్మాండనాయక యోగిరాజు లౌతారు అన్న దానిలో సందేహంలేదు. అలా యోగిరాజులు అయిన శిరిడిసాయి, సత్యసాయి బొమ్మలకే, పటాలకే ఆరతు లిస్తున్నారు! మీకు ఆరోగ్యము కావాలన్నా, ధనము కావాలన్నా ఒకే ఒక పని చెయ్యాలి. ఏమిటది? సేవ చెయ్యాలి. అదికూడ ప్రేమతో, నిష్ఠగా చెయ్యాలి. ఈ కాలంలో మీరు యీ ఇంగితాన్ని వుపయోగించుకోండి. మానవజాతి మొత్తము సంస్కృతి నాశనమైపోయి అసలు కర్మసిద్ధాంతము అంటే యేమిటో తెలియకుండా తయారయ్యింది. ఒక ఆదర్శానికి లోబడి జీవించాలి మనిషి. అది మర్చిపోయాడు మనిషి. ఒకవేళ ఆదర్శమున్నా ఆ ఆదర్శంపట్ల సమర్పణ లేదు. తత్పరత లేదు. అలాంటి సమయంలో సేవ చెయ్యాలి. మనిషికి నువ్వు యీ సేవ అనే పనిచెయ్యడానికే పుట్టావని తెలియజెప్పాలి. మీ కుటుంబాలలో మీరు యెలా జీవిస్తున్నా, యేమి చేస్తున్నా అది మీ యిష్టము. కానీ సేవ అనేదే మీ అసలు పని. మీరు యే పని చేస్తే ధనాత్మకమైనకర్మ వస్తుంది? ఏది చేస్తే ఋణాత్మకమైనకర్మ వస్తుంది? అన్నదానికి భగవద్గీతలో జవాబు లభిస్తుంది.

***KARMA IN SUSPENSION*** If the experence is used for self-indulgence, self- aggrandizement or self-exclation the entity dose so to its own undoing, and creates for itself thea which has been called larma and which must be met.

*self-indulgence, self- aggrandizement or self-exclation* **-** ఈ మూడింటిలో నువ్వు యేమి చేసినా కొంపమునుగుతుంది. ఇవి మీ లక్ష్యములు కాకూడదు. అందుకే గీతలో శ్రీకృష్ణుడు స్తేనయేవసః అనే విచిత్రమైన మాట వాడతాడు. ఎవరైతే తనకోసముమాత్రమే వండుకుంటాడో వాడు దొంగ. అసలు నీకోసము నువ్వు వండుకోకూడదు. మఱి నీకు ఆహారము యెలా లభిస్తుంది అన్న ప్రశ్న వుదయిస్తుంది. దానికి జవాబు యేమి టంటే నువ్వు ఇతఱులకోసము వండుతావు. వండినది ఆ యితఱులు తిన్నాక నువ్వు తింటావు. అందుకే మన పెద్దలు అతిథి దేవోభవ అన్నారు. ఇవాళ యెవఱూ తినడానికి రాలేదే అని అనుకునేవారు మన పూర్వులు. ఈనాడో! భోజన సమయానికి యెవఱైనా వస్తే అతను యెప్పుడు వెడతాడా? మనము యెప్పుడు భోజనము చేద్దామా అని అనుకుంటాముతప్ప, అయ్యో! భోజనసమయానికి వచ్చాడే, అతన్నికూడ పిలిచి భోజనము పెడదా మని అనుకోవడంలేదు. ఇలా ప్రవర్తించడంవల్ల యేమి జరుగుతోందంటే - మీరు వండుకున్నా, ఆ వండుకున్నదాన్ని తినలేని జబ్బులు వస్తున్నాయి. ఉదా॥ కడుపుమంట. కడుపుమంట లాంటి రోగాలు వచ్చినా నీకోసమే భోజనము వండుకో. కానీ తినలేవుగా. ఆ కాడికి వండుకోవడము దేనికి? అయితే యితఱులకు పెడితే మాకు ఆహారము వస్తుందా? పెట్టి చూడు వస్తుందో లేదో తెలుస్తుంది. ప్రయోగము చెయ్యండి. పూర్తి విజ్ఞానశాస్త్ర సమ్మతంగా-మఱొకరికి పెట్టకుండా నేను తింటాను అని కొంతకాలము; యితఱులకు పెట్టి తింటాను అని కొంతకాలము ప్రయోగము చేసి చూడండి. మీ జీవితములో దాని ఫలితా లెలా వస్తాయో, మీకు రోగాలు వుంటాయో, వుండవో మీకే తెలుస్తుంది. అయితే 'ఫలానాచోట భోజనము పెడతారు అని తెల్సిన మరుక్షణము ఆ యింటిముందు పెద్ద వరుసలో మనుష్యులు చేరుతారు? అదీ నిజమే. ఇతఱులకు తిండిపెట్టమన్నారుగాని మనవారు, మనిషికే పెట్టనవసరములేదు. నువ్వు భోజనము చేసేముందు కొంత ఆహారము బయటపెట్టు. ఆ ఆహారము తిన్నది యే ప్రాణి అన్నది పట్టించుకోకు.

కొంతమంది మాకు సంతానము లేదు అని వాపోతూంటారు. అలాంటివారు యితఱులకు ఆ విషయములోనే సేవ చెయ్యాలి. ఒక జంటకు యెంతకాలము గురువును సేవించినాకూడ వారికి సంతానము కలుగలేదు. అప్పుడు ఆ గురువుగారు పిల్లలులేనివారు సంతానవంతులవుతున్నవారికి సహాయము చెయ్యాలి లేదా అలాంటి పనియేదైనా

చెయ్యాలి అని సలహా యిచ్చారు వారికి. ఆ దంపతులుమాత్రము మేము ఆ పనిచెయ్యలేమండి మాకు యింట్లో చాల పనులున్నాయి అని అన్నారు. వారి మానసికస్థితి చూడండి. మఱి అలాంటివారికి సంతానము కావాలి. కానీ సేవమాత్రము చెయ్యరు. మఱి గురువు ఆశీర్వచనమువలన సంతానము కలుగదా? కచ్చితముగ కలుగుతుంది. అయితే గురువు చెప్పిన కర్మచేసి తీరాలి. ఈనాడున్న విద్యావిధానములో ప్రశ్నాపత్రము బట్టబయలై, పరీక్షలలో వుత్తీర్ణులవ్వవచ్చుగాని; ప్రకృతిలో అలాంటిది జరుగదు. కనుక గురువు దగ్గఱకు వచ్చాక ఆయన చెప్పిన ముఖ్యవిషయములను మీరు చాల జాగ్రత్తగా వినాలి. ఆచరించాలి. ఆయన మఱల తిరిగితిరిగి దాన్ని చెప్పడు. చెప్పినప్పుడు విని, బాగ అర్థము చేసుకుని, ఆచరించాలి. అయితే యిప్పటివఱకు చెప్పబడ్డ యీ విషయములు మనిషి కర్మను చేయడమెలా అని కాదు. మనిషి యిప్పటికే కర్మసిద్ధాంతములో నిపుణుడు. కుశలుడు. మీరు కర్మసిద్ధాంత ఆచరణలో గురువులే అన్న విషయము మీకు తెలియదు. ఒక సాధారణ వ్యక్తికి సేవ చేస్తేనే పైన చెప్పిన లాభాలు వస్తాయి. మఱి గురువులకి సేవ చేస్తే!! దీనికి జబాబుగ నిజముగ జరిగిన ఒక జీవితగాథను చెబుతాను.

95,000 సంవత్సరముల క్రితము జరిగిన ఆ సంఘటనకు నేను సాక్షిని. 95,000 సంవత్సరాలక్రితము ఒక అడవిలో ఒక గురువు నడుచుకుంటూ వెడుతున్నాడు. అప్పుడు ఆయన గురువు. ఇప్పుడు ఆయన మహాగురువై హిమాలయాల్లో వున్నాడు. అడవిలోంచి వెడుతున్నప్పుడు ఆయనకు దాహంగ వున్నది. కాళ్లు తడబడుతున్నాయి. అదే సమయములో ఆ రోజులలో వున్న ఒక గూండాలాంటి వ్యక్తికూడ అదే అడవిలో అదే మార్గములో ఆయనకు యెదురు వస్తున్నాడు. ఆ వ్యక్తి దగ్గఱ మంచినీరున్నది. ఈయన అతని దగ్గఱ మంచినీరుచూసి నాకు కాసిని మంచినీరు కావాలని అడిగాడు అతన్ని. ఆ గూండా 'ముసలాడా! నీకెందుకురా నీళ్లు' అని కాలితో తోశాడు. ఆ వ్యక్తిని పట్టించుకోకుండా ఆ గూండా వెళ్లిపోయాడు. అయితే ఆ తొయ్యడములో తోలుసంచిలోని నీరు కాస్త ఆ గురువు నోటిలో పడ్డాయి. 1940 ఆ ప్రాంతములలో ఆ గూండా తిరిగి జన్మించాడు. ఆ జన్మలో అతను ఒక పత్రికకు ఎడిటర్. అప్పుడు హిమాలయములలో వున్న ఆ గురువు ఆ వ్యక్తిచేత రెండు అద్భుతమైన పుస్తకములను వ్రాయించాడు. ఎలా వ్రాయగలిగాడు? ఆ గురువు అనుగ్రహము వలన. అందుచేత గురువుని కాలితో తన్నినా, తిట్టినా రెండు చుక్కలు నీరు ఆ వ్యక్తికి తెలియకుండా ఆ గురువు నోటిలో పడితేనే ఆ వ్యక్తిచేత ఈశోటెరిక్ సైకాలజి మఱియు ఎస్ట్రాలజీ అనే రెండు పుస్తకములు వ్రాయిస్తే; మీరు యీ పనిచేస్తే అసలు మీ జీవితాలు యెలా మారుతాయో మీరు వూహించుకోండి. పూర్వములాగ గురువులు స్వస్వరూపములతో రారు. వేఱే రూపముతో వస్తారు కనుక జాగరూకత వహించండి. అందుచేతనే అందఱిలోను గురువును చూడండి అనేది. శిరిడిసాయి చెప్పేది అదే. అందఱిలోను ఆ సాయిని చూడండి. అలా చూడగలిగినప్పుడు మీకు కోపము రాదు. కోపమొచ్చింది అంటే ఆ క్షణములో నువ్వు సాయిని మర్చిపోయావని అర్థము. self-indulgence - నీకు యేమి జరిగింది అన్నదికాదు, యితఱులకు నేను యేమి చెయ్యగలుగుతున్నాను అన్నది ముఖ్యము.

self- aggrandizement - నేను చాల గొప్పవాడినైపోవాలి, నన్ను పదిమంది గౌరవించాలి అని అలాంటివాటికోసము యేదైనా చేశారనుకోండి. అది అంత మంచి ఫలితాల నివ్వదుజ. ఇవికాకపోతే self-exclation- నా ఆనందంకోసము చేస్తున్నాను అని అనుకున్నా తప్పే. ఇవికాకుండ మీరు మిగతావి యేవి చేసినా అది ధనాత్మకమైన కర్మ అవుతుంది. 1 నీకోసమే పనిచేయడము. 2 నేను గొప్పవాడినైపోవాలి. 3. నా ఆనందం కోసమే చేస్తున్నాను. ఇవి మూడు లేకుండ మీరు యే పనిచేసినా అది మంచి ఫలితాలనే యిస్తుంది. ఆ మూడుమాత్రము ఋణాత్మకమైన ఫలితములనే యిస్తాయి.

And in meeting every error, trail, every tempation, weather they be mental or physical exprtences, the approach to it should always be in the attitude of " not my will, but thine, O GOD, be done in and through me."

ఈ చివరి మాట ఆధ్యాత్మికతయొక్క చివరి స్థితిలో వస్తుంది. నష్టో మోహః, స్మృతిర్లబ్ధ్వా.... స్థితి. ఈ స్థితి రావడానికి గీతలో చెప్పిన 18 అధ్యాయములోని విషయములు మన జీవితములో ఆచరణలోకి రావాలి. అయితే - not my will, but thine, O GOD, be done in and through me- **నీదే అంతా అని** అనుకోవడములో తప్పు లేదు. ప్రతిదినము ధ్యానము చేస్తున్నప్పుడు యీ విషయమును అనుకోండి.

గీతలో జగద్గురువు నిష్కామకర్మగురించి చెబుతూ -- యోగులకు పుణ్యకర్మ, పాపకర్మ లేదు. ఇతఋలకు పాప,పుణ్య, మిశ్రితాలు అనే మూడురకముల కర్మలుంటాయి అని అంటాడు. ఆ మూడరకముల కర్మలు సంచిత, ప్రారబ్ధ, ఆగామి కర్మలు. అవే పాప,పుణ్య, మిశ్రితాలు అనే మూడురకముల కర్మలు. పాప - ఋణాత్మకకర్మ ఫలితాన్నిస్తుంది. పుణ్య - ధనాత్మకకర్మ ఫలితాన్నిస్తుంది. మిశ్రిత - కొన్నిసార్లు ఋణాత్మకకర్మ ఫలితము నిస్తుంది, కొన్నిసార్లు ధనాత్మకకర్మ ఫలితాన్నిస్తుంది. అయితే యోగికి కర్మలే లేవు. కర్మ చేసిన, దాని ఫలితములు ఆయన దగ్గఋకు రావు.

**జాతి-దేశ-కాల-వ్యవసితానామ్-అపి-అనాన్తర్యమ్-స్మృతి-సంస్కారయోః-ఏకరూపత్వామ్** ॥ (ప॥యో॥సూ॥ - కైవల్యపాదము)

ఒక వ్యక్తి యింజనీర్ అయ్యాక ఒక పెద్ద వంతెన కడతాడు. అది కట్టడమువలన ఆ భూమిలో కొన్నివేల యెకరాల భూమి సస్యశ్యామల మౌతుంది. అది ధనాత్మకమైన కర్మయేగా! కానీ ధనాత్మకకర్మ అవ్వడానికి ముందు యేమి జరిగింది?

<u>*1. జాతి*</u> - వంతెన కట్టాలంటే ఆ వ్యక్తి ఇంజనీరింగ్ చదివిన జాతిలోకి వెళ్లాలి. కదా! అతను యెప్పుడో పెరిగి పెద్దవాడయ్యి ఒక వంతెన కట్టడంవలన కొన్నివేల యెకరాల భూమి సస్యశ్యామలమై దేశానికి సేవ చెయ్యా లనే కర్మ అతని కున్నది. కానీ ఆ కర్మ ఘనీభవించడానికి మొదట అతను యింజనీరింగ్ జాతికి చెందాలి. ఇంజనీర్ అవ్వాలి.

<u>*2. దేశ*</u> - అంటే అతను యే దేశములో పుట్టాడో, ఆ దేశములో అప్పుడు ఆ వంతెన కట్టే పరిస్థితులు వుండాలి. ఈ వ్యక్తి పుట్టినప్పుడు పొరపాటున ఆ వంతెన కట్టడాన్ని వ్యతిరేకించే ప్రభుత్వము యేదైనా వున్నదనుకోండి. ఆ వ్యక్తి యింజనీరయ్యినా వంతెన కట్టలేడు. ఇవి రెండు దేశము, జాతికి చెందినవి.

<u>*3. కాల*</u> - ఆ వంతెన కట్టే కాలము యీ వ్యక్తికి 8 సంవత్సరముల వయస్సులోనే వచ్చి వెళ్లిపోయిందనుకోండి! వంతెన కట్టలేడుగా; అప్పుడతను యింజనీర్ అవ్వడు. లేదు యీ వ్యక్తికి 110 సంవత్సరముల వయస్సు వచ్చాక ప్రభుత్వము వంతెన కట్టాలనే నిర్ణయము చేసిందనుకోండి. ముందు యీ వ్యక్తి 110 సంవత్సరములు బ్రతకడుగా! బ్రతికితేనేకదా కట్టేది. కనుక కాలముకూడ సహకరించాలి. కలిసిరావాలి.

జాతి-దేశ-కాలములు మూడు కలిసినప్పుడు మాత్రమే మనము యేదైనా కర్మను చెయ్యగలము. అయితే యీ మూడింటిలో మీ చేతిలో యేది వున్నది? ఏదీ లేదు. ఉన్నదాన్ని వుపయోగించుకోవడమేతప్ప వీటిని మీరు మీకు అనుగుణ్యముగ మార్చుకోలేరు.

**తతః-తద్విపాక-అనుగుణానామ్-ఏవ-అభివ్యక్తిః-వాసనానామ్** ॥ (ప॥యో॥సూ॥ - కైవల్యపాదము)

**ఇంతవఋకు సంచితకర్మగురించి** KARMA IN SUSPENSION తెలుసుకున్నాము..

## ***<u>KARMA AND PROBLEMAS OF HEALTH</u>***

కర్మ సంబంధమైన రోగాలు కొన్ని మనిషిని బాధిస్తాయి.

ఈనాడు మోకాళ్ల నొప్పులు అనేది సర్వసాధారణమైన రోగము. ఇంకా మడమల నొప్పులు, చేతులనొప్పులు...... వస్తున్నాయి. వీటికి రోగనివారణ యెలా చేసుకోవాలా చెప్పాడు. గమనించండి.

Arthric ill health : All the healing that can be accomplished is within yourself. All healing comes from the Divine. Who heals your diseases? The source of universel supply.

వీటికి బయటనుండి యే వైద్యుడు మీ రోగనివారణ చెయ్యలేడు. రోగనివారణ యెక్కడినుండి వస్తోంది? నీలోపలనుండి. నీ రోగములను యెవఱు నివారిస్తారు? భగవంతుడు. అయితే వైద్యులేమి చేస్తారు? రోగనివారణ చెయ్యడానికి కావల్సిన వీలైన పరిస్థితులను కల్పిస్తారు. రోగనివారణమాత్రము మీలోవున్న ప్రాణశక్తి(లైఫ్ ప్రిన్సిపుల్) చేస్తుంది. మీలో ప్రాణశక్తి లేకపోతే వైద్యుడుకూడ యేమీ చెయ్యలేడు.

ఉదా॥ ఒక వైద్యుడు ఒక రోగికి ప్రమాదకరమైన జబ్బు విషయములో మందులిచ్చాడు, తగ్గించేశాడు. తగ్గించాక 'నేను నీ రోగమును తగ్గించానయ్యా! నాకు డబ్బులియ్యి' అని అంటాడు. కర్మవశాత్తు ఆ రోగికి రోగనివారణ జరుగక బ్రతుకలేదు. వైద్యుడుమాత్రము నేను ఆ రోగిని చంపాను అని అనడు. తగ్గినప్పుడుమాత్రము నేనే తగ్గించాను అని చెప్పినవాడు; మఱి మరణిస్తేమాత్రము కర్మవశాత్తు మరణించాడు అని అంటాడుగాని, నేనే చంపాను అని అనడు. వైద్యుడే చంపాడు అని యెవ్వఱు అనరుగ? మఱేమంటాము? కాలమాసన్నమైనదిగనుక చనిపోయాడు అని అంటాము. మఱి బాగుపడ్డప్పుడు మంచి కాలము వచ్చిందిగనుక బాగుపడ్డాడు అని యెందుకు అనరు? మరణమే సమయము వచ్చినప్పుడు జరుగుతుంటే; బాగుపడటము అనేది దేనిమీద ఆధారపడి వుంటుంది? కాలముమీదే!! ఈ విషయముగనుక మీకు అర్థమైతే మీకున్న రోగములు యిప్పటికిప్పుడు తగ్గడము మొదలెడతాయి. అంతేగాక మీ దగ్గఱకు వచ్చేవారి రోగములుకూడ నయమైపోతాయి. ధ్యానములో మీకు అన్ని రోగములు, నొప్పులు, వాపులు తగ్గించుకునేందుకు మీరు అలవరచుకోవల్సిన ఆలోచనావిధానము యిది.

All these various sources come from one source, and the applications are merely to stimulate the atoms of the body. Each cell us like a universe within itself. ప్రతీకణముకూడ ప్రాణశక్తి కలిగివుంటుంది. Weather the influences that act upon a body come from medicine, mechanical appliances, hydro-therapy, or what not, they must neccessarily come from the one source - life itself.

life - జీవితమునుండి మీకు ఆరోగ్యము రావాలితప్ప; వైద్యంవల్లగాని, థెరపీలవలన గాని.........పేరు యేదైనా చెప్పుకోండి, వాటివలన ఆరోగ్యము రాదు. కానీ అవన్నీ యేమి చేస్తాయి? రోగనివారణకు, ఆరోగ్యము రావడానికి సహాయము చేస్తాయి. అసలు సహాయము, పని భగవంతుడు చేస్తాడు. ఆ భగవంతుడినిగురించి ప్రతిదినము తప్పక ధ్యానము చెయ్యాలి. కనుక ప్రతిదినము రెండు సంధ్యలలోను ధ్యానము చెయ్యడము అలవాటు చేసుకోండి. మీలో ప్రాణశక్తి యెక్క డున్నదో చెప్పగలరా? శ్వాసలో. శ్వాస వుంటే, అది నువ్వు వున్నట్లు అని నిరూపణ నిస్తుంది. ఊపిరి లేకపోతే మరణించినట్లు. కనుక ఆరోగ్యమును పొందటానికి ఒకేఒక్క కిటుకు యేమిటంటే ధ్యానములో కూర్చుని కేవలము మీ శ్వాసను గమనిస్తే చాలు! అంతకుమించి జపము, మంత్రోచ్చారణ చెయ్యడము మొదలగునవి యింకేమీ చెయ్యవద్దు. ధ్యానముతో మీ అన్ని రోగములు సర్దుబాటౌతాయి. ధ్యానము చేస్తే మీరు నిజముగ యే వైద్యుని దగ్గఱకు వెళ్లనక్కఱ్లేదు. అయితే రెండు, మూడురోజుల చేసి, మేము ధ్యానము చేశామండి అయినా మాకు ఆరోగ్యము రాలేదండి అని అనకూడదు. కొంతకాలముపాటు క్రమముతప్పకుండ చెయ్యాలి. తప్పక ఫలితములు వస్తాయి. ధ్యానములో శ్వాసను గమనించడము అనేది మొదటి ధనాత్మకకర్మ. అది చెయ్యడము చాల సులభము, తేలిక అని అనుకుంటారేమో; శ్వాసను గమనించడము అనేది మనము చేసే అతి కష్టమైన పని.

నువ్వు యే హోమియోపతి మందులైనావాడు, అల్లోపతి మందులైనా వాడు....... కానీ కావల్సినది యేమిటంటే సరైన మానసికస్థితి. మనస్సును సరిగ వుంచుకోవాలి. అప్పుడు రోగనివారణ జరుగుతుంది. ఆ మానసికస్థితి యేమిటంటే 'ఈ రోగానికి కారణం నేనే' అన్న విషయం ముందు మనస్సులో వుండాలి. నావల్లే నాకు బాధ వచ్చిందిగాని యితఋల వలన రాలేదు అన్న విషయమును బాగ మనస్సులోకి యెక్కించుకోండి. ఈ ఆలోచన వచ్చేస్తే మీకసలు రోగములే రావు. రోగము యెందుకొస్తుందంటే దానికి కారణము యితఋలు అని నువ్వు అనుకుంటావుగనుక. అలాగే నచ్చని పరిస్థితులుకూడ మీవల్లనే వచ్చాయి. కనుక రోగమునకుగాని, అన్ని పరిస్థితులకుగాని కారణము నేనే అని యెప్పుడైతే నువ్వు అంగీకరిస్తావో తక్షణమే నీకున్న రోగము పోతుంది, పరిస్థితులు మారిపోతాయి. కనుక ధ్యానము చేస్తున్నప్పుడు మీ ఆలోచనావిధానమును మార్చుకోండి. తప్పక ఫలితములను పొందుతారు. ఎప్పుడైతే నా రోగమునకు కారణము నేను అని నువ్వు ఆలోచించి తెల్సుకుంటావో, అప్పుడు నువ్వు చేసిన తప్పేంటే నీకు దానంతట అదే తెలుస్తుంది.

Did the master heal all people alike?

Didn't he use mechanical applications some?

Did he tell others to pass a word along?

Didn't he simply use the spoken word on others?

Remember this basis, this first principle, " The Lord, thy God is one." In every realm, then, of mind, body, and soul, there is an attunement to the oneness. Each phrase its attributes and its limitations. Only in him is the full oneness.

గురువు లేక భగవంతుడు రోగనివారణ అందఋకి ఒకేలా చేస్తాడా? చెయ్యడు. కొందఋకి యాంత్రికవిధానమును అనుసరించి నయము చేస్తాడు. కొందఋని కొంతకాలముపాటు మంత్రములను జపించమంటాడు. దానితో వారి రోగము నయమౌతుంది. కొందఋకి తనే మంత్రములనుచ్చరించి నయము చేస్తాడు. ఇవన్నీ గురువుకు వుపకరణాలు మాత్రమే! మాధ్యమాలు మాత్రమే! అయితే అసలు మాధ్యమము యేమిటి? ఆ ఒకే ఒక్క మూలము. దానినుండి రోగనివారణ చేశాడు.

ఉదా॥ క్రీస్తు. కొందఋకి మందిచ్చాడు, కొందఋకి పండో యేదో యిచ్చాడు, యింకొందఋకి యింకోటేదో యిచ్చాడు........ వాటిద్వారా రోగనివారణ చేశాడు.

Marriage and destiny of women. This depends on what you set as your ideal. All of these four people havebeen associated with you in the past - some as helpers, some as hinderers.

<u>ప్రశ్న</u> : ఒకావిడ తనకు పెళ్లి యెప్పుడు అవుతుంది? అని అడిగింది

<u>*కేసీ జవాబు :*</u> అసలు నువ్వు వివాహము యెందుకు చేసుకుంటున్నావు? అని ఆవిడని తిరిగి ప్రశ్నించాడు.

ఈనాడు వివాహాన్ని మగవారు కట్నము వస్తోందనో లేక పిల్ల సంపాదిస్తోందనే చేసుకుంటున్నారు. ఆడువారుకూడ వరుడుకి యేదో మంచి వుద్యోగంవుందికాబట్టి హాయిగ జీవించవచ్చు అని వివాహము చేసుకుంటున్నారు. ఇవేమీ ఆదర్శములు కావు. ఆదర్శము అంటే నీ జీవితలక్ష్యము యేమిటి అని. ఈనాడు యెవఋకి నిజముగ లక్ష్యము లేదు, ఆదర్శము లేదు. కనుక దాదాపు అన్ని వివాహములు భంగకరముగానే వున్నాయి. ఈనాడు యే వివాహము నిజమైన వివాహము కాదు. ఎందుకు?

Do make the home your career, for this is the greatest career any soul can make in the earth.

ఏ ఆత్మ అయిన వివాహము అనేదాన్ని భూమిమీద సాధించగలిగే అతి గొప్ప -career- వృత్తిగ తీసుకోవాలి. మీరలా భావిస్తున్నారా? వివాహము చేసుకునేవారుగాని లేక చేసుకున్నవారుగాని యీ భావనను అనుభూతి చెందుతున్నారా? వివాహము అనేది ఇంజనీరింగ్ మొదలగువాటిలాగ ఒక వృత్తి అని అనుకోవడము లేదు. కానీ మన ఋషులు " ధన్యో గృహస్థాశ్రమః" అన్నారు. వ్యాసుడు ఒక చోట యీ మాట వ్రాస్తాడు. ఎందుకంటే మిగతా మూడు ఆశ్రమాలు దానిమీద ఆధారపడి వున్నాయి. ఉదా॥ సన్యాసికి భోజనము పెట్టడానికి ఒక గృహస్థు అక్కడుండాలి. అందఱూ సన్యాసులైతే, అక్కడ పెట్టడానికి యెవఱూ వుండరు. ప్రపంచ మనుగడ కష్టము. అలాగే మిగతా రెండుకూడ గృహస్థాశ్రమముమీదే ఆధారపడి వున్నాయి.

కనీసం మీ పిల్లలకైన -career- వృత్తిని యెలా యెంచుకోవాలో నేర్పండి. వివాహ జీవితాన్ని యెలా విజయవంతం చేసుకోవాలో మీ పిల్లలకు నేర్పండి. వృత్తి అనే దాన్ని - యీనాడు వుద్యోగముగా, సంపాదించే మార్గంగ తీసుకుంటున్నారు. కనుక వుద్యోగమో లేక సంపాదించే మార్గమో లేనివాడికి మా అమ్మాయిని యిచ్చి వివాహము యెలా చేస్తామండి అంటారు తల్లిదండ్రులు. వివాహము అనేది ఒక వృత్తి. కర్మసిద్ధాంతములో చెప్పిన యీ వృత్తి అనేది ఇంజనీరింగ్ మొదలగు వృత్తుల కన్నా చాల గొప్పది. దాన్ని సవ్యంగ కొనసాగించడానికి మీ పిల్లలకు మీరు యెలాంటి శిక్షణ నిస్తున్నారు? ఉదా॥ తల్లిదండ్రులు తమ కూతురుకు వివాహము చెయ్యాలనుకుంటున్నారు. అయితే ఆ ఆడపిల్లకు వంటచెయ్యడము రాదు. మఱి ఆ పిల్లకు వివాహము చేస్తే ఆ యిల్లు యెలా వుంటుందో వూహించుకోండి. అలాగే మగపిల్లవాడికి డబ్బులు యెలా సంపాదించాలి. సంపాదించిన డబ్బను యెలా ఖర్చుపెట్టాలి? సంపాదించిన డబ్బును యెలా సద్వినియోగము చెయ్యాలి? మొదలైనవిషయములు తెలియవు. మఱి ఆ పిల్లవాడికి వివాహము చేస్తే అతను కుటుంబమును యెలా నడుపుతాడు? మఱి మీ పిల్లలకు మీరు యేమి సంస్కారాలు నేర్పుతున్నారు? వివాహము చేస్తే దాన్ని సవ్యముగ నిర్వర్తించడానికి కావల్సిన అర్హత వారికి వుండాలి. వంట చెయ్యడము అనేది యెంత గొప్ప సేవ? ఆడపిల్లలు 'ఎప్పుడు మేమే సేవ చెయ్యాలాండి మగవారు సేవ చెయ్యనక్కఱ్లేదా?' అని యెదురు ప్రశ్నిస్తారు. దీనికి యెవఱము జవాబు చెప్పలేము. వారు సేవ చెయ్యకపోతే మేము సేవ చేస్తాము అనే సంస్కారమును యెందుకు అభివృద్ధి చేసుకోరు? తల్లిదండ్రులు పిల్లలలో ఆ సంస్కారమును అభివృద్ధి చెయ్యాలి.

To a few it is given to have both a career and a home, but the greatest of all career is the home, and those who shun it shall have much yet to answer for. For this is the nearest emblem of what each soul hopes eventually to obtain, a heavenly home. Then make your home as a shadow of heavenly home.

చాలా తక్కువమందికి పిల్లలను చూసుకోవడము, వుద్యోగము చెయ్యడము అనే అవకాశము వుంటుంది. ఈ విషయములో మొత్తము ప్రపంచము భ్రష్టుపట్టిపోయింది. ఉద్యోగము ముఖ్యమైనదేతప్పకుటుంబమును నిర్వహించే వ్యవస్థగురించి అసలు పట్టించుకోవడములేదు. అందుకనే వివాహవ్యవస్థ దెబ్బ తిన్నది. దీనికి మఱో కారణము యేమిటంటే - మనము వివాహము అనేది ఒక వృత్తి అని మర్చిపోయాము.

but the greatest of all career is the home, and those who shun it shall have much yet to answer for.

బాధ్యతలు వదిలేసి మేము వుద్యోగాలు చేసుకుంటున్నాము అనేవారు జాగ్రత్తగ వుండండి. తస్మాత్ జాగ్రత్త!! మంచిమంచి కుటుంబాలు వుంటే మంచి సమాజము యేర్పడుతుంది. సమాజము అనేది అనేక కుటుంబాల కలయిక. మంచి కుటుంబాలు వుంటే అది ఒక స్వర్గము. ప్రతి యిల్లు ఒక స్వర్గములాగ వుంటే సమాజము స్వర్గముగ మారుతుంది.

అట్లాగాకుండ నేను సమాజమును స్వర్గముగ మారుస్తాను అని తనింటిని తాను ముక్కలు చేసుకుంటే అసలు స్వర్గముగ మారటానికి యేమున్నది అక్కడ?

Remember for every act, for every indifference, for every neglect, for every disparagement or misuse of the gift of life, we are finally held responsible.

ఒంటరితనము : కొందఱికి పెళ్లవుతుంది. అయినాకూడ యేదో కారణముచేత బాధలుపడుతువుంటారు. ఒంటరిగ వుంటారు. కొందఱికి వివాహము కాకపోవడమువలన ఒంటరిగ వుంటారు. కొందఱు వివాహము అయినా కొన్ని కారణములవలన ఒంటరిగ వుంటూవుండవచ్చు. అన్నింటికి కారణము కేసి యేమి చెబుతాడంటే - ఆత్మహత్య. ఆత్మహత్య అంటే బలవంతపు చావనేగాదు, యెదుటివారిపట్ల నిర్లక్ష్యము. నిందించడము. తిట్టడము. ఇవన్నీ ఆత్మహత్యకు సమానము.

అర్జునుడి కొకసారి ధర్మరాజుమీద కోపము వచ్చిందిట. ఎందుకు? మహాభారతయుద్ధములో అభిమన్యుడు మరణించాడు. నేను ఒక్కరోజు వేఱోచోట యుద్ధము చెయ్యడానికి వెళితే మీరు నా కొడుకుని రక్షించలేకపోయారు. నేను ధర్మరాజును చంపేస్తాను అని కత్తి తీస్కుని బయలుదేరుతాడు అర్జునుడు. అప్పుడు శ్రీకృష్ణుడు ఆపుతాడు అతన్ని. అర్జునుడితో 'నువ్వు ధర్మరాజును తిట్టింది చాలు, చంపినట్లే' అంటాడు.

తిడితేచాలు మనిషిని చంపినట్లే. మఱి మీరు వుదయము లేచిన దగ్గఱ్నుంచి యెన్నిసార్లు తిడతారో! అంటే యెన్నిసార్లు చంపారో అనేగా!! ఈ కర్మకు సంబంధించిన ప్రతిచర్య యేమౌతుందో!! ఆలోచించుకోండి. భగవంతుడు నీకు జీవించడానికి అవకాశమిస్తే కొట్టుకుంటు, తిట్టుకుంటు, నువ్వు చవటవి అంటే నువ్వు చవటవి అని అనుకుంటూ, నువ్వు నా జీవితమును పాడుచేశావు అని యేడ్చుకుంటూ జీవించే దంపతులు యేడుస్తూనే జీవిస్తారు. ఆ కుటుంబము అలానే వుంటుంది. మనిషికి అసలు జీవించడము చేతకావడము లేదు. ఎంత గోలగ, ఘోరముగ జీవిస్తున్నారో వారు. అలాంటివారు ఒంటరిజీవితమునే అనుభవిస్తారు. మీరు కుటుంబాలలో జీవిస్తున్నారు అని అనుకుంటున్నారేతప్ప మీలో యెవఱికి మఱొకరితో సంబంధము లేదు. ముఖ్యముగ మానసిక సంబంధము. భార్యాభర్తలమధ్య సంబంధము లేదు, పిల్లలమధ్య తల్లిదండ్రులమధ్య మానసిక సంబంధము లేదు..... దీనికి కారణము ఆత్మహత్యకు పాల్పడటము. ఆత్మహత్య అంటే బలవన్మరణ మనేకాదు. ఎదుటి మనిషిని తిట్టడము, నిర్లక్ష్యము చెయ్యడము మొదలగునవి. ఎదుటి మనిషిని చంపాలా యేమిటి. నిర్లక్ష్యము చేస్తే చాలు, తిడితే చాలు చంపినట్లే! ఈనాడు ఎవఱికి యెవఱితోను సంబంధము లేదు. నేను పిల్లవాడిని బడిలో చేర్పించి డబ్బులు కట్టేశానండి. కావల్సిన వస్తువులు కొనిపెడుతున్నాను, అది చేస్తున్నాను, యిది చేస్తున్నాను అని అంటారు. ఇవన్నీచేస్తే అయిపోయినట్లేనా! మంచి సంబంధములు వుండాలి.

How soon expect a marriage? When you have proved it will come about.

ప్రశ్న : మా పిల్లలకు వివాహము అవ్వడము లేదండి. ఎప్పుడు అవుతుంది?

కేసి జవాబు : అసలు నీకు వివాహము చేసుకునేందుకు అర్హత యేమి వున్నదో నిరూపించు.

లక్షల రూపాయల కట్న మిస్తామండి అంటారు. డబ్బుతో అన్ని కొనగలరా? వివాహం ఒక వృత్తి అని నిరూపించు, అప్పుడు నీకు వివాహము అవుతుంది. పూర్వము 8 సంవత్సరములకే వివాహము అయ్యేది. వారు కుటుంబమును చక్కగ నిర్వహించేవారు. మన చరిత్రలు దీన్ని నిరూపిస్తున్నాయి. ఈనాడేమో పిల్లలకు పనిచెప్పండి అంటే 'మా అమ్మాయి చదువుకుంటోందండి, వంట యెలా చేయిస్తాము మేము? అని అంటున్నారు. వంట చేయించడము నేర్పకు. తర్వాత భార్యాభర్తలు యిబ్బందిపడతారు.

తర్వాత చేసే యింకో తప్పు యేమిటంటే సేవ చెయ్యరు. దీనికిగాను పెళ్లికాని ఆడపిల్లకు/పిల్లవాడికి ఒక సలహా యేమిటంటే - వివాహాలు జరుగుతున్నప్పుడు లేదా మంచి కార్యక్రమము జరుగుతున్నప్పుడు భోజన సమయంలో మంచినీరు పొయ్యాలి. అది మొదటి నియమము. నువ్వు మఱొకరి వివాహమునకు వెళితే ఱేపు నువ్వు యింకొకఱికి అలాంటి అవకాశము యిచ్చే హక్కు వస్తుంది. ఇది కర్మసూత్రమును ఆచరణలో పెట్టడానికి చెప్పారు మన పెద్దలు. పెళ్లికానివారు ముందు అన్ని వివాహములకు హాజరవ్వండి. అక్కడ సేవ చెయ్యండి. మంచినీరు పొయ్యండి. తల్లిదండ్రులు వారిచేత ఆ పనిచేయించాలి. ఈనాడు సేవ అనేది పోయింది. నేడు మగపెళ్లివారు, ఆడపెళ్లివారు యిద్దరు చెక్‌బుక్స్ పట్టుకున్నారు. అన్ని పనులు డబ్బుతో చేయిస్తున్నారు. కనుక యిద్దఱు తప్పు చేస్తున్నట్లే!! సేవ చేసే అవకాశము కోల్పోతున్నారు యీనాటి మనుష్యులు.

తర్వాత యీనాటి మనుష్యులు చేస్తున్న యింకొక విచిత్రమైన పనియేమిటంటే మా అమ్మాయికి పెళ్లి, తప్పక రండి అని యింటికి వచ్చి ఆహ్వానిస్తారు. వెళ్లేవారు సరిగ భోజన సమయానికి వెడతారు. భోజనము చేస్తారు వచ్చేస్తారు. పెళ్లిమాత్రము చూడరు. అంటే వాళ్లు పిలిచింది భోజనానికో లేక పోళ్లికో నాకు అర్థము కాదు. వీరు వెళ్లింది భోజనానికో లేక పోళ్లికో! అంతా గందరగోళముగ వున్నది. పెళ్లికి పిలిస్తే ముందు పెళ్లి చూడాలి. తర్వాత భోజనము. ఇప్పుడేమో ముందు భోజనము తర్వాత వీలుంటే పెళ్లి చూస్తారు లేదా వచ్చేస్తారు.

పెళ్లిళ్లు యెందుకు విజయవంతము గావడము లేదో గమనించండి. పెళ్లికి మీరంత విలువిస్తున్నారన్నమాట!! పిలవడానికి వచ్చినవాడుగూడ నువ్వు పెళ్లి సమయానికి రావుగ, అందుకే భోజనమునకు పిలుస్తున్నాను అంటాడు. పెళ్లికి వెళ్లేవాడుగూడ అలానే వెడుతున్నాడు. దొందూదొందే!! ఇంక అప్పుడు కర్మ మొదలౌతుంది. ఎందుకంటే అసలు ఆ పెళ్లి జరగడము యెవఱికి యిష్టము లేదు. మీరు పెళ్లి చూడకుండా భోజనము చేసి వస్తున్నారు. మఱి పెళ్లిళ్లు విఫలమవ్వక యేమౌతాయి? మీరు చేస్తున్న ఆ తప్పును తెలుసుకుని దాన్ని దిద్దుకోండి. కర్మ మిమ్మల్ని యెంతలాగ వెంటాడుతుందో గమనించుకోండి. జీవితమును దిద్దుకోండి.

తర్వాత సమస్య. చాలామంది వుద్యోగము లేకుండా బాధపడుతువుంటారు. దానికి కారణము చెప్పిన వెంటనే పని చెయ్యకపోవడము. తల్లి, పిల్లవాడితో నాయనా!బాబు! దుకాణమునకు వెళ్లి ఒక అగ్గిపెట్టె తీసుకురా అంటుంది. పిల్లవాడు తర్వాత తెస్తాను అంటాడు. మీకు తెలియకుండానే కర్మను యెలాగ నాటుకుంటున్నారో చూస్కోండి. అదికూడ ఋణాత్మకకర్మను నాటుకుంటున్నారు. మీకు వుద్యోగముకూడ 'తర్వాత' వస్తుంది. ఇలాంటివి యెన్ని 'తర్వాతలు' చేసుకున్నారో మీరు. ఇలా చేసి నాకు వుద్యోగము రావడములేదండి, నాకు పెళ్లి కావడములేదండి అంటారు. నువ్వేమో నీ అంత మంచివాడు లేడనుకుంటావు. కానీ ప్రకృతి దృష్టిలో నువ్వొక వెధవవి. ఒక చిన్న పని చెపితే వెంటనే చెయ్యకుండ నువ్వు దాన్ని ముందుకు నెడితే నీ జీవితములో యెన్ని విషయములు అలా ముందుకు ముందుకు వెడతాయి? ఇన్నిచేసినా ప్రకృతి దయతలచి నీకు కావల్సినవి సమకూరుస్తోంది. అందుకు ఆనందించండి. కర్మసిద్ధాంతముగనుక అర్థమైతే జీవితమును మీ యిష్టమొచ్చినట్లు మార్చుకోవచ్చు. అనేక అద్భుతములు చెయ్యవచ్చు. అయితే అందులో వున్న ప్రతి అడుగు మీకు తెలియాలి. ప్రతిచరణము అవగాహన అవ్వాలి.

కర్మ చెయ్యడములో మీరు ధనాత్మకకర్మను మాత్రమే చెయ్యగలరు. ఋణాత్మకకర్మను చెయ్యలేరు. కర్మవల్ల ఋణాత్మక ఫలితము యెందుకు రాదు అంటే యెదుటివాడు ఋణాత్మక ఫలితమును ఆశించడుగదా! కనుక ఋణాత్మకకర్మను మీరు చెయ్యలేరు; మీకు మీరు తప్ప!! కానీ ధనాత్మకకర్మను మీరు యెప్పుడు చెయ్యవచ్చు. అది చాల అద్భుతమైన విధానము. దాన్ని మర్చిపోయాము. ఇక్కడ జ్యోతిష్యశాస్త్రము చాల సహాయము చేస్తుంది.

Never again : Not karma retribution but karma self-decision, not out of spiritual and loving renunciation, made out of the ego- inspired desire not to be humiliated after giving affectoin. Through loneliness the sin of rejection of live is understood.

కొన్ని జన్మల క్రిందట కొన్ని విశేష పరిస్థితులలో కొన్ని ఆత్మలు భార్యాభర్తల సంబంధ విషయములో దెబ్బతింటాయి. అలా దెబ్బతినడానికి కారణములు చాల వున్నాయి. అందువల్ల ఆ ఆత్మ యేమనుకుంటుంది? ఇంక నేను వివాహము చేసుకోను అని నాలుగు జన్మల క్రిందట అనుకుంటుంది. ఈ జన్మలో కూడ అదే విధముగ గడుపుతుంది. ఇలాంటి వాటన్నింటికి నివారణ యేమిటంటే - 1. ధ్యానము చెయ్యడము, 2. శుభకామన చెప్పుకోవడము. ఈ రెండింటితో వారి అన్ని కోరికలు, కర్మలు తీరుతాయి.

Homosexuality : Recent change in sex and the almost insurmountably strong carry over of opposite-sex traits. POLARATY Ego's attention drawn to correct the trait.

విదేశాలలో హోమోసెక్సుయాలిటి యెక్కువగా వున్నది. అసలు దీనికి కారణము యేమిచెబుతాడంటే - ఒక మనిషి తన గతజన్మలో ఆడమనిషిగ పుట్టింది. ఈ జన్మలో మగమనిషిగ పుట్టింది. అప్పుడు ఆ ఆత్మ కోరికలు, చేతలు యెలా వుంటాయి? అమ్మాయికి లాగే వుంటాయి. ఇది హోమోసెక్సుయాలిటికి దారితీస్తుంది. అలాగే ఆడువారికికూడ యీ సూత్రము వర్తిస్తుంది. దీనికి సంబంధించిన అనేక వివరాలు శ్రీచక్రవివరణలో లభిస్తాయి.

ONLY THROUGH REINCARNATIONS DOMINANCE AND SUBMISSVENESS BE FUSED INTO COMPLETE POISE.

అసలు యీ జన్మలు తిరిగితిరిగి రావడము అనేవి యెందుకంటే 'సమత్వం యోగ ఉచ్యతే' అనేది సాధించడానికి. నువ్వు అన్ని విషయములలోను అధికారికముగ వుండాలి మఱియు సబ్‌మిసివ్ అనేది నేర్చుకోవడానికి. ఈ రెండు ఒకదానికి మఱోటి వ్యతిరేకము. అది నేర్చుకోవడానికి జన్మపరంపర వుంటుంది.

Each person has freedom of will and choice with regard to the marriage partner as with regard to everything else,

కొంచెము కేసీ చెప్పిన విషయము అర్థమైతే మనకేమి తెలుస్తుందంటే మగ/ఆడ 35 విషయములను గమనించి వివాహబంధములో తన భాగస్వామిని యెన్నుకోవాలి. అందుకోసము యీ పెళ్లిచూపులు మొదలగునవి యేర్పాటు చేసినది. మన పూర్వులు యెంతో ఆలోచించి నిత్యజీవితములో మనిషి సుఖముగ వుండేందుకు అనేక విషయములను యేర్పాటు చేశారు. దానిలోని అంతరార్థము తెలియక మనకు యీనాడు అవి అర్థములేని కర్మకాండల్లాగ అనిపిస్తుంది. తరచిచూస్తే విషయము బోధపడుతుంది. ఈనాడు అమ్మాయిలు పెళ్లిచూపులు అనగానే యింతెత్తున లేచి 'మేమేమన్నా సంతలో అమ్మకానికి పెట్టిన పశువులమా! మాకు యీ తతంగము వద్దు' అని అంటున్నారు. తల్లిదండ్రులుకూడ దాన్ని పెంచిపోషిస్తున్నారు. పెళ్లిచూపులు యేర్పాటు చేయడంలోని అంతరార్థము మఱియు విషయము అదికాదు. మీ భాగస్వామని యెన్నుకోవడానికి మీకు 35 రకాల అవకాశములున్నవి. పెళ్లిచూపులప్పుడు ఆ అవకాశములను, వారి జీవితలక్ష్యము యేమిటి? దాన్నెలా సాధించాలి ? మొదలగు విషయములను రెండు కుటుంబాలవారు కల్సి మాట్లాడుకోవాలి. ఇదివఱకు పెళ్లిచూపులు అనగానే యివంతా జరిగేవి. ఈనాడో! కట్నాలు, కానుకలు మొదలైన విషయాలు మాట్లాడుకుంటున్నారు. ఇష్టమైతే వివాహమును నిశ్చయించుకుంటున్నారు, లేదంటే లేదు. అసలు జీవితలక్ష్యము యేమిటి? దాన్నెలా సాధించాలి అనేవి మర్చిపోయి అనవసర విషయములు మాట్లాడుకుంటున్నారు. అందుకనే వివాహవ్యవస్థ అంతలాగ దెబ్బతిన్నది.

but that the act of making a choice is like the act of boarding a bus.

అయితే చివఱకు నువ్వు వివాహము విషయములో ఒక నిర్ణయమును తీసుకున్నావు. అంటే ఒక బస్సు యెక్కేశావన్నమాట. అంటే పెళ్లికూతురుకుకూడ అదే బస్సు యెక్కాలనుంది. నీకూ అదే బస్సు యెక్కాలనుంది. మిగతాబంధువులకు కూడ వారిద్దఱు అదే బస్సు యెక్కాలనున్నది. **కనుక పెళ్లి కుదిరింది. వివాహము జరిగిపోయింది. అయితే అసలు** destination - మీరు యెందుకు పెళ్లి చేసుకుంటున్నారు. మీ లక్ష్యము యేమిటి? ఏ ఆదర్శమున్నది?

You are commited to reavel together till the destination is reached, along with those who will board and those who may get down - all karmically balanced and adjusted.

ఒకసారి బస్సు యెక్కాక యింక అందులో ప్రయాణము కొనసాగించాల్సిందే! వారు ఆ నిర్ణయమునకు కట్టుబడి వుండాల్సిందే. అయితే మధ్యన అనేకమంది బంధువులు వుంటారు. ఉదా॥ బావమఱుదులు, మఱదలు. వాళ్లుకూడ మీతో కల్సి అదే బస్సు యెక్కుతువుండాలి. అయితే వాళ్లు యెక్కుతువుంటారు, దిగుతూవుంటారు. మనకు తెల్సినా, తెలియకపోయిన అంతాకూడ కర్మను సమానము చేయడానికే యిదంతా జరుగుతుంది, చివరకు కర్మసమానమౌతుంది. సమత్వము వస్తుంది.

**కొంతమందికి వివాహ మైనా సంతానము కలుగదు.**

Can I have a child? Make yourself a better channel physically, mentally and spiritually. People are too prone to look conception as a physical condition.

<u>ప్రశ్న</u> : ఒకసారి కేసీ దగ్గఱకు ఒక జంట వచ్చి నాకు సంతానము కలుగుతుందా? అని అడిగారు.

<u>కేసీ జవాబు</u> : మనిషి తననుతాను భౌతికంగ, మానసికంగ మఱియు ఆధ్యాత్మికముగ సంతానవంతులవ్వడానికి తగిన వుపకరణముగ మలచుకోవాలి. అప్పుడు మాత్రమే ప్రకృతి సంతానమును ప్రదానము చేస్తుంది.

ఈకాలములో చాలామందికి సంతానలేమి అనేది ఒక అతి పెద్ద సమస్య. సంతానము కలుగకపోవడానికి కారణము Make yourself a better channel physically, mentally and spiritually. మనిషి తననుతాను భౌతికముగ, మానసికముగ మఱియు ఆధ్యాత్మికముగ సంతానవంతులవ్వడానికి తగిన వుపకరణముగ మలచుకోవాలి. అప్పుడు మాత్రమే ప్రకృతి సంతానమును ప్రదానము చేస్తుంది.

భౌతికముగ చూడటానికి అందఱూ బాగానే వుంటారుగాని, మానసికముగ మఱియు ఆధ్యాత్మిముగ వాఱిలో జీవనము లేక ప్రాణము వుండదు. ఈకాలపు మనుష్యులలో ఆలోచనాశక్తి లేదు. మీరసలు ఆలోచించలేరు. మీకు యేదైనా సమస్య వస్తే వెంటనే ప్రక్కవాడిని సలహా అడుగుతారు. ప్రక్కవాడి సలహా మనము యెప్పుడు అడుగుతాము? మనకు మనము నిర్ణయము తీసుకోలేనప్పుడు. సలహా తీసుకోకుండా నాకు నేను నిర్ణయములు తీసుకుంటున్నాను అని మీలో యెవరైనా చెప్పగలరా? సలహా యివ్వడము సులభమే. కాని దాన్ని ఆచరించడము కష్టము. ఎదుటివారికి చాల తేలికగ సలహా యిస్తారు. కానీ ఆ సమస్య మీకే వస్తే! పరిష్కరించుకోలేరు. మన విద్యావిధానములో దీనికి సంబంధించిన మానసికసంసిద్ధత అనే విద్యను పాఠ్యాశంగా నేర్పడం లేదు. అటువంటి విద్య నేడు విద్యార్థులకు లభించడంలేదు.

మీలో మానసికసంసిద్ధత లేదు. అది రావాలంటే అనేక పుస్తకములు చదవాలి. కర్మసిద్ధాంతము తెలిస్తే మీ ఆలోచనా విధానము చాల సులభముగ సరైన దారిలో పడుతుంది.

People are too prone to look conception as a physical condition.

సంతానలేమి అనేది భౌతికసమస్య అని చాలామంది అనుకుంటారు. కానీ కాదు. తర్వాత చాల విచిత్రమైన విషయము యేమిటంటే పురుషుడు, స్త్రీ గర్భధారణకు ముందే శిశువును మూడునెలలు మోస్తాడు. శిశువు మూడునెలలు ముందే భర్తలోకి ప్రవేశిస్తుంది. తర్వాత భర్తనుండి భార్యలోకి ప్రవేశిస్తుంది. ఈనాడు మగవారికి యీ విషయమే తెలియదు. సంతానము భూమ్మీదకు వచ్చే ముందు యేమి జరుగుతున్నదో, యెంత వ్యవస్థ అక్కడ పనిచేస్తున్నదో యీనాటి దంపతులకు తెలియదు.

You are the bows from which your children as living arrows are sent forth.

ధనుస్సులో - నారము అనేది నారి. భార్యాభర్తలలో పురుషుడు ధనుస్సును సంధించి వదిలితే నారము బాణమును వదులుతుంది. మీ పిల్లలే మీ బాణములు. బాణము అనగ యేమిటి? లక్ష్యమును ఛేదించే వుపకరణము. మీ లక్ష్యమును మీరు వారి ద్వారా చేరుతారు. సంతానము లేనిదే మీరు మీ లక్ష్యమును చేరలేరుగనుక సంతానము లేకపోతే బాధపడతారు. పూర్వులు అందుకు బాధపడేవారు. పుత్రులు లేకపోతే గతి లేదు అనేవారు అందుకే. సంతానము వుంటేనే లక్ష్యమును చేరుకుంటారు. ఈనాడు ఆ లక్ష్యము అనేది లేదుగనుక సంతానము లేకపోయిన పఱ్వాలేదు. లక్ష్యము వుంటే మాత్రము పిల్లలు వుండాల్సిందే! ఈ విషయము అర్థమైతే పిల్లలు పుడతారు. మన తాతతండ్రులకు సంతానము చాల యెక్కువగ వుండేది. ఒక్కొక్కళ్లు పదిమందికి తక్కువకాకుండా కనేవారు. అకస్మాత్తుగ దంపతులకు సంతానలేమి అనే సమస్య వచ్చింది. దీనికి కారణము యేమిటంటే మీకు లక్ష్యము వున్నది, దాన్ని పిల్లల ద్వారా సాధించాలి అనే విషయమును మర్చిపోవడమే!!

నువ్వు తల్లి/తండ్రి గ అవ్వాలంటే నువ్వు యే లక్ష్యమునకు వెళ్లాలో చాల స్పష్టముగ చెప్పగలిగితేనే పిల్లలు పుడతారు. మీరు యేమి సంపాదిస్తారు అనేదాన్నిబట్టిగాదు సంతానము వచ్చేది. మీ జీవితములో లక్ష్యము యేమిటి? అనేది ముఖ్యము. ఈనాడు మీరు దీనికి చెప్పే జవాబు యేమిటంటే - మేము మా పిల్లవాడు కల్సి కొన్ని కోట్ల రూపాయలు సంపాదిస్తే చాలండి అంటారు. ఆ లక్ష్యము వుంటే పిల్లలు రారు. ధనసంపాదనకొఱకు పిల్లలు రారు. డబ్బు సంపాదించడ మనేది ఒక లక్ష్యము కాదు. డబ్బు వుండటము అనేది అవసరము. డబ్బు వుంటే నువ్వు నీ లక్ష్యమునకు చేరుకోగలవు. అందులోకూడ ఆ ధనమును సవ్యముగ వుపయోగించుకుంటే. ఉపయోగించుకోకపోతే లక్ష్యమే లేదు. డబ్బు అవసరమే. కానీ ఆ డబ్బుకు, మీ జీవిత లక్ష్యము స్పష్టముగ వుంటే వెంటనే సంతానము వచ్చేస్తుంది. కనుక పిల్లలు కావాలి అంటే ఒక లక్ష్యమును పెట్టుకోండి.

During pregency keep the mental attitude, environment, discussions, and activities to the goal and needs.

గర్భమును కలిగివున్నప్పుడు సరైన మానసికస్థితి కలిగివుండాలి, సాంఘికపరిస్థితులు బావుండాలి. చేసే చర్యలు, మనఃస్థితి, బయటి పరిస్థితులు, చేతలు అన్నీ లక్ష్యమును మఱియు కోరికలను తీర్చేవిగ వుండాలి.

కడుపుతో వున్నప్పుడు భార్యాభర్తలు మఱియు కుటుంబసభ్యులు 9 నెలలు సరిగ గడుపగలిగితే, ముఖ్యంగ కడుపుతో వున్నప్పుడు మన పూర్వులు మనకు చెయ్యమని చెప్పిన పనులు చెయ్యగలిగితే పుట్టబోయే బిడ్డకు కనీసము 17 భాషలు వస్తాయి. పూర్వులు చెప్పిన పనులు : శ్రీమంతములోని అంతరార్థమును తెల్సుకుని ఆ సంస్కారమును జరుపుకోవాలి. అలాగే నిరంతరము భగవన్నామమును స్మరించాలి. ఇంటిలో యెల్లప్పుడు ఒక చక్కని సంస్కారపూరిత వాతావరణము వుండాలి. దీనికి యింటిలోని సభ్యులందఱు కలిసికట్టుగ వుండి ఆ స్త్రీకి కావల్సిన సంస్కారమును అందించాలి. ఇలాంటి వాతావరణములో పుట్టిన బిడ్డ అద్భుతములు సాధిస్తాడు అని అనుటలో సందేహము లేదు.

ఉదా॥ ప్రహ్లాదుడు. నారదమహర్షి, ప్రహ్లాదుడి తల్లి లీలావతి గర్భవతిగ వున్నప్పుడు సీమంతసంస్కారమును యెంత బాగ చేశాడంటే రాక్షసకులములో పుట్టిన బిడ్డ శ్రీమహావిష్ణువుయొక్క పరమభక్తుడయ్యాడు. అదీ సీమంతసంస్కారములోని గొప్పదనము. కనుక గర్భిణికి ఆ 9 నెలలు యెలా జీవించాలో తెలియాలి. ఈనాడు ఆ సమయములో కొట్టుకోవడాలు, తిట్టుకోవడాలు...చేస్తున్నారు. మీకసలు అది ఒక అతి గొప్ప సమయవం మీ జీవిత లక్ష్యమును పొందటానికి వుపయోగపడు కాలము అని తెలియడము లేదు. అసలు మీది యెంత అర్థరహితమైన జీవితమో వూహించుకోండి. ఆ 9 నెలల్లో మీరు మీ పిల్లలకు యేమి నేర్పుతారో వారు అదే అయిపోతారు. మీరు ఆ పసివాడిని వైద్యుడిగ, ఇంజనీర్‌గ .. యేది కావాలనుకుంటే అదిగ చెయ్యవచ్చు. మీ యిష్టము. మీరు యేది కావాలనుకుంటే అది చేయవచ్చు. అయితే గర్భవతిగ వున్నప్పుడు మాత్రము యిది సాధ్యము. ఒక్కసారి బిడ్డ బయటకు వస్తే యింక మీరు యేమి చెయ్యలేరు. అసంభవము. దానికి సంబంధించి మనవారు సంస్కారములు అభివృద్ధి చేశారు. గర్భధారణ, సీమంతము, పుంసవనము దీనికి సంబంధించిన బీజారోపణ చెయ్యడానికి ఋషులు వాటిని అభివృద్ధి చేశారు. చివఱికి అవన్నీ గానాబజానా క్రిందకి మారిపోయాయి. ఆడంబరముతప్ప అసలు విషయము యెగిరిపోయింది.

**మనము హిందువులము, తెలివైనవారము. నిద్రను వదలండి. మత్తును వదలండి. లేచి నిలబడి సంస్కృతిని పరిరక్షించండి. మనమీద హిందూసంస్కృతిని రక్షించవల్సిన బాధ్యత వున్నది. సంస్కారపరంపరను పునరుద్ధరించండి.**

**మీ పిల్లల్లో అయినా సంస్కారాలు అభివృద్ధి చెయ్యండి. మీరు మీ పిల్లలకు కడుపుతో వున్నప్పుడు ఆమాత్రము చెయ్యలేరా! 9 నెలలేగా. రెండు కుటుంబాలు సరిగ ఆలోచించుకుంటే మీ పిల్లవాడిని యేది కావాలంటే అది చేసుకోవచ్చు.**

Infidelity and divorce(crusade incarnations chasitity belt) అసలు యీ రెండు సమస్యలు యెందుకు వస్తున్నాయి? Infidelity - అంటే వివాహేతర సంబంధాలు. divorce - విడాకులు అనగ వివాహబంధము తెగిపోవడము. అసలు యీ సమస్యలు యే కర్మసంబంధవంవలన యెక్కడినుండి మొదలయ్యాయి? అన్నదానికి జవాబు crusade - అంటే క్రైస్తవమత ప్రచారములను యిలా పిలిచేవారు. వారు ఆపని చేస్తున్నప్పుడు కొంతమంది తమ కుటుంబాలను వదిలేసి వెళ్లిపోవల్సివచ్చేది. క్రీస్తుతో వారికున్న సమర్పణ, సంబంధము; వారి కుటుంబాలతో వున్న సంబంధవంకంటే యెక్కువ. అది చాల గొప్పదే. కానీ కర్మసిద్ధాంతము ప్రకారము అది బూమరాంగ్‌కర్మ క్రింద మారింది. కనుక అది వివాహేతర సంబంధము మఱియు విడాకులకు కారణము అయ్యింది.. కర్మ యెలాంటివారినైనా వదలదు. నువ్వు తప్పు చేశావు. జరిమానా కట్టు. నువ్వు క్రీస్తుకోసము నీ ప్రాణములు యిచ్చానంటావు. దానికి రావల్సిన లాభము నీకు తప్పకుండా వస్తుంది. అయితే నీ వివాహమును నువ్వు గౌరవించలేదు. కనుక జరిమానా కడుతున్నావు. కనుక విడాకులు తీసుకోవడము మొదలగునవి యీ జన్మలో చేసిన తప్పులకు శిక్షగాకపోవచ్చుగాని, గతజన్మలలో వారు చేసిన తప్పుకు యీ జన్మలో శిక్ష అనుభవిస్తున్నారు. భార్య లేక భర్తలో ఒక చిన్న కసి వున్నది. నన్ను వదిలేసి నువ్వు మతప్రచారకుడిగా క్రీస్తుకోసము పాఱిపోయావు అనే కసి లోపల వున్నది. ఈ జన్మలో వారు ఆడ/మగగా పుట్టిన అది ముఖ్యముకాదు, వారిలో ఆ కసి లోపల వున్నది. ఆ కసి యీవిధముగ బయటకు వస్తుంది. అది కసి అని తెల్సినప్పుడు ఆ కసి వుండదు. పైన చెప్పిన రెండు వుండవల్సిన అవసరమేలేదు. కానీ అవన్నీ గతజన్మల స్మృతులు. ఆ గతజన్మ స్మృతులను మనము సరిదిద్దుకోలేకపోతే అవి కొనసాగుతాయి. లోపల కసి వున్నదిగదా? దాన్ని పీకెయ్యాలి. ఎలా పీకెయ్యాలి? దానికి జ్యోతిష్యశాస్త్రము భారతీయులకు చక్కని నివారణోపాయము తెలుపుతుంది.

అదేమిటంటే - మహాకామనను మూడుపూటలా చెప్పండి. అది అద్భుత ఫలితాలనిస్తుంది. ఆ బీజములను నాటుకోండి. అది మీ సంచిత, ప్రారబ్ధకర్మలను నాశనము చేస్తుంది.

తల్లిదండ్రులు - పిల్లలు :

నువ్వు నీ బిడ్డగ రావాలని యే ఆత్మను ఆకర్షిస్తావో ఆ ఆత్మే వస్తుంది. నా పిల్లల అదృష్టము బాగోలేదుగనుక నా వుద్యోగము బాగోలేదండి, నా వ్యాపారము బాగోలేదండి..... అని అనకండి. ఎందుకంటే వారి అదృష్టము బాగోలేక నువ్వు వారికి తండ్రివయ్యావు. పిల్లలకు అన్నీ సమకూర్చడానికి నువ్వు బాధ్యత వహించాలి. కనుక మీ కుటుంబసభ్యులను దురదృష్టవంతు లని నిందించకండి.

While it is true that like attracts like, for various karmic reasons ancient antagonists and temperamental opposites are drawn togrther. Try to learn the needed lessons.

కుటుంబంలో మనకు యేది లభించినా ఋణానుబంధరూపేణ పశుపత్ని సుతాలయాః - అంటారు. ancient antagonists – ఎన్నొ జన్మలబట్టి వేఱువేఱుగ ఛీ అంటే ఛీ అని కొట్టుకుంటున్నవారు ఒకే కుటుంబములో చేరుతారు. ఎందుకలా పుడతారు? ఇతఋలతో వున్న సంబంధబాంధవ్యాలను సర్దుబాటు చేసుకోవడానికి, భావావేశాలను అణుచు కోవడానికి, ఒకరినొకరు అర్థము చేసుకోవడానికి. అయినా యీ జన్మలో కొట్టుకుంటుంటారు. వాటినన్నింటిని వదలండి. ఈ జన్మలోకూడ కొట్టుకుంటే అప్పుడు వచ్చేజన్మలో భయంకరమైన పరిస్థితులను యెదుర్కొంటారు. కుటుంబంలో యెవఋ సవ్యముగ జీవిస్తున్నారు అన్నది ప్రశ్నకాదు. నువ్వు సమంగ జీవిస్తున్నావా లేదా అన్నది ప్రశ్న. కనుక నువ్వు సరిగ జీవించు. ఎదుటివారు సవ్యంగలేరండి అనేవారికి, అది వారి అదృష్టమని వారికి తెలియడంలేదు. కుటుంబసభ్యులు, సమాజములోని చుట్టుప్రక్కలవారు సవ్యముగ జీవించకపోతే వారు యెలాంటి సమాజములో తిరిగి జన్మిస్తారో!! నువ్వు సవ్యముగ జీవించకపోతే నీవుకూడ నిమ్నయోనులలోనే జన్మిస్తావు. సవ్యముగ వుంటే మంచి జీవితము వస్తుంది. కనుక నువ్వు సవ్యముగ జీవించుతప్ప; యెదుటివారిగురించి ఆలోచించకు.

Try to learn the needed lessons. .. ప్రకృతి చెప్పిన పాఠములను నీకు అవసరమైన విషయములను గుణపాఠముగ గ్రహించు.

ఒక శాస్త్రవేత్త చేసిన అనేక ప్రయోగములు విఫలమయ్యినా అందులో అతను వేసిన ప్రతి అడుగు పై మెట్టు యెక్కడానికి వుపయోగపడినట్లు, మీరుకూడ విఫలయత్నములను అంటే కుటుంబములో వచ్చే గొడవలను, కష్టములను మీ వున్నతికి తోట్పడే మెట్లుగ భావించండి. అయితే విడాకులు తీసుకునే జంటకు కేసీ యేమని చెబుతాడంటే -ప్రకృతి చెప్పే అవసరమైన పాఠములను నీ జీవితమునుండి గ్రహించు అని.

భారతభూమిలోమాత్రము అసలా విడాకుల ప్రశ్నే రాదు. ఎందుకంటే యీ భూమిలో పుట్టినవారి జీన్స్‌యొక్క పృష్ఠభూమి విడాకులకు అంత సులభముగ అంగీకరించదు. దాన్ని కదిలించలేము. మనకు అవగాహన లేకపోవడమువలన, బలహీనతలవలన యీ గందరగోళములన్నీ జరుగుతున్నాయితప్ప లేకపోతే విడిపోయే ప్రశ్నే లేదు.

A PHYLOSOPHY TO LIVE BY - మనము యేమి నేర్చుకోవాలి? ఎలా జీవించాలి? అనేదానికి

GOD EXISTS : Realize your relationship with the creative foreces - Nakshatras, Rasis and Grahas.

1. భగవంతుడున్నాడు, ఆయన వునికి వున్నది అని అంగీకరించు. దానికి గాను గ్రహనక్షత్రములకు, రాశులకు నీతో వున్న సంబంధమును అంగీకరించాలి. అవి సృజనాత్మక శక్తులు.

మనకు 27 నక్షత్రములున్నాయి. అయితే జ్యోతిశ్శాస్త్రపరముగ మానవజాతిని నియంత్రించేది ఆ 27 నక్షత్రములే. అవే వున్నాయని భావించకండి. ఇంకా చాలా వున్నాయి. అయితే మనిషిని ప్రభావితము చేసేవి ఆ 27

నక్షత్రములే. అలాగే 12 రాశులున్నాయి. 9 గ్రహాలున్నాయి. ఇందులో 7 గ్రహాలు 7 రోజులలో మనల్ని నియంత్రిస్తాయి. ఏ దేశమునకు వెళ్లినా ఆ 7 రోజులు మారవు. అంటే అర్థమేమిటి? అవన్నీ ప్రపంచము అంతటికి చెందినవి అనేగదా! నక్షత్రములవలన - జ్ఞానము, రాశులవలన - కోరిక, గ్రహములవలన - క్రియ సంభవిస్తాయి. అవే ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి. ఈ మూడు కలిస్తే భగవంతుడు. దాన్నే దత్తుడు అని అంటాము. దత్తుడుయొక్క 3 ముఖములు ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, జ్ఞానశక్తే!!

Every soul is a portion of god. ప్రతీ ఆత్మగూడ ఆ పరమాత్మయొక్క అంశే! హిందువులుగ మనము దీన్ని అంగీకరిస్తాము. అయితే మనకు కావల్సినది యేమిటి?

Formulates your ideals and purposes of life. నీ ఆలోచనలను మఱియు నీ జీవిత లక్ష్యమును అది సమీకరిస్తుంది. అయితే దురదృష్టవశాత్తు మన విద్యావిధానము నేడు దీన్ని బోధించుటలేదు. మనంతట మనమే యిది యేర్పరచుకోవాలి.

ఈనాడు ఆదర్శములు మఱియు వుద్దేశ్యము యేమిటంటే డబ్బు సంపాదించడము. లేకపోతే ప్రక్కింటివాడు టి.వి. కొంటే మనముకూడ కొనాలి. ప్రక్కింటివాడు రెండంతస్తుల మేడ కడితే నేను మూడంతస్తుల మేడ కట్టాలి. ఇవి యీనాడున్న ఆదర్శములు మఱియు వుద్దేశ్యములు. ఇవి ముఖ్యముకాదు. అవీ అవసరమే. కానీ వాటికోసమే నువ్వు బ్రతుకనక్కఱ్లేదు. మఱి దేనికోసము బ్రతకాలి? దీనికి మీ దగ్గఱ జవాబు లేదు. మీ జీవితమునకు ఒక లక్ష్యమును పెట్టుకుని, దాన్ని సాధించడానికి కృషి చేయాలి. ఇది యెంత పెద్ద సమస్యో చూడండి.

Life is purposeful - జీవితమునకు వుద్దేశ్యము వున్నది.

దాన్ని సాధించేందుకు పోరాడండి. ఇది ఆత్మ మనకు చేస్తున్న యెంత గొప్ప సహాయమో చూస్కోండి. మనకు మన జీవితోద్దేశ్యము తెలియదు. కానీ జీవితమునకు తెలుసు. మనము దానికి సమర్పణ చేసుకోవాలి. దాన్నే 'కరిష్యే వచనం తవ' అంటాము. ఆ విషయము నిజానికి నీకు తెలియాల్సిన పనిలేదు. ఆ ఆత్మకు లేక దైవత్వమునకు నువ్వు యెందుకు జన్మించావో ముందే తెల్సు. మనము యేమి తప్పు చేస్తున్నామంటే అది మనకు సహాయము చెయ్యడానికి లేక యేదైనా చెప్పడానికి సమయము యివ్వడము లేదు. మనము దానికి మాట్లాడటానికి సమయమివ్వడము లేదు. ఇస్తే ఆ ఆత్మ నీ జీవితలక్ష్యమును చెబుతుంది. దాన్ని సాధించడానికి తగిన ప్రేరణ మఱియు శక్తి నిస్తుంది. ఆ ప్రేరణ మఱియు శక్తి అనేవి ఆత్మనుండి పొందాలంటే ధ్యానము చేసుకోవాలి. అందుకే మూడుపూటలా ధ్యానము చేసుకోమనేది. ధ్యానములో మౌనముగ శ్వాసను గమనించండి. 6 లేక 7 నెలల్లో అద్భుత ఫలితము లొస్తాయి. జీవితమునకు వుద్దేశ్యము వున్నది గనుక కచ్చితముగ ఫలితములొచ్చి తీరుతాయి. సరిగ చేస్తే యెందుకు రావు? వస్తాయి.

Strive to achieve those ideals. ఆ ఆదర్శమును సాధించడానికి పోరాడు!! ఎందుకంటే నీకు ఒక వుద్దేశ్యము వున్నది గనుక. అయితే ఆ ఆత్మ చెబుతున్నదాన్ని నువ్వు వినడములేదు. వినడంలేదుగనుక అనేక కష్టాలను యెదుర్కొనడం జరుగుతోంది. ముందు ఆత్మ చెప్పింది వినాలి. విన్నాక అది చెప్పింది నువ్వు చెయ్యకపోతే; ఆ ఆత్మ తిరిగి నీకు తర్వాత యేమి చెప్పదు. చేస్తేనేగదా యేదైనా చెప్పేది? మొదటి చరణము దాటితేనేగదా రెండవ చరణము చెప్పేది.

Life is continuous. Be active. జీవితము అనేది ఒక కొనసాగింపు. కనుక జాగరూకత వహించు!! జీవితము అలా కొనసాగుతూనేవుంటుంది.

గురువుల చరిత్రలలో మనకు యీ విషయము తెలుస్తుంది. వారు అనేక జన్మలలో జరిగిన విషయములను చెబుతూవుంటారు. నేనుకూడ పైన 95,000 సంవత్సరముల క్రిందట జరిగిన ఒక సంఘటనకు సాక్షిని అని చెప్పాను.

అవన్నీ అలా తెలుసుకోవడము చాల సులభము. అది కష్టమైనదేమి కాదు. కష్టమైన దేమిటంటే - దాన్ని కొనసాగించే సామర్థ్యము. ఇవాళ ధ్యానము చేసి మఱ్నాడే నాకు యేమి రాలేదంటే! కనుక ప్రతిదినము తప్పక ధ్యానము చెయ్యండి. క్రమశిక్షణ అనేది వీటన్నింటికంటే చాల గొప్పది. అది మిమ్మల్ని రక్షిస్తుంది. కాబట్టి ప్రతిదినము క్రమముతప్పకుండ ధ్యానము చేయండి. చేస్తేనేకదా యేదైనా సాధించేది?

All human life operates under law. Be patient. నువ్వేమి నాటుకుంటే అది నీ దగ్గఱకు కచ్చితముగ వస్తుంది. అయితే నీకు సహనము వుండాలి. దానికోసము నువ్వు యెదురుచూడాలి. నేను అందుకే దీనికోసము మూడుపూటలా మహాకామనను చేసుకోమన్నాను. కచ్చితముగ దాని ఫలితములు మీకు వస్తాయి.

Love fulfills the law. Be joyous. **ప్రేమ అనేది మీ జీవితసూత్రమును పూర్తిచేస్తుంది. కనుక ఆనందము వుండండి!!**

ప్రేమించడము అలవాటు చేసుకోవాలి. ఈనాడు మీరు ప్రేమ అనుకుంటున్నది వ్యాపారమే! ఎందుకంటే నువ్వు నన్ను ప్రేమిస్తున్నావా? అయితే యీ పనిచెయ్యి అంటాము. ఎదుటివారు ఆ మాట అంటే మనముమాత్రము వాళ్లు చెప్పిన పని చెయ్యము. కనుక యీనాటి ప్రేమ ఒక వైపే వుంటున్నది. ప్రేమ అనేది యెలా వుండాలంటే - గులాబిపువ్వు వున్నది. అది అడవిలో వున్నా గులాబిపువ్వే, మఱోచోటున్నా గులాబిపువ్వే! దాని అందము, వాసన అలాగే వుంటాయి. అడవిలో నన్ను యెవఱూ చూడటములేదుగనుక నేను నా అందమును, వాసనను వెనక్కు తీసుకుంటాను అని అనదు. ఎప్పటిలానే వుంటుంది. అలాగే నువ్వు ప్రేమయొక్క సహజ ప్రవృత్తిని అలవరచుకోవాలి. నువ్వు దాన్ని సృష్టించుకోనక్కఱ్లేదు. నువ్వు సహజముగానే ప్రేమయొక్క మఱో స్వరూపానివి. కానీ నీ స్థితిని యీ సమాజము, వాతావరణము నాశనము చేసిపాఱేశాయి.

The will of man creates his destiny. Leave the results to god. మనిషి యొక్క కోరిక అతని పరిస్థితులను సృష్టిస్తుంది. కనుక ఫలితమును భగవంతునికే వదలాలి. పరిస్థితులను నువ్వు సృష్టించుకోవచ్చు. అన్ని పరిస్థితులకు నీవే కారణము. అందుచేత ఇతఱులను నిందించకండి. నీ పరిస్థితులను నువ్వే మార్చుకోవచ్చు. సృష్టించుకోవచ్చు.

The mind of man has formative power. Donot seek to evade any problem. విడాకులు కావచ్చు, సుఖముగ లేని సంసారజీవితము కావచ్చు, యేడిపించుకు తినే పిల్లలు కావచ్చు....... యేదైనా కావచ్చు. కానీ మనిషి మస్తిష్కమునకు సృజనాత్మకశక్తి వున్నదని గుర్తుంచుకోండి. కనుక సమస్యలనుండి పాఱిపోవడానికి ప్రయత్నించకండి. ఆధ్యాత్మికత అంటే అది. జీవితమును యెలా సృజించాలి? అనేది ఆధ్యాత్మికత చెబుతుంది. జీవితమును సృజనాత్మకముగ యెలా తీర్చిదిద్దుకోవాలి? అనేది తెలియాలి. జీవితమును యెలా మార్చుకోవాలి. దీనికి జవాబు యేమిటంటే - The answer to all problems is within the self. Be a channel of good to other persons నీకు యే సమస్య వచ్చినాకూడ యితఱులను యేమి అడుగవద్దు. కళ్లు మూస్కొని ధ్యానమునకు కూర్చోండి. ఆ ఆత్మను జవాబివ్వమనండి. అది మీ సమస్యను కచ్చితంగ నివారిస్తుంది. చేసి చూస్తే కచ్చితముగ మీకు అలాంటి అనుభూతులొస్తాయి. సమస్య యేదైన కచ్చితముగ పరిష్కారమును చూపిస్తుంది. సమస్యను దాని యెదుట పెట్టి చూడండి. ఆ ఆత్మయొక్క శక్తినే మన ఋషులు ఇలా అన్నారు -

**అఖణ్డమణ్డలాకారమ్ వ్యాప్తం యేన చరాచరమ్ ।**

**తత్పదం దర్శితం యేన తస్మై శ్రీగురవే నమః ॥**

ప్రపంచములోని ప్రతీది ఆ శక్తియొక్క కొనసాగింపే. కనుక నువ్వు యెక్కడ లాగినా అంతా కదులుతుంది. అయితే మీకు ఆ నమ్మకము వుండాలి. ఆ సూత్రము తెల్సిన తర్వాత దాన్ని ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించండి.

భార్యాభర్తలు, పిల్లలు అందఱు కల్సి ధ్యానము చేసినా, శుభకామన చేసిన అత్యద్భుతమైన ఫలితాలనిస్తాయి. ఒంటరిగ చేస్తే మంచి ఫలితాలొస్తాయి. భార్య మఱియు భర్త కల్సి చేస్తే అద్భుత ఫలితాలొస్తాయి. సామూహికముగ చేస్తే చెప్పలేనంత అద్భుత ఫలితాలొస్తాయి. నిత్యజీవితంలో మీకొచ్చే అనేక సమస్యలనుండి పాఱిపోకండి. దానికి యెదురునిలిచి పోరాడండి. మహాభారత యుద్ధ మప్పుడు కృష్ణుడుకూడ అర్జునుడితో యిదే చెబుతాడు. యుద్ధంనుండి పాఱిపోకు. నిలు, యుద్ధం చెయ్యి అంటాడు. అయితే ఆ ఆత్మ మీకు యేదైనా చెబితే వినండి. వినడమే కాదు; 'నన్నేమి చెయ్యమంటావు?' అని శరణు వేడాలి.

కార్పణ్యదోషోపహతస్వభావః

పృచ్ఛామి త్వాం దర్మసమ్మూఢచేతాః ।

యచ్ఛ్రేయ స్స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే

శిష్య స్తేఽ హం శాధి మాం త్వాం ప్రపన్నమ్ ॥ (గీ అ॥ 2, శ్లో॥7)

**తాత్పర్యము ః కాబట్టి పిరికితనమనే దోషానికి గురి అయిన స్వభావముతో ధర్మ నిర్ణయ విషయములో మోహితుడనగు నేను మిమ్ము వేడుకుంటున్నాను. ఈ స్థితిలో యే సాధనము నాకు శ్రేయస్కరమో అది నాకు వివరించు. మీకు శిష్యుడనూ, శరణాగతుడనూ అయిన నాకు తగిన వుపదేశము యివ్వగలరు.**

ధ్యానమునకు ముందు పై మానసికస్థితిని తెచ్చుకోండి. నాకు వుచితానుచితాలు తెలియడము లేదు. నేను యేమి చెయ్యాలో నువ్వు నాకు చెప్పు అని ఆ ఆత్మను శరణు వేడండి. శిష్యుడు ఒక అడుగు ముందుకు వెయ్యాలి. వేసి గురువుని ప్రార్థించాలి. ప్రార్థించకపోతే గురువు చెప్పడు. అర్జునుడు అడిగిన ఆ ప్రశ్నకు శ్రీకృష్ణుడు 'శిష్యు డేవిధముగ గురువు చెప్పినట్లు చేస్తాడో, అలా నువ్వు నటించు, చెప్పింది చెయ్యి' అన్నాడు. అలాగే మీరుకూడ చెయ్యాలి. అంతేతప్ప ఆత్మ చెప్పింది సబబుగా లేదు అని అనకూడదు.

యోగస్థః కురు కర్మాణి సఙ్గం త్యక్త్వా ధనంజయః ।

సిద్ధ్యసిద్ధ్యోస్సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే ॥ (గీ అ॥ 2, శ్లో॥48)

**తాత్పర్యము ః ధనంజయా! ఆసక్తిని వదిలి సిద్ధి, అసిద్ధి యీ రెంటియందు సమబుద్ధి కలిగి, యోగమునందు నిలచి కర్తవ్యకర్మ లాచరింపుము. సమత్వమునే యోగమని యందురు. ఈ స్థితి సాధించాక చివఱకు మీరు యేమంటారు? నువ్వేది చెబితే అదే చేస్తాను అని.**

మన బాధ్యతలు మనము నిర్వర్తిస్తాము, అన్నీ చేస్తాము. చివఱకు ఆ ఆత్మతో మనము యేమి అంటాము?

నష్టోమోహః స్మృతిర్లబ్ధ్వా త్వత్ప్రసాదాన్మయాచ్యుత ।

స్థితోఽ స్మి గతసన్దేహః కరిష్యే వచనం తవ ॥ (గీ అ॥ 18, శ్లో॥ 73)

**తాత్పర్యము ః అర్జునుడిట్లనెను - హే అచ్యుతా! నీ కృపచే నామోహము నశించినది. నేను స్మృతిని బిందినాడను. నేనిప్పుడు సంశయ రహితుడనై యున్నాను. మీ ఆజ్ఞను పాలించువాడను.**

మీరు ఆ మాట అనగలిగినప్పుడు ఆ ఆత్మ మీ ద్వారా పనిచేయడం ప్రారంభిస్తుంది. నువ్వేమి చెప్పినా నాకు నచ్చిన, నచ్చకపోయిన నేను చేసేస్తానని ఆత్మతో ప్రతిదినం అంటూండండి. అది యెప్పుడో అప్పుడు పలుకుతుంది. అది పలికాక యింక మనం చేసేదేమి లేదు. అదే అంతా దగ్గఱుండి నడిపిస్తుంది. మన జీవితాన్ని అందంగ తీర్చిదిద్దుతుంది.

D